# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



# వార్త

శనివారం 02, ఆగస్టు 2025 16 పేజీలు




2వ పేజీలో...

## జిల్లాలో యూరియా కొరత లేదు

**కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

**కొత్తగూడెం: ఆగస్టు 1 ప్రభాతవార్త:** జిల్లాలో యూరియా కొరత లేదని, రైతులు ఎలాంటి ఆందోళనకు గురికావాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ జితేష్



# తల్లిపాలు.. అమృతం

**ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు ప్రారంభం**

- మొదటిరోజు గృహ సందర్శన కార్యక్రమం
- తల్లి ముర్రుపాలె బిడ్డకు మొదటి టీకా..
- తాగిస్తే తల్లికి ఆరోగ్యం..
- తాగితే బిడ్డ రక్తహీనతకు దూరం ..
- ఈనెల 7న ముగియనున్న వారోత్సవాలు

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త**

బిడ్డకు తల్లిపాలు ఎంతో శ్రేయస్కరం. తల్లిపాలు అమృతంతో సమానం. బిడ్డకు తల్లిపాలే శ్రేష్టమైనవి. అమ్మ పాలు అమృతంతో సమానమని పెద్దలు అంటారు. శిశువు ఆరోగ్యంగా ఉండాలంటే తల్లిపాలు తాగడం ఎంతగానో అవసరం. అమ్మ పాలు శిశువులకు సంజీవని లాంటివి. జన్మనిచ్చిన గంటలోపు శిశువులకు తల్లిపాలు తాగిస్తారు. ఆ తర్వాత ఆరు నెలల పాటు శిశువులకు తల్లిపాలు తాపిస్తారు. తల్లిపాల ప్రాముఖ్యతను తెలియజేసేందుకు గాను శుక్రవారం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ప్రపంచ తల్లిపాల వారోత్సవాలలో భాగంగా అంగన్వాడీ కేంద్రాలలో ఐ సి డి ఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలను ప్రారంభించారు. ఈనెల 7వ తేదీ వరకు ఈ వారోత్సవాలు నిర్వహిస్తారు. రోజుకో కార్యక్రమాన్ని చేపడతారు. శుక్రవారం ఉమ్మడి జిల్లాలోని ఐసిడిఎస్ ప్రాజెక్టుల ఆధ్వర్యంలో అంగన్వాడి టీచర్లకు ఆశాలకు చేపట్టాల్సిన కార్యక్రమాలపై అవగాహన కల్పించారు.

గర్భిణీలు రెండు సంవత్సరాల లోపు పిల్లల పోషణ ఆరోగ్య సలహాలను ఇచ్చారు. ఆయా కేంద్రాల ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు ప్రారంభించి అవగాహన కల్పిస్తూ చైతన్య పరుస్తున్నారు. తల్లిపాల వారోత్సవాల లో భాగంగా నేడు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కుటుంబ సభ్యులకు అవగాహన, ప్రసూతి ఆసుపత్రుల సందర్శన గంటలోపు తల్లిపాలను ప్రారంభించేలా ప్రోత్సహిస్తారు. పోస్టర్ల ప్రదర్శన వ్యక్తిగత గౌరవం

2 లో..



# ప్రయాణం ఇలా.. ప్రమాదాలు జరగవంటే ఎలా?

ప్రమాదకరమని తెలిసిన ప్రయాణం మాత్రం తప్పనిసరిగా చేయాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. ప్రతినిత్యం ఏదో ఒకచోట యాక్సిడెంట్లు జరిగి ప్రాణాలు పోతున్న అయ్యో పాపం అంటూనే చాలామంది ఈ ప్రయాణం చేస్తూనే ఉన్నారు.

**కరకగూడెం,ప్రభాతవార్త:**

- ప్రమాదమని తెలిసినా తప్పని ప్రయాణం
- చైతన్యపరిచే కార్యక్రమాలు మరిచిన పోలీస్ శాఖ
- పోలీసులపై విన్నవిస్తున్న విమర్శలు



2 లో..

మండలంలోని ప్రధాన రహదారిపై నిత్యం ఎన్నోప్రమాదాలు జరుగుతున్నా కొంత మందిలో ఇంకా మార్పు రావడం లేదు. రహదారులపై ప్రయాణిం చేటప్పుడు భద్రతమరిచి ప్రయాణిస్తూ రోడ్డు ప్రమాదాలకులోనై ప్రాణాలు వదిలేస్తున్నారు. ప్రధాన రహదారులతోపాటు వివిధ గ్రామాలకు, పల్లెలకు, తండాలకు వెళ్లే

# శోక సంద్రంలో.. బంజర గ్రామం







2 లో..

**మిన్నంటిన రోదనలు**

**ప్రభాతవార్త ఎర్రుపాలెం ఆగస్టు1:** మండల పరిధిలోని బంజర గ్రామానికి చెందిన ముగ్గురు వ్యక్తులు గురువారం మీనవోలు కట్టలేరు సమీపంలో చేపల వేటకు వెళ్లి మృత్యువాత పడిన సంఘటన విధితమే. ఆచూకీ తెలియకుండా పోయిన వారిని గురువారం రాత్రి గాలించి శుక్రవారం ఉదయం కి మూడు మృతదేహాలను ఎన్ డి ఆర్ ఎఫ్ బృందాలు వెలికితీసాయి. మూడు మృతదేహాలను సిఐ మధు తహసిల్దార్ ఉషా శారద ఎస్సై రమేష్ బాబుల




## ఖమ్మంలో రెండు హాస్పిటల్స్ మూసివేత

- నిర్లక్ష్యపు వైద్యం చేసినందుకు బ్రీత్ హాస్పటల్ మూసివేత
- నకిలీ బిల్లులు సృష్టించిన మార్వెల్ హాస్పటల్ మూసివేత




16వ పేజీలో...

## తల్లిపాలు అమృతం

### (మొదటి పేజీ తరువాయి..)

ఆగస్టు 4న అన్నప్రాసన, ఆహారము రెండు సంవత్సరాల వరకు తల్లిపాలు కొనసాగించడంపై అవగాహన కల్పిస్తారు. 5న 6 నుంచి 24 నెలల పిల్లల తల్లులకు తల్లిపాల పద్ధతులు పోషణ లోపాలున్న పిల్లలకు కుటుంబ సభ్యులకు కౌన్సిలింగు నిర్వహిస్తారు. 7న స్వయం సహాయక సంఘాల బృందాల మహిళలతో సమావేశాలు నిర్వహిస్తారు. రోజుకో కార్యక్రమాన్ని చేపట్టి వారోత్సవాలలో తల్లిపాల ప్రాధాన్యతను తెలియజేయనున్నారు. తల్లిపాలు సేవించడంతో ఎన్నో ప్రయోజనాలు కలుగుతాయి. పోషకాలు ఉంటాయి. శిశువుకు వ్యాధి నిరోధక టీకాగా పనిచేస్తాయి. కామెర్ల వ్యాధి నుంచి రక్షిస్తాయి. పిల్లల జీర్ణాశయాన్ని శుభ్రపరుస్తాయి. తల్లి రొమ్ములో మిలియన్ల సంఖ్యలో పాల ఉత్పత్తి గ్రంథులు ఉంటాయి. బిడ్డ ఎంత ఎక్కువగా పాలు తాగగలిగితే అన్ని ఉత్పత్తి అవుతాయి. శిశు మరణాలు తగ్గుతాయి. ఔషధాలు సీసాలు పాలపీకలు వంటివి కొనే అవసరం లేకుండా కుటుంబం పై ఆర్థిక భారం తగ్గుతుంది. పిల్లల అభివృద్ధికి తోడ్పడుతుంది. వారోత్సవాలు ప్రారంభం రోజున సర్స్, మెప్మా సిబ్బందితో అంగన్వాడి ఉపాధ్యాయులు ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. తల్లిపాలు బిడ్డలకు అందించాల్సిన ఆవశ్యకత గర్భిణీలు పాటించాల్సిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన పౌష్టిక ఆహారము తదితర అంశాలపై అవగాహన కార్యక్రమం చేపట్టారు. తల్లిపాలలో మాంసకృత్తులు, విటమిన్ ఏ పుష్కలంగా ఉంటాయి. బిడ్డ జన్మించిన దగ్గర నుండి ఆరు నెలల పాటు రోజు ఎనిమిది నుంచి పది సార్లు తల్లిపాలు ఇవ్వాలని వారు తెలియజేశారు. తల్లిపాలతో పాటు అనుబంధ ఆహారాన్ని కూడా అందించాలన్నారు. గర్భిణీలు కూడా పోషక విలువలతో కూడిన ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. పోషక విలువలు ఉన్న పాలు వేపలు గుడ్లు తాజా కూరగాయలు పండ్లు మొలకెత్తిన విత్తనాలు తగిన మోతాదులో తీసుకోవాలని సూచించారు. గ్రామాలలో ర్యాలీలు కూడా చేపట్టి ప్రజలను చైతన్య పరిచేలా చర్యలు తీసుకుంటున్నారు. రానున్న ఆరు రోజులపాటు పెద్ద ఎత్తున కార్యక్రమాలను నిర్వహించి తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించి బిడ్డల ఎదుగుదలకు తోడ్పడేలా చర్యలు తీసుకోనున్నారు.



## శోకసముద్రంలో బంజర గ్రామం...

### (మొదటి పేజీ తరువాయి..)

సమక్షంలో కుటుంబ సభ్యులకు శుక్రవారం ఉదయం అప్పగించారు. మృతదేహాలను మధిర ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం నిర్వహించారు. అనంతరం మృతదేహాలను స్వగ్రామం బంజరకు తీసుకురాగా గ్రామం అంతా శోకసముద్రంలో మునిగిపోయింది. కుటుంబ సభ్యుల ఆక్రందనలు,రోదనలు మిన్నంటాయి. వివిధ పార్టీల నాయకులు మృతదేహాలను సందర్శించి ఘన నివాళులర్పించారు. ఒకే గ్రామంలో ఒకే రోజు ముగ్గురు వ్యక్తుల మృతి, మృతులు పేద గిరిజన కుటుంబాలకు చెందిన వారు కావడంతో గ్రామంలో ఎటు చూసినా జనసందోహంగా మారింది. మృతుల కుటుంబాలను పరామర్శించేందుకు నాయకులు బంధువులు వందలాదిగా తరలి వచ్చారు. ఈ కార్యక్రమంలో మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహా రావు,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి, బొగ్గుల గోవర్ధన్ రెడ్డి, మూల్పూరి శ్రీనివాసరావు, అవోములు కృష్ణారావు, వేజెండ్ల సాయి, రాజీవ్ గాంధీ,దివ్వెల వీరయ్య, నూతక్కి నరసింహారావు తదితరులు మృతుల కుటుంబాలను సందర్శించి సంతాప వ్యక్తం చేశారు.

## ప్రయాణం ఇలా! .. ప్రమాదాలు జరగవంటే ఎలా..?

### (మొదటి పేజీ తరువాయి..)

గ్రామీణ ప్రజలు ఆటోలలో, ట్రాక్టర్లలో పరిమితికి మించి ఎక్కి ప్రయాణం చేస్తూ తమ జీవితాలతో చేలగాటం ఆడుతున్న పరిస్థితి కరకగూడెం ప్రాంతంలో నిత్యం కనపడుతుంది. ప్రభుత్వఆర్టీసి బస్సులతోపాటు ప్రయాణీకులకు అందుబాటులో అనేక ఆటోలు ఉన్నా కొంత మంది వస్తు రవాణాకు ఉపయోగించే ట్రాలీలు, ట్రాక్టర్లపై సర్కస్ ఫీట్లు చేస్తూ ఇంటికీ, మార్కెట్, లేదా ఇతర ప్రాంతాలకు తొందరగా వెళ్లాలనే ఆలోచనతో చేస్తున్న ప్రయాణాలు వారి ప్రాణాలకు ముప్పు తెస్తున్నా కొంత మందికి చలనం లేకుండా పోతుంది. గతంలో అనేకసార్లు ట్రాక్టర్లు ఆటోలు ఇతర వాహనాల రోడ్డు ప్రమాదం జరిగిన సందర్భాలు ఉన్నాయి. అలాగే ప్రజా రవాణాకు సంబంధం లేని కూడ కారణం. గ్రామీణ ప్రజలను ట్రాక్టర్లు, గూడ్స్ వాహనాల ప్రయాణ విషయంలో చైతన్యపరిచే కార్యక్రమాలను రవాణ శాఖ,పోలీస్ శాఖ అధికారులు విఫలమయ్యారని విమర్శలు వినవస్తున్నాయి. గ్రామీణ ప్రాంతాల కూలీలు, పారిశ్రామిక పనులు, పత్తి, మిర్చి, వ్యవసాయ నాట్ల కోసం ప్రయాణించేటప్పుడు ఇలాంటి వాహనాలలో తరలిస్తూ రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నా సంఘటనలు ఎన్నో ఉన్నాయి. ముఖ్యంగా మండలం లోని చుట్టుపక్కల గ్రామాల నుంచి తమ తమ అవసర పనులకు వేరే ప్రాంతాలకు ఆర్టీసీ బస్సు సౌకర్యం లేకపోవడంతో అనేకమంది ఆటోల ద్వారానే ప్రయాణిస్తున్నారు.అయితే ఈ ప్రైవేట్ వ్యక్తులు నడిపే ఆటోలు సరైన కండిషన్ తోపాటు డ్రైవర్లకు లైసెన్స్ లు లేకపోవడం గమనార్హం.ఒక ఆటోలో నలుగురు మాత్రమే ప్రయాణించాల్సి ఉండగా ఒక్కొక్క దాంట్లో 10 నుంచి 12 మంది కూలీలు మరియు ప్రయాణీకులను తరలిస్తూ రోడ్డు ప్రమాదాలు జరగడానికి కారణమవుతున్నారని విమర్శలున్నాయి.ఈ విషయంలో కొంత మంది యూనియన్లుగా ఏర్పడి సంబంధిత అధికారులకు అవసరం వచ్చినప్పుడు ఆటోలు పంపించడం , అధికారులు కూడా ఆలోచించకుండా వాళ్ళ స్వంత అవసరాలకు వాడుకోవడంవల్లనే అలాంటి ఆటో డ్రైవర్లను చూసీ చూడనట్లుగా వదిలేస్తున్నారని వార్తలు వినపడుతున్నాయి. రోడ్డుప్రమాదాలు జరగకుండా ప్రయాణీకులను చేరవేసే ప్రైవేట్ వాహనాలను అధికారులు సరైన ధృవపత్రాలు ఉన్నాయా లేవా చూడాలని, అలాగే లైసెన్స్ లేని డ్రైవర్లు వాహనాలను నడవకుండా చూడాలని,కేవలం ట్రాఫిక్ నిబంధనలే కాకుండా చర్యలు తీసుకొని రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేయాలని పలువురు కోరుతున్నారు.

## శిశువు ఆరు నెలల వరకు తల్లిపాలు త్రాగించాలి

### -జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి రవిరాథోడ్



మహబూబాబాద్ టౌన్,ఆగష్టు1,(ప్రభాతవార్త): శిశువు జన్మించిన నాటి నుండి ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే త్రాగించాలని జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవిరాథోడ్ అన్నారు. ఆగస్టు 1 నుండి 7వ తేదీ వరకు తల్లిపాల వారోత్సవాలను పురస్కరించుకొని శుక్రవారం వారు మాట్లాడుతూ కాన్పు అయిన మొదటి కొద్దిరోజులు తల్లిపాలు చిక్కగా ఉంటాయని, పసుపురంగులో ఉంటాయని వీటిని ముర్రుపాలు/కొలస్ట్రమ్ అంటారని ఇందులో ప్రొటీన్లు, రోగాలను ఎదుర్కొనే శక్తిని పెంచే గుణం ఎక్కువగా ఉంటుందని వీటికి తోడు ఏ,బిలతో పాటు తగినంత ఐరన్ కూడా ఉంటుందని ముర్రుపాలు బిడ్డకు సంజీవని వంటివని అన్నారు. తల్లిపాలు తేలికగా అరుగుతాయని, ఇవి శుభ్రంగా, ఎటువంటి క్రిములు లేకుండా ఉంటాయన్నారు. తల్లిపాలు శిశువుని శ్వాసకోశ వ్యాధులు, అలర్జీలు, ఆస్తమా, చర్మవ్యాధుల నుండి రక్షిస్తాయన్నారు. తల్లిపాలు త్రాగే బిడ్డ యొక్క దవడలు బాగా బలపడుతాయన్నారు. కేవలం తల్లిపాలే బిడ్డ యొక్క మానసిక, శారీరక వికాసానికి అవసరమైన పోషణ ఇస్తాయని, పగలూ, రాత్రి కలిపి బిడ్డకు కనీసం 8నుండి పదిసార్లు పాలివ్వాలన్నారు. వయస్సు 0నుండి 6నెలలు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని, 7నుండి8నెలలు తల్లిపాలతో పాటు మూడుసార్లు ఆహారం, 9నుండి 11నెలల వరకు తల్లిపాలతో పాటు నాలుగు సార్లు ఆహారం ఇవ్వాలన్నారు. తల్లి/బిడ్డకు అనారోగ్యం సంభవించినా బిడ్డకు పాలు ఇవ్వడం మాత్రం మానవద్దన్నారు. అదేవిధంగా తల్లి తగినంత సంతులిత ఆహారం తీసుకోవాలన్నారు. పంచదార నీళ్లు, తేనె, ఆవుపాలు/మేకపాలు, వన, గో మూత్రం బిడ్డకు పట్టవద్దన్నారు. బిడ్డకు ఏ రుతువులోనైనా మంచినీరు పట్టాల్సిన అవసరం లేదని, సీసీ పాలు కూడా ఇవ్వొద్దన్నారు. బిడ్డ శరీరం పూర్తిగా తల్లి ఒడిలో ఉంచినందున బిడ్డకు చక్కటి ఆసరా లభిస్తుందని, దీని వల్ల తల్లి, బిడ్డకు చక్కని అనుబంధం ఏర్పడుతుందని తద్వారా బిడ్డకు వెచ్చదనం లభిస్తుందన్నారు. బిడ్డకు పాలివ్వాలని తల్లికి స్వయంగానే స్తనాలు నిండినట్లు ఉండడం ద్వారా తెలుస్తుందని అందువల్ల పాలిచ్చిన ప్రతిసారి తల్లికి మనసులో తృప్తికి ఉండడంతో మరింత పాల ఉత్పత్తికి దోహదపడుతుందని తెలిపారు.

# జిల్లాలో యూరియా కొరత లేదు

### (మొదటి పేజీ తరువాయి..)



వి. పాటిల్ స్పష్టం చేశారు. శుక్రవారం ఐడీఓసీ కార్యాలయం సమావేశ మందిరంలో వ్యవసాయ, సహకార శాఖ మరియు సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లాలో యూరియా నిల్వలు, సరఫరా, వినియోగ పరిస్థితులపై విస్తృతంగా చర్చించారు. కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో తగినంత యూరియా నిల్వలు ఉన్నాయని, పంటల సాగుకు అవసరమైనంత సరఫరా చేయడానికి పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉన్నామని తెలిపారు. రైతులు అవసరానికి మించి యూరియాను కొనుగోలు చేయడం వల్ల కృత్రిమంగా డిమాండ్ పెరిగినట్టు కనిపిస్తోందని, దీని వల్ల అయోమయ పరిస్థితులు ఏర్పడుతున్నాయని వివరించారు. యూరియాను పంటల సాగుకు కాకుండా ఇతర అవసరాల కోసం మళ్లించరాదని, అలా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. యూరియా సరఫరాపై నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని, ఏ ఒక్కరు కూడా దుర్వినియోగానికి పాల్పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు.యూరియా పంపిణీ ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా నిర్వహించాలని, ప్రతి సప్లై ఆధార్ నెంబర్ ఆధారంగా నమోదు కావాలని కలెక్టర్ సూచించారు. ఆధారాలు లేకుండా యూరియా సరఫరా చేసిన అధికారులపై తగిన చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. రైతులకు అవసరమైనంత మేరకు మాత్రమే యూరియా ఇవ్వాలని, నిల్వలు నిరంతరం తనిఖీ చేస్తూ సంబంధిత నివేదికలు సమర్పించాలని సూచించారు. రైతులు యూరియాకు బదులుగా నానో యూరియా ఉపయోగించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు . నానో యూరియా వినియోగం వల్ల ఖర్చు తగ్గుతుందని, నేల ఫలవంతత పెరుగుతుందని, పర్యావరణానికి హానికరం కలగదని చెప్పారు. నానో యూరియా వినియోగంపై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. గ్రామస్థాయిలో రైతు వేదికలు, ఫీల్డ్ డెమోల్లో నానో యూరియా ప్రయోజనాలను వివరించాలని, నానో యూరియా వినియోగాన్ని పెంపొందించాలన్నారు. ఈ సీజన్లో 1000 ఎకరాల మునగ సాగు లక్ష్యంగా పెట్టుకోవాలని, ఈ పంట ద్వారా రైతులకు తక్కువ ఖర్చుతో మంచి ఆదాయం లభిస్తుందన్నారు. మునగ సాగుపై రైతులకు విస్తృత అవగాహన కల్పించేందుకు వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో ప్రచారం చేపట్టాలన్నారు. అజోల్ల పెంపకం, బయోచార్ తయారీ వంటి పర్యావరణహిత చర్యలు రైతులకు విస్తృతంగా పరిచయం చేయాలని, ఇవి పంటల ఉత్పాదకత పెంచడంలో కీలక పాత్ర పోషిస్తాయని కలెక్టర్ తెలిపారు. అజోల్ల వల్ల పశుగ్రాస సమస్యకు పరిష్కారం దొరకడమే కాకుండా, మట్టిలో మైక్రోబయాలజికల్ జీవ క్రియలు మెరుగవుతాయని వివరించారు. బయోచార్ వాడకం వల్ల నేలలో తేమ నిల్వ పెరిగి, దిగుబడి పెరుగుతుందని వెల్లడించారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, డీఎస్ఓ అవధాని శ్రీనివాసరావు, డిపిడి ఆత్మ బి. సరిత, మార్క్ఫెడ్ డిఎం సునీత, సొసైటీ సీఈఓలు, వ్యవసాయ శాఖ ఏ డి ఏ లు, ఏవోలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## భూ భారతి చట్టం రైతులకు వరం...

**- సాదాబైనామా మారిస్తే అన్నదాతలకు ప్రయోజనం**

**- భూభారతి చట్టం రూపకర్త భూమి సునీల్..**

ఏదులాపురం మున్సిపాలిటీ ప్రభాతవార్త:




తెలంగాణ ప్రభుత్వం భూ సమస్యలను పరిష్కరించేందుకు భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చిందని, రైతులకు ఇది ఓ వరంలాంటిదని భూభారతిచట్టం రూపకర్త, లీప్ సంస్థ అర్గనైజర్ సునీల్ అన్నారు. సాగు న్యాయ యాత్రలో భాగంగా సునీల్ శుక్రవారం మండలంలోని పొన్నెకల్లు రైతు వేదికలో రైతులతో సమావేశమయ్యారు. అనంతరం ఖమ్మం రూరల్ తహశీల్దార్ కార్యాలయాన్ని సందర్శించారు. సందర్భంగా సునీల్ విలేకరులతో మాట్లాడుతూ...రైతులు దుక్కి దున్నే నాటి నుండి పండించి నపంటను మార్కెట్లో ఆమ్మేదాకా రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. భూమి, వ్యవసాయం, ఆహారానికి సంబంధించి 174 చట్టాలు ఉన్నాయన్నారు. స్వాదీనంలో భూమి, చేతిలో పట్టాదారు పాసుపుస్తకం భూభారతిలో ఉంటేనే భూమి హక్కుకు భద్ర తఉంటుందన్నారు. రెవెన్యూలో మంత్రి పొంగులేటి, వ్యవసాయశాఖలో తుమ్మల నాగేశ్వరరావులు మంత్రులుగా ఉండటం వలన చట్టాల రూప కల్పన సులభంగా జరుగుతోందని వీరికి రాష్ట్ర ప్రజల తరపున ఆయన కృతజ్ఞతలు తెలిపారు. సాదా బైనామా చట్టాన్ని మారిస్తేనే రైతులకు ప్రయోజనకరంగా ఉంటుందని భూమి సునీల్ తెలిపారు. గత ప్రభుత్వ హాయంలో సాదాబైనామాల విషయం హైకోర్టులో ఉందని కోర్టు నిర్ణయం అనంతరం సాదా బైనమాలపై మార్పులు ఉంటాయన్నారు. సాదా బైనమా చట్టాన్ని మార్చాల్సిన అవశ్యకత ఉందన్నారు. రాష్ట్రంలో 11894 రెవెన్యూ గ్రామాలు ఉండగా 400 గ్రామాల్లో సర్వే చేపట్టడం జరిగిందన్నారు. ఫైలెట్ ప్రాజెక్టు కిం దసర్వే జరుగుతున్నట్లు సునీల్ పేర్కొన్నారు. భారతదేశంలో వ్యవసాయ చట్టాలను రైతులు వాడుకోవాలని కానీ సాగుతో సంబంధం లేనివాళ్ళు చట్టాలను వాడుకుంటున్నారని తెలిపారు. విత్తనం నుంచి మార్కెట్ దాకా 50 చట్టాలు ఉన్నాయని అందులో కేంద్ర ప్రభుత్వం 25 చట్టాలు, రాష్ట్ర ప్రభుత్వం 25 చట్టాలు తీసుకొచ్చిందని ఇవన్నీ రైతు సోదరులకు తెలియకపోవడం దురదృష్టకరం అన్నారు. సాగు న్యాయ యాత్ర ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో అక్టోబర్ 2 వ తేదీలోపు వెయ్యి గ్రామాలకు వెళ్లి రైతులకు అవగాహన కల్పించడమే తమ లక్ష్యం అన్నారు. నకిలీ విత్తనాల వల్ల రైతు నష్టపోతే పంజాబ్ లో 24 లక్షల రూపాయల నష్టపరిహారం లభించిందని తెలిపారు. భూభారతి ఇండియాలోనే మెరుగైన చట్టం అన్నారు. త్వరలో ఆరు వేల మంది సర్వేయర్లు రాబోతున్నారని మండలానికి అయిదారుగురు సర్వేయర్లు ఉంటారని వారిని ఉపయోగించుకొని రికార్డులను సరిచేయబోతున్నట్లు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం రైతులకు మేలు చేసేందుకు సిద్ధంగా ఉందని ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం రూరల్ తహశీల్దార్ పిల్లి రాంప్రసాద్, ఆర్ఐ లు కేవీవీ ప్రసాద్, క్రాంతి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పాలేరు అంటేనే కాంగ్రెస్

**- మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి**

**- వివిధ పార్టీల నుంచి గొల్లగూడెం కాంగ్రెస్‌లోకి భారీగా చేరికలు**

ఏదులాపురం ప్రభాతవార్త:



పాలేరు అంటేనే కాంగ్రెస్. ఈ నేల ఎప్పటినుంచో ప్రజాస్వామ్య పక్షాన నిలిచింది. ప్రజల గుండెల్లో ఎప్పటికీ కాంగ్రెస్‌కే స్థానం ఉంటుంది" అని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 19వ వార్డు గొల్లగూడెం ప్రాంతానికి చెందిన బీఆర్ఎస్, టీడీపీ, సీపీఎం పార్టీలకు చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. దాదాపు 50 కుటుంబాలు ఈ చేరికలో భాగమయ్యాయి. కొత్తగా వచ్చిన వారికి కండువా కప్పి దయాకర్ రెడ్డి ఆహ్వానం పలికారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల కోసం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలే ఈ చేరికలకు ప్రేరణ" అని ఆయన పేర్కొన్నారు. పార్టీలో చేరిన వారిలో తిప్పట్ల శ్రీను, సారిక నాగరాజు, తాళ్ళ భద్రం, బట్టు సత్యనారాయణ, బొడ్డు సైదులు, నర్రా సతీష్, మోదల కోటయ్య, నర్రా వేణు, చీర్లా నాగరాజు, ఏనుగు చెమ్మా రెడ్డి, తలసాని గణేష్, బండపల్లి గవాస్కర్, షేక్ గౌస్ తదితరులు ఉన్నారు. ఈ చేరికలు కాంగ్రెస్ పార్టీ 19వ వార్డు అధ్యక్షుడు మలాది మల్లయ్య, కార్యదర్శి సత్తి యాకయ్య, నాయకులు కుర్రి హస్సేన్, గంగుల గోపి, పల్లెబోయిన వీరబాబు, బోయిన నాగరాజు ఆధ్వర్యంలో జరిగాయి. ఈ కార్యక్రమంలో మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథ్ బాబు, అజ్మీర అశోక్ నాయక్ తదితరులు పాల్గొన్నారు. అధిక సంఖ్యలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హాజరై కొత్తగా వచ్చిన వారిని స్వాగతించారు.

## గర్భావతి అయిన మానసిక రోగిణి అన్నం ఫౌండేషన్‌కు తరలింపు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం మండలంలోని మానసిక రోగిని గర్భావతిని చేసిన సంఘటనపై ఉన్నతాధికారులు ఖమ్మంలోని అన్నం ఫౌండేషన్‌కు సమాచారం ఇవ్వగా ఖమ్మం పట్టణంలోని అన్నం ఫౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావు మరియు దుమ్ముగూడెం మండల అధికారుల ఆధ్వర్యంలో ఫౌండేషన్‌కు తరలించారు. మానసిక దివ్యాంగురాలైన ఒక మహిళను గర్భావతి అయిన విషయం తెలుసుకున్న అధికారులు స్థానికంగా విచారణ చేశారు. జిల్లా డిడబ్ల్యూ స్వర్ణలత ఆదేశాల మేరకు సిడిపివో జ్యోతి, దుమ్ముగూడెం తహిసిల్దార్ మామిడి అశోక్‌కుమార్, మానసిక దివ్యాంగురాలిని అన్నం ఫౌండేషన్ వారు తీసుకువ్చన అంబులెన్స్‌లో ఎక్కిం ఫౌండేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాసరావు మాట్లాడుతూ ... ఫౌండేషన్‌లోని ఈ దివ్యాంగురాలికి ఒక తల్లిలా, ఒక తండ్రిల్లా, కుటుంబసభ్యుల్లా ఆలనాపాలనా చూసుకుంటామని, ఆమెకు వైద్యసేవలు అందిస్తూ కాన్పు అయ్యే వరకు రక్షణగా ఉంటామని, అన్ని బాధ్యతలు అన్నం ఫౌండేషన్ చూసుకుంటుందని అన్నారు. నేటి సమాజంలో ఎవరికి వారే అనే రీతిలో ఉండగా ... అన్నం ఫౌండేషన్ తీసుకున్న ఈ బాధ్యతను తహసిల్దార్ అభినందించి కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సీడీపీవో జ్యోతి, అంగన్‌వాడీ సిబ్బంది, భద్రాచలంకు చెందిన ఐద్వా నాయకులు, పలువురు గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## పిహెచ్‌సిని తనిఖీ చేసిన అడిషనల్ డిఎంహెచ్‌ఓ

అశ్వాపురం(ప్రభాత వార్త) :



అశ్వాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని అడిషనల్ డీఎంహెచ్ఓ సైదులు ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా అన్ని రకాల ఆసుపత్రి రికార్డులను పరిశీలించారు. నేషనల్ హెల్త్ ప్రోగ్రాం ల అన్ని ఇండికేటర్లలో 100 అచీవ్మెంట్ సాధించాలని ఆదేశించడం జరిగింది. సీజనల్ వ్యాధుల దృష్ట్యా అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచుకోవాలని, మలేరియా డెంగ్యూ ప్రభావిత ప్రాంతాల్లో హెల్త్ క్యాంపులు నిర్వహించాలని, అదేవిధంగా ఆశాల సహాయంతో ప్రతి రోజు రాపిడ్ ఫీవర్ సర్వే ప్రతి గ్రామంలో నిర్వహించాలనీ ఆదేశించడం జరిగింది. అదేవిధంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సాధారణ ప్రసవాల సంఖ్యను పెంపొందించాలని ఆస్పత్రి సిబ్బందికి తగిన సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో అశ్వాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య అధికారులు మండల వైద్యాధికారి సంకీర్తన, డాక్టర్ శివ కుమార్, పాయం శ్రీను , హెచ్ఈఓ లింగా నాయక్ , పిహెచ్ సి సిబ్బంది పాల్గొన్నారు.

## ఆకిటిని పరామర్శించిన రేగా

అశ్వాపురం(ప్రభాతవార్త):



మొండికుంట గ్రామ పంచాయతీ బిజీ కొత్తూరు గ్రామానికి చెందిన తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆకిటి రవీందర్ రెడ్డి డిస్క్ సమస్య తో సర్జరీ చేయించుకోవటం తో శుక్రవారం వారి స్వగృహంకు వెళ్లి పరామర్శించిన బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మరియు పినపాక మాజీ శాసనసభ్యులు రేగా కాంతారావు, బిఆర్ఎస్ మండల నాయకులు.

## నేరాలు-దారుణాలు

## పేకాట స్థావరాలపై పక్క సమాచారంతో పోలీసు దాడులు...

**- ముగ్గురు వ్యక్తులు అందుపులోకి, రెండు ద్విచక్ర వాహనాలు స్వాధీనం.!**

తిరుమలాయపాలెం, ఆగస్టు 01 (ప్రభాతవార్త):



పక్కా సమాచారంతో పేకాట స్థావరాలపై పోలీసు దాడులు నిర్వహించిన సంఘటన మండల పరిధిలోని కొక్కిరేణి గ్రామంలో చోటుచేసుకుంది స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం కొక్కిరేణి గ్రామ సమీపంలో నూతనంగా నిర్మించిన వైకుంఠధామం (స్మశాన వాటిక) నీ కేంద్రంగా చేసుకొని కొందరు వ్యక్తులు రహస్యంగా పేకాటను నిత్యం ఆడుతున్న పక్క సమాచారాన్ని తెలుసుకున్న స్థానిక పోలీసులు పేకాట స్థావరాలపై తిరుమలాయపాలెం అదనపు ఎస్ఐ రామలింగారెడ్డి తన సిబ్బందితో మూకుమ్మడిగా దాడి చేసి ముగ్గురు వ్యక్తులను రెండు ద్విచక్ర వాహనాలను స్వాధీన పరుచుకోగా మరి కొందరు పరారైనట్లు విశ్వాసనీయ సమాచారం పోలీసులు ఎన్ని దాడులు చేస్తున్న మండలంలో పేకాట గంజాయి మద్యానికి యువకులు బానిసవుతున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా పోలీసులు పేకాట స్థావరాలను గుర్తించి రాత్రి సమయాలలో పెట్రోలింగ్ నిర్వహిస్తే కొంతమేర పేకాటరాయులను కట్టడి చేయొచ్చని ప్రజలు భావిస్తున్నారు.

## స్టాటిస్టిక్స్ లెక్చరర్ పోస్ట్‌కు దరఖాస్తుల ఆహ్వానం...

ఏదులాపురం మున్సిపాలిటీ ప్రభాతవార్త:



మండలంలోని మద్దులపల్లి పంచాయతీ పరిధిలోని కోదాడ క్రాస్ రోడ్ వద్ద గల తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో స్టాటిస్టిక్స్ బోధన కోసం పార్ట్ టైం ప్రతిపాదికన లెక్చరర్ గా పనిచేయుటకు ఆసక్తి గల మహిళ అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.సునీత శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు సంబంధిత పోస్ట్ గ్రాడ్యుయేషన్ లో 55 మార్కులు పొంది ఉండాలని చెప్పారు. పీహెచ్డీ, నెట్, సెట్ ఉన్నవారికి ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. అభ్యర్థులు తమ దరఖాస్తులకు సర్టిఫికెట్స్ జిరాక్స్ కాపీలను జత చేసి ఆగస్టు 4వ తేదీ కళాశాలలో అందజేయాలని తెలిపారు. మరిన్ని వివరాల కొరకు 8096408154 7995010677 నెంబర్లలో సంప్రదించాలని సూచించారు.

## దండికి రియల్ వ్యాపారులు ఏజెంట్స్ సన్మానం

ఏదులాపురం మున్సిపాలిటీ ప్రభాతవార్త:

ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని జివిఆర్ ఫంక్షన్ హాల్ లో సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ను ఖమ్మం రూరల్ రియల్ ఎస్టేట్ ఏజెంట్స్ అసోసియేషన్, శిశిశి, వారాహి రియల్ ఎస్టేట్ డెవలపర్స్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శ్రీ సిటీ చైర్మన్ వెంకట్రావు శాలువతో సత్కరించి, అభినందనలు తెలిపారు . అలాగే ప్రముఖ రియల్ వ్యాపారి మన్నేటి నాగేశ్వరరావు , దండి సురేష్ ను నివాసంలో కలిసి పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రియల్ వ్యాపారులు గణపరపు వీరన్న, జూలకంటి శ్రీనివాసరావు, గుడివాడ శ్రీను, ఏజెంట్ అసోసియేషన్ సభ్యులు అంబాల వెంకటేశ్వర్లు , సతీష్ ,ఉపేందర్ ,వెంకట్, మల్లయ్య, పలు అసోసియేషన్ సభ్యులు బానోతు సత్యనారాయణ, వెంపటి కోటయ్య, తేనే సహదేవ్, రియల్ ఎస్టేట్ ఏజెంట్లు బి.శ్రీను, ముఖేష్, ప్రమోద్, రవి, బాలరాజు, పూర్ణ, మోహన్ తదితరులు ఉన్నారు.

# రోస్టర్ విధానంతో మాలలకు తీరని అన్యాయం

-మెడిసిన్,ఇంజనీరింగ్ సీట్లలో రోస్టర్ విధానం తీసివేయాలి
-విద్యార్థుల జీవితాలు అంధకారంగా మారే ప్రమాదం
-ప్రభుత్వం పునరాలోచించి 99 జీవో రద్దు చేయాలి
-జాతీయ మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు తోటమల్ల రమణమూర్తి



చర్ల, ఆగస్టు 1,(ప్రభాతవార్త) : మాల విద్యార్థుల భవిష్యత్తు అంధకారంగా మార్చే ఏకపక్ష రోస్టర్ 99 జీవోను వెంటనే రద్దు చేయాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు తోటమల్ల రమణమూర్తి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఎస్సీ వర్గీకరణకు ఆమోదం తెలుపుతూ గత సంవత్సరం 2024లో సుప్రీంకోర్టు తీర్పు వెలువరించడం, తదనంతరం రాష్ట్ర ప్రభుత్వం వర్గీకరణ చేసి మాలల ఉనికే ప్రశ్నార్థకంగా మారే పరిస్థితి వచ్చేలా విడుదల చేసిన ఏకపక్ష రోస్టర్ 99 జీవో ను రద్దు చేయాలంటూ జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ ఆగస్టు 1న సామాజిక విద్రోహ దినంగా పాటించాలని పిలుపునిచ్చిన నేపథ్యంలో మాల మహానాడు చర్ల మండల కమిటీ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు తోటమల్ల గోపాలరావు అధ్యక్షతన మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ లో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు తోటమల్ల రమణమూర్తి అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు.అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ రోస్టర్ 99 జీవో వల్ల మాల జాతి నిర్వీర్యమే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.విద్యార్థుల జీవితాలు భవిష్యత్తు అంధకారంగా మార్చే ఏకపక్ష రోస్టర్ 99 జీవోని వెంటనే రద్దు చేయాలని, ఎస్సీ 3 క్యాటగిరి రోస్టర్ పాయింట్లను తగ్గించాలని, తక్షణమే ఉద్యోగ ప్రమోషన్లు ఆపాలని, మెడికల్ సీట్లు,ఇంజనీరింగ్ సీట్లలో రోస్టర్ విధానాన్ని ఆపి 99 జీవోని రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఏకపక్షంగా మాలల ఉనికి లేకుండా చేయాలని రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని తప్పుపట్టారు.వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పునరా ఆలోచన చేసి 99 జీవో ను రద్దుచేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జాతీయ మాల మహానాడు సీనియర్ నాయకులు తడికల లాలయ్య, రిటైర్డ్ ఉపాధ్యాయులు కొంగూరు నరసింహారావు, దొడ్డా ప్రభుదాస్, మండల గౌరవాధ్యక్షులు మోతుకూరి ప్రభాకర్, నియోజకవర్గ నాయకులు తోటమల్ల విజయ రావు,రుంజా సుమన్,రుంజా రాజా, పాగా రాంప్రసాద్, సోషల్ మీడియా జిల్లా ఇన్ చార్జ్ బోళ్ల వినోద్, నియోజకవర్గ సోషల్ మీడియా ఇన్ ఛార్జ్ నిట్ట అబ్బులు, నాయకులు తోటమల్ల కృష్ణారావు, కొంగూరు సత్యనారాయణ, జెట్టి వెంకటేశ్వర్లు, తోకల లక్ష్మణరావు, మాదరి శ్యామ్, శెట్టిపల్లి గణేష్, మంచాల బాలు తదితరులు పాల్గొన్నారు.

# బదిలీ సర్వీస్‌ని గ్రాట్యుటీగా లెక్కించివ్వడం హర్షనీయం

-ఐఎన్‌టియుసి మిత్రపక్షాలు



బూర్గంపహాడ్/సారపాక, ఆగస్టు 2, ప్రభాతవార్త: ఐటీసీ పేపర్ బోర్డ్ కర్మాగారంలో గతంలో కొంతకాలం బదిలీ కార్మికులుగా పనిచేసి పర్మినెంట్ కార్మికుడైన తరువాత రిటైర్ అయిన కార్మికులకు గ్రాట్యుటీ లెక్కించేటప్పుడు ఎంప్లాయి సర్వీసు మాత్రమే కాకుండా బదిలీ సర్వీస్ కూడా లెక్కించి ఇవ్వడం హర్షనీయమని ఐ ఎన్ టి యు సి మిత్రపక్షాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గోనే రామారావు, యారం పిచ్చిరెడ్డి లు అన్నారు. శుక్రవారం విడుదల చేసిన ఓ ప్రకటనలో వారు మాట్లాడుతూ ఐ ఎన్ టి యు సి మిత్రపక్షాల పోరాట ఫలితమే నేడు రిటైర్ అయిన బదిలీ కార్మికునికి బదిలీ సర్వీస్ ని కూడా పరిగణించి గ్రాట్యుటీ లెక్కించి ఇవ్వటం జరిగిందని ఈ గ్రాట్యుటీ లెక్కింపు, నేడు ఒక్కరిద్దరితోనే కాకుండా 2005 నుండి నేటి వరకు బదిలీగా చేరి ఎంప్లాయ్ గా మారిన భవిష్యత్తులో మారబోతున్న వందల మంది కార్మికులకు లక్షల రూపాయల లాభం చేకూరుస్తుంది. జూన్ లో రిటైర్ అయిన కార్మికునికి కేవలం ఎంప్లాయ్ సర్వీస్ మాత్రమే లెక్కించి చెక్కు రెడీ చేసినటువంటి యాజమాన్యంతో వాదించి ఆరోజు అది ఇవ్వకుండా అడ్డుకున్నామని ఇది కార్మికుల విజయంగా భావిస్తున్నామన్నారు.ఐ ఎన్ టి యు సి మిత్రపక్షాలు ఎల్లప్పుడూ కార్మిక పక్షాన నిలుస్తూ కార్మికుల సంక్షేమం కోసం పోరాడుతాయని మరోసారి రుజువైందన్నారు. అదేవిధంగా పెండింగ్ సమస్యలపై జరగబోవు 14వ వేతన ఒప్పందం ఒక మంచి వేతనం ఒప్పందం జరిగే విధంగా పోరాడుతామన్నారు.

# హైద్రాబాద్ పబ్లిక్ స్కూల్‌లో ప్రవేశానికై ధరఖాస్తుల ఆహ్వానం

-ఐటిడిఏ పీవో బీ.రాహుల్



భద్రాచలం, ప్రభాతవార్త : 2025-26 విద్యా సంవత్సరంనకు గాను గిరిజన సంక్షేమ శాఖ ద్వారా ఆరుగురు (06) గిరిజన విద్యార్థులు కోయ-3, లంబాడా -2, మిగిలిన గిరిజన కులముల వారికి1 (ఇందులో బాలురకు 3,బాలికలకు3) లక్కీడ్రా ద్వారా ఎంపిక చేసి హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ బేగంపేట మరియు రామాంతపూర్, హైదరాబాద్ నందు ఇంగ్లీష్ మీడియం ఒకటవ తరగతి ప్రవేశము డే స్కాలర్‌గా కల్పించుటకు గాను విద్యార్థుల ఎంపిక కొరకు దరఖాస్తులు కోరుచున్నట్లు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ శుక్రవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు.కావున అర్హత కల్గిన ఆసక్తి గల గిరిజన విద్యార్థుల తల్లిదండ్రులు తమ కుమార్తె, కుమారుని యొక్క దరఖాస్తులు ఉప సంచాలకుల వారి కార్యాలయం జిల్లా గిరిజన సంక్షేమ శాఖ, భద్రాద్రి కొత్తగూడెం కార్యాలయం నుండి పొంది సంబంధిత ధృవీకరణ పత్రములు జతపరచి ఈనెల 8వ తేదీ సాయంత్రం 5:00 గంటల లోపు సమర్పించవలెనని ఆయన అన్నారు.విద్యార్థి తల్లిదండ్రుల యొక్క వార్షిక ఆదాయం పట్టణ వాసులకు రూ.2,00,000/ మరియు గ్రామీణ ప్రాంతాల ప్రాంతాలవారి రూ .1,50,000/ లకు మించరాదని, ఇట్టి ధ్రువీకరణ పత్రములు తాసిల్దార్‌చే ఇటీవల కొత్తగా (మీ సేవ ద్వారా) జారీ చేసినదై ఉండవలెనని ఆయన అన్నారు.విద్యార్థులు 1.06.2018 నుంచి 31.05.2019లోపు జన్మించిన వారై ఉండాలని, ఇట్టి జనన ధృవీకరణపత్రం మున్సిపల్ కార్పొరేషన్ లేదా మున్సిపల్ బోర్డుచే, గ్రామపంచాయతీ గాని లేక తహసిల్దార్ (మీ సేవా ద్వారా) గాని జారీ చేసినదై ఉండాలని, విద్యార్థుల కులం, నివాస ధృవీకరణ పత్రం సంబంధిత తహసిల్దార్ జారీ చేసినదై ఉండాలనాన్నరు. పూర్తి చేసిన ధరఖాస్తులతో పాటు పాస్‌పోర్టు సైజు ఫోటోలు -3, ఆధార్‌కార్డు, ఆదాయం, కులం, నివాసం, జనన ధృవీకరణ పత్రం నఖలు కాపీలు గెజిట్ అధికారిచే అటెస్టేషన్ చేసి జత చేయాలని (ఒరిజినల్ సర్టిఫికేట్లు కూడా తీసుకుని రాగావాలని సూచించారు.

# భద్రాచలం ఏరియా ఆసుపత్రి వద్ద రోడ్డు వెడల్పు చేయాలి - టీడీపీ

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త : భద్రాచలం పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి పరిధిలో సిసి రోడ్డుపై ఏర్పడుతున్న సమస్యలపై తెలుగుదేశం పార్టీ నేతలు ఆందోళన వ్యక్తం చేశారు. ఆసుపత్రికి వచ్చే అంబులెన్సులు, ఇతర అత్యవసర వాహనాలకు రాకపోకల్లో తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నాయని పేర్కొన్నారు. రహదారి ఇరుకుగా ఉండటంతో ఎమర్జెన్సీ సేవలు ప్రభావితమవుతున్నాయని చెప్పారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలంటే, వెంటనే ఆ సిసి రోడ్డును విస్తరించి, వెడల్పు చేయాలని అధికారులు చర్యలు తీసుకోవాలని తెలుగుదేశం నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం పంచాయతీ అధికారులకు వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు తాళ్లూరి చిట్టిబాబు, తెలుగుదేశం పార్టీ నాయకులు కొడాలి శ్రీనివాస్,సంచాల రాజారాం,పళ్లింటి దేశప్ప,అభినేని శ్రీనివాసరావు,కొడాలి చంటి,రేపాక రాంబాబు, కొండవీటి అశోక్, కానమిల్లి రాఘవ,గున్నం రమేష్ బాబు, భాష్యం రమణ, నూతలపాటి దాసయ్య రాజమండ్రి అచ్యుత కొండవీటి చిరంజీవి కొండవీటి ఉమేష్‌రావు తదితరులు పాల్గొన్నారు.




# ఐటీసీ 14వ వేతన ఒప్పందకు కోర్కెల పత్రాన్ని సమర్పించిన టిఎన్టియుసి



సారపాక, ప్రభాతవార్త : ఐటీసీ పీఎస్‌పీడీ యూనిట్ భద్రాచలం నందు గుర్తింపు సంఘ ఎన్నికల్లో వరుసగా రెండవసారి గెలుపొందిన టీఎన్‌టీయూసీ, మిత్రపక్షాలు 14 వ వేతన ఒప్పందం కొరకు కోరికల పత్రాన్ని గురువారం సాయంత్రం యాజమాన్యానికి అందజేశారు. ఐటీసీ అడ్మినిస్ట్రేషన్ నందు జరిగిన ఈ కార్యక్రమంలో యూనిట్ హెడ్ శైలేందర్, సింగ్,హెచ్‌ఆర్ జనరల్ మేనేజర్ శ్యామ్ కిరణ్‌కు టీఎన్‌టీయూసీ, మిత్రపక్షాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కనకమేడల హరిప్రసాద్, గాదె రామకోటిరెడ్డి, కార్యవర్గ సభ్యులు కోర్కెల పత్రాన్ని అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు హరిప్రసాద్ మాట్లాడుతూ ... ఒక మంచి వేతన ఒప్పందం చేయడం వల్ల వరుసగా రెండోసారి గెలిపించారని, కార్మికులు తమపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా మంచి వేతన ఒప్పందాన్ని చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోటు రంగారావు, రాష్ట్ర కమిటీ సభ్యులు గల్లా నాగభూషయ్య, చావా మహేశ్వరరావు, ఎండి అజీజ్, టీఎన్‌టీయూసీ కార్యవర్గ సభ్యులు ముక్కు జీవన్ రెడ్డి, కరి రాజేంద్రప్రసాద్, నాగూర్ వలి, సంజీవరావు, కుందేటి శ్రీనివాసరావు, పోటు నరేష్, హెచ్‌ఆర్ మేనేజర్లు ప్రసాద్ రాయ్,మురళి, విశ్వనాథ్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# దుమ్ముగూడెంలో విస్తృతంగా పర్యటించిన ఎమ్మెల్యే డా.తెల్లం



దుమ్ముగూడెం, ప్రభాతవార్త : దుమ్ముగూడెం మండలంలో భద్రాచలం నియోజకవర్గ ఎమ్మెల్యే గారు పర్యటించారు. పర్యటనలో భాగంగా నరసాపురం గ్రామంలో సొసైటీ ఆధ్వర్యంలో రైతుల కోసం ఏర్పాటు చేసిన యూరియా స్టాక్ పాయింట్ ప్రారంభించారు. అనంతరం తాలిపేరు ఆయకట్టు రైతులు సమక్షంలో కలిసి ఇరిగేషన్ ఏఈ,డీఈతో కాలువ పూడికకు ఖర్చు ఎస్టిమేట్ తయారు చేయమని, మంత్రితో మాట్లాడి నిధులు మంజూరు చేపిస్తానని అధికారులకు ఎమ్మెల్యే ఆదేశించారు. అనంతరం రేగుబల్లి గ్రామంలో మురుకొండ శివరామకృష్ణ అత్తయ్య ఇటీవల కాలంలో మరణించగా శివరామకృష్ణ కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం దుమ్ముగూడెం మండల బీఆర్ఎస్ పార్టీ కో.కన్వీనర్ ఎండి జానీ పాషా సోదరుడు ఖాసిం, వారం రోజుల క్రితం మరణించగా, జానీ పాషా ఇంటికి వెళ్లి ఖాసీం చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. లక్ష్మీనగరం గ్రామంలోని హోటల్ రెడ్డి ఇటీవల కాలంలో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తెల్లం సీతమ్మ, మాజీ జెడ్పిటిసి అన్నే సత్యనారాయణమూర్తి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు లంక శ్రీనివాసరావు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు తోట రమేష్, మోతుకూరి శ్రీకాంత్, కొండపల్లి నరేంద్ర, బొల్లి శేఖర్, పోడియం సుబ్బారావు, జెట్టి రామకృష్ణ, అల్లాడి వెంకటేష్, అయ్యప్ప రెడ్డి శ్రీధర్, పాయం వెంకటేశ్వర్లు, పిట్ట పూర్ణయ్య, పుట్టి అచ్చుతరావు తదితరులు పాల్గొన్నారు.



# అధికారుల తప్పులకు కార్మికులు బలి

**- హెడ్ ఆఫీస్ వద్ద హై డ్రామా**

**- కేసు నమోదు చేసిన I టౌన్ పోలీసులు**

కొత్తగూడెం సింగరేణి, ఆగస్టు 1 ప్రభాతవార్త:

సింగరేణి అధికారుల అలసత్వంతో ఒక సెక్యూరిటీ గార్డ్ పై కేసు నమోదైన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. సింగరేణి హెడ్ ఆఫీస్ వద్ద ఆనంద్ అనే డిస్మిస్ సింగరేణి కార్మికుడు సింగరేణిలో జరిగే కుంభకోణాల గురించి విజిలెన్స్ అధికారులతో మాట్లాడేందుకు లోపలకు వెళ్ళుటకు ప్రయత్నించగా అక్కడ ఉన్న సెక్యూరిటీ సిబ్బంది తనని అడ్డుకున్నారు. అధికారులతో ఫోన్లో సంప్రదించమని కోరగా పలుమార్లు ఆనంద్ అధికారులతో మాట్లాడిన తర్వాత నేను కచ్చితంగా ఆఫీసులోకి వెళ్లాలి అని గొడవ చేశాడు. అనంతరం ఆనంద్ వన్ టౌన్ పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశాడు. విచారణ చేపట్టిన పోలీస్ సిబ్బంది ఆనంద్ మరియు సెక్యూరిటీ గార్డ్ పై కేసు నమోదు చేశారు. అధికారులు తమకు అప్పగించిన పని సక్రమంగా చేస్తున్నప్పటికీ అధికారుల నిర్లక్ష్యంతో కార్మికులపై కేసులు నమోదవుతున్నాయి. డ్యూటీలో ఉన్న సెక్యూరిటీ గార్డ్ వివిధ శాఖల అధికారుల పర్మిషన్ లేకుండా ఎవరినైనా హెడ్ ఆఫీస్ లోపలకు పంపిస్తే సదరు సెక్యూరిటీ సిబ్బందిపై చర్యలు తీసుకున్నందుకు సైతం వెనకాడడం లేదు. సిబ్బందిపై వచ్చిన ఫిర్యాదులు గురించి ఆరా తీసి, సిబ్బంది తప్పు లేనప్పుడు వాళ్లకి అండగా నిలిచి న్యాయం చేయాల్సిన ఉన్నత అధికారులు సెక్యూరిటీ సిబ్బందిని గాలికి వదిలేయటం ఎంతవరకు న్యాయమని కార్మికులు ప్రశ్నిస్తున్నారు. ఈ విధంగా అధికారులు కిందిస్థాయి ఉద్యోగస్తులను వదిలేస్తే కేసుల రూపంలో తాము ఎంతో మనోవేదన గురవుతున్నామని అదేవిధంగా ఆర్థికంగా కూడా కొంత నష్టపోవాల్సి దుస్థితి ఏర్పడిందని వాపోతున్నారు.

**- తమ సిబ్బంది తప్పులేదంటున్న సింగరేణి ఎస్ఓ జాకీర్ హుస్సేన్**

సింగరేణి హెడ్ ఆఫీస్ గేటు వద్ద సెక్యూరిటీ విధులు నిర్వహిస్తున్న సిబ్బంది పై నమోదైన కేసుకు సంబంధించిన వివరాల కోసం వార్త ప్రతినిధి సింగరేణి సెక్యూరిటీ ఆఫీసర్ జాకీర్ హుస్సేన్ ని సంప్రదించగా ఆయన ఈ విధంగా స్పందించారు. సింగరేణిలో డిస్మిస్ అయిన ఆనంద్ తమ సిబ్బందితో దురుసుగా ప్రవర్తించాడని తెలిపారు. విజిలెన్స్ అధికారులతో ఫోన్లో మాట్లాడించినప్పటికీ తృప్తి చెందని ఆనంద్ కచ్చితంగా నేను లోపలకు వెళ్లాల్సిందే అని డ్యూటీలో ఉన్న సెక్యూరిటీ గార్డ్ తో గొడవ కొనసాగించాడన్నారు. తమ సిబ్బంది కి అప్పగించిన డ్యూటీ సక్రమంగా చేసినప్పటికీ ఇటువంటి ఘటన చోటు చేసుకోవడం బాధాకరమని వెల్లడించారు. సెక్యూరిటీ జి ఎం ఆదేశాలతో తాను స్వయంగా డిఎస్పీ నీ కలిసి తమ వద్ద ఉన్న ఆధారాలు సమర్పించడం జరిగిందని తెలిపారు. ఈ ఘటనలో బాధితుడైన తమ సెక్యూరిటీ గార్డ్ కి అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

# శక్తిపుంజ్ ఎక్స్‌ప్రెస్‌ను పొడిగించాలి

**- కొత్త కాపు లక్ష్మారెడ్డి డిమాండ్**

కొత్తగూడెం ఆగస్టు 1 ప్రభాతవార్త:



బొగ్గు పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికుల ప్రయాణ సౌకర్యాన్ని దృష్టిలో పెట్టుకుని శక్తిపుంజ్ ఎక్స్‌ప్రెస్ (రైలు నెం. 11448)ను జబల్పూర్ నుండి సికింద్రాబాద్ వరకు పొడిగించాలన్న డిమాండ్‌ను జాతీయ బి.ఎం.ఎస్ నాయకులు కొత్త కాపు లక్ష్మారెడ్డి భారత ప్రభుత్వ రైల్వే మంత్రి శ్రీ అశ్విని వైష్ణవ్ జీ గారికి ఒక ప్రకటనలో విన్నవించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ – అఖిల భారతీయ ఖదాన్ మజ్దూర్ సంఘ్ (బిఎంఎస్) గతంలో ఈ డిమాండ్‌ను లేఖల రూపంలో కూడా ప్రభుత్వానికి తెలియజేసిన విషయం గుర్తుకు గుర్తు చేశారు. దేశ ఇంధన భద్రత కోసం కోల్ ఇండియా, సింగరేణి కాలరీస్, నైవేలి లిగ్నైట్ కార్పొరేషన్‌లలోని ఉద్యోగులు అపార శ్రమ చేస్తున్నారు. భారతదేశం ఉత్పత్తి చేసే మొత్తం బొగ్గులో 75 వరకు కోల్ ఇండియాదే. పశ్చిమ బెంగాల్, జార్ఖండ్, ఒడిశా, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర రాష్ట్రాలలో కోల్ ఇండియాకు చెందిన ఎనిమిది అనుబంధ సంస్థల్లో లక్షలాది మంది కార్మికులు పనిచేస్తున్నారు. అలాగే తెలంగాణలోని సింగరేణి కాలరీస్‌లో కూడా వేలాది మంది పనిచేస్తున్నారు. ఈ సంస్థల మధ్య ఉద్యోగుల బదిలీలు జరుగుతుంటాయి. వారి కుటుంబ సభ్యులు, బంధువులు తరచూ ప్రయాణించాల్సి వస్తోంది. ఇటువంటి సమయంలో సరైన రైలు సౌకర్యం లేనిది పెద్ద సమస్యగా మారుతోంది. గతంలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన శక్తిపుంజ్ ఎక్స్‌ప్రెస్ (11447/11448) పశ్చిమ బెంగాల్, జార్ఖండ్, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్ రాష్ట్రాలను కలుపుతూ హౌరాజబల్పూర్ మార్గంలో నడుస్తోంది. అయితే ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, తెలంగాణ రాష్ట్రాల వైపు ఈ రైలు విస్తరించలేదు. ఇది అక్కడి బొగ్గు కార్మికుల అవసరాలను తీరుస్తున్నదని చెప్పలేం. ఆ నేపథ్యంలో, శక్తిపుంజ్ ఎక్స్‌ప్రెస్‌ను జబల్పూర్ నుండి సికింద్రాబాద్ వరకు పొడిగిస్తే – వెస్ట్రన్ కోల్‌ఫీల్డ్స్ (మధ్యప్రదేశ్ మహారాష్ట్ర) మరియు సింగరేణి కార్మికులకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుంది. అంతిమంగా, కేంద్ర ప్రభుత్వం ఈ డిమాండ్‌ను సానుకూలంగా పరిశీలించి, వీలైనంత త్వరగా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

# మహిళల భద్రతే జిల్లా పోలీసుల ప్రధాన లక్ష్యం

**- షీ టీమ్స్, ఏహెచ్‌టీయూ కార్యాలయాల్ని సందర్శించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**

కొత్తగూడెం క్రైమ్ ఆగస్టు 1 ప్రభాతవార్త:






మహిళలలపై జరుగుతున్న నేరాలను అడ్డుకొని వారికి న్యాయం చేయడానికి వీలుగా ప్రత్యేకంగా తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ తరపున ఏర్పాటు చేసిన ఏహెచ్‌టీయూ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేకమైన విభాగమే షీ టీమ్స్ అని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తెలిపారు. శుక్రవారం కొత్తగూడెం పట్టణంలోని చుంచుపల్లిలో గల షీ టీమ్స్ మరియు ఏహెచ్‌టీయూ కార్యాలయాలను సందర్శించారు. ముందుగా షీ టీం మరియు ఏహెచ్‌టీయూ కార్యాలయ పరిసరాలను పరిశీలించారు. మహిళలపై లైంగిక వేధింపులు, ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, బ్లాక్మెయిలింగ్ మరియు ఇతర ఇబ్బందులు ఎదుర్కొనే మహిళలు జిల్లా షీ టీమ్స్‌ను నేరుగా సంప్రదించవచ్చని తెలిపారు. జిల్లా షీ టీమ్స్ ఫోన్ నంబరు 8712682131కి ఫోన్ చేసి తమ సమస్యని తెలియజేసుకోవచ్చని అన్నారు. ఫిర్యాదు చేసిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని అన్నారు. ఫిర్యాదు అందుకున్న వెంటనే నేరస్తుడిని షీ టీం కార్యాలయానికి పిలిచి వారి కౌన్సెలింగ్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. పరిస్థితిని బట్టి నిందితుడిపై కేసు నమోదు చేయడం జరుగుతుందన్నారు. బాలికలకు, మహిళలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా నిర్భయంగా షీ టీమ్స్ ను సంప్రదించాలని తెలియజేసారు. జనాలు రద్దీగా ఉండే ప్రదేశాలలో, రైల్వేస్టేషన్, బస్టాండ్లు మరియు కళాశాలల వద్ద షీ టీమ్స్ సభ్యులు నిరంతరం సంచరిస్తూ ఆకతాయిల ఆగడాలను నిరోధిస్తూ మహిళలకు అండగా నిలవాలని సూచించారు. మానవ అక్రమ రవాణా చేసి వారి అవయవాలను విక్రయించడం, వారితో వెట్టిచాకిరీ చేయించడం, వ్యభిచారంలోకి లాగడం, బాల్య వివాహాలు చేయడం లాంటివి జరగకుండా ఏహెచ్‌టీయూ సిబ్బంది భాద్యతగా పనిచేయాలని సూచించారు. ఇటువంటి నేరాలు జరగకుండా ఉండడానికి నిరంతరం జిల్లా మొత్తం అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని తెలిపారు. మఫ్టీ దుస్తులలో సంచరిస్తూ నేరాలు జరగడానికి అవకాశం ఉండే ప్రదేశాలలో ఏహెచ్‌టీయూ మరియు షీ టీం సిబ్బంది నిరంతరం సంచరిస్తూ ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో షీ టీం సీఐ రాము, ఏఎస్సై నాగయ్య, మరియు షీ టీం సభ్యులు మల్లికాంబ, రాంబాబులు పాల్గొన్నారు.

# కొత్తగూడెం ఏరియాలో కార్మికుల సమస్యలపై ఏఐటీయూసీ దృష్టి

రుద్రంపూర్ ఆగస్టు 1 ప్రభాతవార్త:



సింగరేణి కాలరీస్‌లో కార్మికులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను పరిష్కరించేందుకు ఏఐటీయూసీ అగ్ర నాయకులు వాసిరెడ్డి సీతారామయ్య (అధ్యక్షులు), కొరిమి రాజ్ కుమార్ (ప్రధాన కార్యదర్శి) కొత్తగూడెం ఏరియాలో పర్యటించారు. ఈ సందర్భంగా పీవీకే 5 గని వద్ద గేట్ మీటింగ్‌లో ప్రసంగించారు. అనంతరం కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ షాలెం రాజుతో సమావేశమై కార్మిక సమస్యల పరిష్కారం కోసం చర్చించారు. పీవీకే 5 గనిలో గేట్ మీటింగ్‌లో నాయకుల ప్రసంగం పీవీకే 5 గని వద్ద ఏఐటీయూసీ పిట్ కార్యదర్శి హుమాయూన్ ఆధ్వర్యంలో గేట్ మీటింగ్ జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న వాసిరెడ్డి సీతారామయ్య, కొరిమి రాజ్ కుమార్ మాట్లాడుతూ.. గతంలో కార్మికుడు ప్రమాదవశాత్తు మరణిస్తే వారి కుటుంబానికి ఎలాంటి ఆర్థిక సాయం అందేది కాదని, కానీ ఏఐటీయూసీ గుర్తింపు సంఘంగా ఎన్నికైన తర్వాత యాజమాన్యంతో, బ్యాంకులతో చర్చించి, ప్రమాదంలో మరణించిన ప్రతి కార్మికుడి కుటుంబానికి రూ.1.20 కోట్లు వచ్చేలా సాధించిందని తెలిపారు. అదేవిధంగా సహజ మరణం పొందిన కార్మికుడి కుటుంబానికి కూడా రూ.25 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశామని, దీనికి కూడా సానుకూలంగా స్పందన వచ్చిందని వెల్లడించారు. జేఎంఈటీ కార్మికుల సమస్యల గురించి మాట్లాడుతూ, నియామకం సమయంలో ఒక సంవత్సరంలో సర్టిఫికెట్ సమర్పించని వారిని యాజమాన్యం తొలగించిందని, ఈ సమస్యపై గత నెల 24న ఆర్ఎల్‌సీలో చర్చించామని, వారికి త్వరలో నియామక ఉత్తర్వులు లభిస్తాయని తెలిపారు. ఇది ఏఐటీయూసీ కృషి ఫలితమే అని చెప్పారు. యువ కార్మికుల ఏఐటీయూసీలో చేరికయూనియన్ చేసే కార్యక్రమాలకు ఆకర్షితులై పీవీకే 5 గనిలో పలువురు యువ కార్మికులు ఏఐటీయూసీలో చేరారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ మాట్లాడుతూ, యూనియన్ యువ కార్మికులకు అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏరియా అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ గట్టయ్య, సివిల్ పిట్ కార్యదర్శి శ్రీనివాస్, పిట్ వైస్ ప్రెసిడెంట్ నాగేశ్వరరావు, అసిస్టెంట్ పిట్ కార్యదర్శి సాయి పవన్, వీ కే వర్క్ షాప్ పిట్ కార్యదర్శి మధు కృష్ణ, ఏరియా స్టోర్స్ పిట్ కార్యదర్శి కమల్, బుక్య రమేష్, కుర్ర రమేష్, బివి రమణ, సందీప్, శ్రీనాథ్, ప్రసాద్, శ్రీధర్, సతీష్, మహేష్, ఆఫీస్ బేరర్ సంద బోయిన శ్రీనివాస్, ఏరియా వర్క్ షాప్ పిట్ సెక్రెటరీ మధు కృష్ణ, ఏరియా స్టోర్ ఫిట్ సెక్రెటరీ కమల్, బుక్య రమేష్, కుర్ర రమేష్, రమణ, కే రామచందర్, నారాయణ, ఎస్ రమేష్, గంగారాం, విక్రమ్, సంజయ్, సోమేష్, సుభాష్, క్రాంతి, వి సుమన్, ధర్మారావు, రవి, అక్బర్ బాషా, మధు, మనీష్, శ్రీనివాస్, తరాల బాబురావు, సుధాకర్, పుష్ప, రోహిత్, జానీ, ఎల్ రామచందర్, సంతానం పీవీకే గని కార్మికులు తదితరులు పాల్గొన్నారు ఇతర నాయకులు, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**జీఎం షాలెం రాజుతో ఏఐటీయూసీ నాయకుల చర్చలు**

పీవీకే 5 గని గేట్ మీటింగ్ అనంతరం ఏఐటీయూసీ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ షాలెం రాజుతో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో పలు సమస్యలపై చర్చించారు. వీకేఓసీ పనులను త్వరగా ప్రారంభించి, ఇతర ప్రాంతాలకు డిప్యుటేషన్‌పై వెళ్లిన కార్మికులను వెనక్కి తీసుకురావాలని కోరారు. అలాగే, ఓవర్ బర్డెన్ పనులు మాత్రమే ప్రైవేట్ సంస్థలకు ఇచ్చి, బొగ్గు తవ్వకం పనులను సింగరేణి సంస్థే నిర్వహించాలని డిమాండ్ చేశారు. పీవీకే గని కార్మికులకు ప్రాధాన్యం ఇచ్చి, వారి సీనియారిటీ ప్రకారం సర్ఫేస్ జనరల్ అసిస్టెంట్లను వీకేఓసీలో సర్దుబాటు చేయాలని కోరారు. వర్క్‌షాప్‌లో మౌలిక వసతులు మెరుగుపరచాలని, క్యాంటీన్, ఆర్‌ఓ ప్లాంట్, ఫోర్క్ లిఫ్టర్ వాహనాలను సమకూర్చాలని విజ్ఞప్తి చేశారు.

**జీఎం సానుకూల స్పందన**

ఏఐటీయూసీ నాయకుల సమస్యలపై జనరల్ మేనేజర్ షాలెం రాజు సానుకూలంగా స్పందించారు. త్వరలో షావల్ యంత్రాలు వస్తాయని, వీకేఓసీ పనులు ప్రారంభించి బొగ్గు ఉత్పత్తి పెంచుతామని తెలిపారు. డిప్యుటేషన్‌పై వెళ్లిన కార్మికులను వెనక్కి పిలిచి ఇక్కడే సర్దుబాటు చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే, కార్మికులకు పని ప్రదేశాల్లో మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని, వారి సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేపడుతున్నామని చెప్పారు.

## పాఠశాల విద్యార్థులకు బ్యాగుల పంపిణి

ములకలపల్లి, ఆగస్టు 1 ప్రభాతవార్త :

ములకలపల్లి ప్రాథమిక పాఠశాలలో విద్యానభ్యసిస్తున్న 50 మంది విద్యార్థులకు శుక్రవారం పుష్పాల కుటుంభ సభ్యుల ఆధ్వర్యంలో బ్యాగులు పంపిణి చేసారు. బిఆర్ఎస్ యువజన నాయకుడు పుష్పాల సాయి జన్మదినం సందర్బంగా పీపుల్స్ హెల్పింగ్ చిల్డ్రన్ స్వచ్చంద సంస్థ సహకారముతో బ్యాగులు, వాటర్ బాటిల్స్, నోట్ పుస్తకాలు అందచేశారు. ఈ సందర్బంగా గ్రామపెద్దలు మాట్లాడుతూ పుష్పాల కుటుంబం మండలములో అనేక సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, ప్రభుత్వ పాఠశాలలో విద్యానభ్యసిస్తున్న వారికి నోట్ పుస్తకాలు, బ్యాగులు అందించడం పట్ల అభినందించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు పుష్పాల వెంకన్న, పుష్పాల చందర్రావు, పువ్వాల మంగపతి, బండి



కొమరయ్య, శనగపాటి సీతారాములు, కొండవీటి రాజారావు, బండారి శివ, అత్యం సాయి, సత్య, అనుముల సాయి, పువ్వల రమేష్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వైద్యులు ప్రజలకు అందుబాటులో ఉండాలి

**- రాష్ట ఆయుష్ శాఖ డైరెక్టర్ డాక్టర్ శ్రీకాంత్ బాబు**

చంద్రుగొండ ప్రభాతవార్త :



సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వైద్యులు ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన వైద్యం అందించాలని తెలంగాణ రాష్ట్ర ఆయుష్ శాఖ డైరెక్టర్ డాక్టర్ శ్రీకాంత్ బాబు వైద్య సిబ్బందికి సూచించారు. శుక్రవారం చంద్రుగొండ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా సందర్శించారు. ఆస్పత్రిలో ఉన్న రికార్డులను, పేషెంట్ ఓపి రిజిస్టర్డ్ ను, మెడిసిన్ స్టోర్, రక్త పరీక్ష ల్యాబ్ ను, డెలివరీ సంఖ్యను ఏఎన్.సి రిజిస్టర్లు, క్షుణ్ణంగా పరిశీలించారు. ఆరోగ్య కేంద్రం పరిశుభ్రతను పరిశీలించారు.




అనంతరం రోగులు వద్దకు వెళ్లి వైద్య సేవలు అడిగి తెలుసుకున్నారు. రోగులు వైద్య సేవలు బాగున్నాయని చెప్పడంతో ఆయన వైద్యుల పనితీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వర్షాకాలంలో గ్రామాల్లో వచ్చే సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వైద్యులు ముందస్తు చర్యల్లో భాగంగా ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని. అలాగే గ్రామాల్లో వ్యాధులు ప్రబలకుండా గ్రామస్తులకు ఎప్పటికప్పుడు సలహాలు సూచనలు ఇవ్వాలన్నారు. అలాగే వైద్యశాలకు వచ్చే రోగులు పట్ల వైద్య సిబ్బంది సత్ప్రవర్తనతో ఉండి వారికి కావాల్సిన వైద్య సేవలను అందించాలన్నారు. రాష్ట ప్రభుత్వమే అన్ని రకాల రక్త పరీక్షలు ఉచితంగా నిర్వహించడంతో పాటు మందులు కూడా ఉచితంగా అందజేస్తున్నారని కావున ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య చికిత్సలు చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారి డాక్టర్ స్పందన, జిల్లా టీబీ అధికారి పుల్లారెడ్డి, మండల వైద్యాధికారులు డాక్టర్ కనకం తనూజా, డాక్టర్ వెంకట ప్రకాష్, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీని హుస్సేన్ సాగర్‌లో కలపటం తథ్యం

**- తెలుగుదేశం పార్టీ కొత్తగూడెం నియోజకవర్గ**

**కన్వీనర్ కన్వీనర్ కాప కృష్ణమోహన్**

పాల్వంచ టౌన్ ఆగస్ట్ 1 ప్రభాతవార్త:

బీఆర్ఎస్ పార్టీని హుస్సేన్ సాగర్ లో కలపటం తథ్యమని పాల్వంచ ప్రెస్ క్లబ్లో విలేకరుల సమావేశంలో కన్వీనర్ కాప కృష్ణమోహన్ అన్నారు. బనకచర్ల గోదావరి ప్రాజెక్ట్ నిర్మాణం గురించి తెలుగుదేశంపార్టీ మీద చేస్తున్న తప్పుడు ఆరోపణలు చేయడం మానుకోకపోతే తీళిళీ నాయకులు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు వారి కుటుంబ సభ్యులు కేటీఆర్ హరీష్ రావు లకు తెలంగాణ లో తెలుగుదేశం పార్టీ ప్రజల మద్దతు కూడా గట్టుకొని మీకు పుట్ట గతులు లేకుండా చేయడం కాయం అని .ప్రతి ఏటా గోదావరి జలాలు 3వేల గిలీది నీరు హ్రాదగ సముద్రం లో కలిసి పోతుంటే 10 సంవత్సరాల పాటు ప్రజలు అధికారము కట్టబెడితే కేసీఆర్ చేత గాని పాలన చేసి తెలంగాణ ప్రజల ను మోసము చేసి నియంత పోకడలతో అప్పుల చేసి నీవు నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు,అవినీతి కి నిదర్శనం గా నిలిచి కమిషన్ల కోసం కక్కుర్తి పడి క్వాలిటీ లేకుండా లోపభూయిష్టం నిర్మాణం జరిపితే పిల్లర్స్ పగిలిన దృశ్యం నిజం కాదా ! విచారణ కమిటీ ముందుకు హాజరు అయి ప్రాజెక్ట్ డ్రాయింగ్ ఇంజనీర్స్ మీద నిరంకుశ ధోరణి అహంకారం తో



నేరం మోపి నా ఘటన లు ప్రజలు కు తెలుసు కనుక నీ పరిపాలన మొత్తం బ్రోకర్ రాష్ట సమితి గా పేరు పడ్డ నీకు నీ కుటుంబ సభ్యులకు సిగ్గు శరం లేకుండా తెలుగుదేశం పార్టీ నీ మీ నోటి దూలతో దురుసు తనం మాటలు ఉపయోగిస్తూ ప్రాంతీయ విభేదాలు సృష్టించాలి అనుకుంటే తెలంగాణా రాష్టంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు తెలుగు ప్రజలు మిమ్ములను మీ పార్టీ నీ హుస్సేన్ సాగర్ లో కలపడం తథ్యం అని నీవు చేపట్టిన సంక్షేమ పథకాలు కమిషన్లు నీ పార్టీ ఎమ్మెల్యేలకు గులాబీ నాయకుల కు పనికి వచ్చాయి తప్ప నిజమైన లబ్ధి దారులకు అందలేదు అన్నారు. ఈ సమావేశం లో తెలుగుదేశం నాయకులు ళీ.ది సెల్ కత్తి శీను బీసీ నాయకులు దుర్గారావు మండల కమిటీ అధ్యక్షులు మైనేని బాబు కొండపల్లి నాగయ్య ,జిల్లా నాయకులు వడ్ల ముడి పూర్ణ చంద్రరావు, మేదరమెట్ల నారాయణ వైఆర్ రంగయ్య అప్పారావు తెలుగుయువత నాయకులు వీరమాచినేని నరేష్ ,వెంకటేష్, తోట కోటేశ్వరరావు, వీరయ్య, చనుమోలు శ్రీను , వేములపల్లి శ్రీను ,పగడాల వెంకన్న పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు రేషన్ కార్డులు అందజేసిన జారే

**- మహిళా శక్తి ద్వారా 25 కోట్లు మంజూరు**

**- అద్భుతమైన పథకాలతో కాంగ్రెస్ ప్రభుత్వం**

అన్నపురెడ్డిపల్లి,ఆగస్టు 01(ప్రభాతవార్త):

అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమంను అధికారులు శుక్రవారం నిర్వహించారు. లబ్ధిదారులకు ఎమ్మెల్యే జారే ఆదినారాయణ స్వయంగా అందజేశారు. సమావేశంలో ఎమ్మెల్యే ఆదినారాయణ మాట్లాడుతూ... ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్నా కొత్త రేషన్ కార్డులను ప్రజలకు పంపిణీచేయటం చాలా సంతోషంగా ఉందన్నారు.మండల వ్యాప్తంగా ప్రస్తుతం ఆన్లైన్ చేసుకున్న తోంబ్బై మంది లబ్ధిదారులకు రేషన్ కార్డులు,రాజాపురం గ్రామానికి చెందిన కొదుమూరి పుష్పవతి లబ్ధిదారురాలికి కళ్యాణ లక్ష్మి చెక్ మంజురైనావని.కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా



పాలనలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం,నిరుపేదల గృహాలకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్,సన్నబియ్యం అందిస్తూ అద్భుతమైన పథకాలు అమలు చేస్తున్నామన్నారు.మహిళా శక్తి ద్వారా అన్నపురెడ్డిపల్లి మండలంలోని మహిళలకు ఇరవై ఐదు కొట్లు కేటాయించామని. పెట్రోల్ బంకు కూడా మంజూరైందని.మహిళా శక్తి క్యాంటీన్ కూడా ప్రతిపాదనలో ఉందని.జారే స్పష్టం చేశారు.తనపై ప్రజల దీవెనలు ఎల్లప్పుడూ ఉండాలని కోరారు.కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ జగదీశ్వరీ,ఎంపిడిఓ మహాలక్ష్మి,ఎంఈఓ ఆనంద్ కుమార్,ఎంపిఓ షబ్నా, ఎస్ఐ చంద్రశేఖర్, జూనియర్ అసిస్టెంట్ శ్రీను, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,ప్రభుత్వ కార్యాలయాల సిబ్బంది, ప్రజలు తదితరులు ఉన్నారు.




## పకృతి వనంలో ఆదివాసులకు వైద్య శిబిరం

**- డాక్టర్ సంఘమిత్ర**

ఆళ్లపల్లి 01 అగష్టు ప్రభాతవార్త:



వర్షాకాలం సీజనల్ వ్యాధులు సంభవిస్తున్న తరుణంలో మండల కేంద్రానికి 30 కిలోమీటర్ల లో పకృతి వనంలో ఉన్న అడవిరామారం గ్రామంలో జీవనం సాగించే ఆదివాసి గిరిజనులకు శుక్రవారం డాక్టర్ సంఘ మిత్ర వైద్య సిబ్బందితో ఆ పకృతి వనములో ఉన్న ఆదివాసులకు వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. డాక్టర్ సంఘమిత్ర ప్రత్యేకంగా ఆదివాసులతో మనమేకమై ఆ గ్రామంలో ఉన్న ప్రతి ఇంటిని పరిశీలించి పరిసరాలను పరిశుభ్రత గా ఉంచుకోవాలని సీజనల్ వ్యాధులు పట్ల జాగ్రత్తలు పాటించాలని ఇంటి చుట్టూ నీరు నిలవకుండా ఉంచుకోవాలని దోమలు అధికంగా వృద్ధి చెందకుండా ఉంటాయని వారికి అవగాహన కల్పించారు అనంతరం వైద్య శిబిరం ఏర్పాటు చేసి గర్భిణీ స్త్రీలను ప్రత్యేక పరీక్షలు నిర్వహించడం జరిగిందని రహదారిలేని అడవి ప్రాంతంలో ఉన్న గర్భిణీ స్త్రీలను వైద్యశాలకు అందుబాటులో ఉంచాలని వారికి ఎలాంటి హాని జరగకుండా ఉంటుందని వారన్నారు. గ్రామంలో ప్రతి ఒక్కరికి పరీక్షలు నిర్వహించామని ఎవరికి ఇలాంటి వైరల్ జ్వరాలు లేవని అన్నారు.అందరు మంచి ఆహారాన్ని తీసుకోవాలని సీజనల్ వ్యాధుల పట్ల జ్వరాలు వచ్చిన వెంటనే వైద్యశాలకు వచ్చే పరీక్షలు చేయించుకోవాలని వారికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ టి రమాదేవి నరేష్ శ్రీధర్ బాబు రేవతి సావిత్రి ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

## బిల్డింగ్ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

**- సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పుతల నర్సింహారావు**

ములకలపల్లి, ఆగస్టు 1 ప్రభాతవార్త :



సంక్షేమ బోర్డులో ఉన్న కానులను కార్మికులకు పెంచి బిల్డింగ్ వర్కర్ల సమస్యలు వెంటనే పరిష్కరించాలని తెలంగాణ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పుతల నర్సింహారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని చౌటిగూడెంలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్లను తెచ్చి సంక్షేమ బోర్డు బెనిఫిట్స్ ను ఎత్తివేసే కుట్ర జరుగుతోందని ఇటువంటి కుట్రలు తగదని హెచ్చరించారు. బిల్డింగ్ కార్మికులకు వ్యతిరేకంగా ఉన్న నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. మండల కేంద్రములో క్యాంపు నిర్వహించి బిల్డింగ్ వర్కర్స్ కి లేబర్ కార్డులు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. మరణ బీమా 10 లక్షలకు పెంచాలని డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్పొరేట్ పెట్టుబడి దారి అనుకూల విధానాలను ఖండించాలని, ప్రభుత్వల విధానాలు వెనక్కి తీసుకునేలా కార్మికులనూ ఐక్యంగా కార్మికులు ఉద్యామించాలని అన్నారు. ఆనంతరం నూతన మండలకమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం మండల అధ్యక్షులుగా సూరం పుల్లారావు, మండల ప్రధాన కార్యదర్శిగా ఓరుగంటి శ్రీనులు తిరిగి ఎన్నికయ్యారు. గౌరవ అధ్యక్షులుగా ఎస్కె మస్తాన్, కోశాధికారిగా మోట వెంకటేశ్వర్లు, సహయ కోశాధికారిగా హలవత్ శివ, ఉపాధ్యక్షులుగా నిమ్మల మధు, సంగు శ్రీను, సహాయ కార్యదర్శిగా కొడిమే వీరభద్రం, పొక్కిలి దానియేలు, మడివి మల్లేష్ ఎన్నికయ్యారు. వీరితో పాటు 14మందిని నూతన మండల కమిటీ సభ్యులుగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ నిమ్మల మధు, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్ష, కార్యదర్శులు సూరం పుల్లారావు, ఓరుగంటి శ్రీను, సంగు శ్రీను, బద్రు, మల్లేష్, సూరం రాములు, ఏసుపాక లక్ష్మీ నారాయణ, కీసరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మెకానికల్ ఇంజనీరు యంగల మురళి మృతి

## - నివాళులర్పించిన సిపిఐ నాయకులు



బోనకల్, ప్రభాతవార్త :

మండల పరిధిలోని కలకోట గ్రామానికి సిపిఐ సినియర్ నాయకులు యంగల యేలేషు తృతీయ కుమారుడు యంగల మురళి(42) అనారోగ్యంతో ఖమ్మంలోని ప్రవేట్ ఆసుపత్రిలో శుక్రవారం మృతి చెందారు. శుక్రవారం స్వస్థలం కలకోటలో మృతదేహనికి సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు పార్టీ పతకాన్ని కప్పి, పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. మృతుడికి భార్య, కుమార్తె ఉన్నారు. మురళి మెకానికల్ ఇంజనీరు పూర్తి చేసి హైదరాబాద్ లో ప్రవేట్ సంస్థలో పనిచేస్తూ భార్య పిల్లలను, తల్లిదండ్రులను పోషించేవాడు. కమ్యూనిస్టు పార్టీ నిర్మాణంలో తూము ప్రకాశరావు, యంగల రాములులతో కలిసి యంగల యేలేషు ఏనలేని కృషి చేశారు. చిన్నవయస్సులోనే అనారోగ్యానికి గురై మురళి మృతి చెందడంతో వారి కుటుంబంలో, గ్రామంలో విశాదఛాయలు అలుముకున్నాయి. నివాళులర్పించిన వారిలో మండల కార్యవర్గ సభ్యులు మాతంగి శ్రీనివాసరావు, యంగల వెంకటమ్మ, శాఖ కార్యదర్శి యంగల పెద్ద రమేష్, మత్స్యశాఖ సొసైటీ డైరక్టర్ యంగల సుందరరావు, యంగల ప్రభుదాసు, కరుణాకర్ తదితరులున్నారు.

# గౌర్రాజు కృష్ణ ప్రసాద్‌కు నివాళులర్పించిన డాక్టర్ వాసిరెడ్డి రామనాథం



బోనకల్, ప్రభాతవార్త :

మండల పరిధిలోని మోటమర్రి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ కార్యకర్త గౌర్రాజు కృష్ణ ప్రసాద్ (59) అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందారు. మృతుడికి భార్య ఇద్దరు కుమారులు వున్నారు. తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం, స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి కృష్ణ ప్రసాద్ భౌతికకయాన్ని సందర్శించి భౌతికయంపై పార్టీ జెండా కప్పి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు సంతాప సానుభూతి తెలిపారు. నివాళులర్పించిన వారిలో మండల అధ్యక్షులు రావుట్ల సత్యనారాయణ, జిల్లా తెలుగు యువత కార్యదర్శి మైనేని రవికుమార్, గ్రామ శాఖ అధ్యక్షుడు ఎస్.కె ఖాసీం సాహెబ్, ఎస్సీ సెల్ నాయకులు కన్నెపోగ్ రవీంద్ర, కన్నీపోగు బాబురావు, గౌర్రాజు పెద్ద చంద్రయ్య, చిన్న చంద్రయ్య,గౌరరాజు వెంకటేశ్వర స్వామి.గౌరవరాజు గోపి.గౌరాజ్జు నాగేశ్వరరావు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# హెడ్ కానిస్టేబుల్ సైదయ్య పదవి విరమణ

## - సైదయ్య సేవలు కొనియాడిన ఎసిపి తిరుపతిరెడ్డి

## - సీఐ ఓ.మురళి



ప్రభాతవార్త ముదిగొండ:

ముదిగొండ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ సైదయ్య గౌడ్ శుక్రవారం పదవి విరమణ కార్యక్రమానికి ఏసిపి, తిరుపతిరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు, అనంతరం సైదయ్య గౌడ్ 35 సంవత్సరాలుగా పోలీస్ శాఖలో ఉద్యోగం చేసి ముదిగొండ పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ గా పదవీ విరమణ పొందిన సైదయ్య గౌడ్ ను ఖమ్మం రూరల్ ఏసిపి తిరుపతిరెడ్డి ముదిగొండ సీఐ ఓ. మురళి, ఎస్సై. జి. హరిత, బి. కృష్ణ ప్రసాద్, డి. అనంతరాములు, మరియు సిబ్బంది కలిసి ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. అలాగే ముదిగొండ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహించి ఈ మధ్యకాలంలో వివిధ పోలీస్ స్టేషన్లకు బదిలీపై వెళ్లిన ఎస్సై గజ్జల .నరేష్ ,ఎస్సై ప్రమోషన్ తీసుకొని బదిలీపై వెళ్లిన ఎం. సూర్యనారాయణ, మరియు సిబ్బంది పీ. కోటేశ్వరరావు, కె. రామచంద్ర రాజు, వి. గోపి, పి. ఆదినారాయణ, కే. అనూష, లను కూడా ఏసిపి. తిరుపతిరెడ్డి, ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, ఓ. మురళి ,ఘనంగా సన్మానించి జ్ఞాపికలను బహుకరించారు. అనంతరం పోలీస్ స్టేషన్లో సిబ్బంది వేచి ఉండడానికి ఫిర్యాదుదారులు కుటుంబ సలహాల నేపథ్యంలో పోలీస్ స్టేషనులకు వచ్చినప్పుడు కౌన్సిలింగ్ నిర్వహించడానికి మరియు పోలీస్ ప్రాపర్టీని భద్రపరుచుటకు నూతనంగా నిర్మించిన గదులను ఏసిపి తిరుపతిరెడ్డి ఓపెనింగ్ చేసినట్లుగా ముదిగొండ సీఐ. ఓ, మురళి తెలిపారు.

# ఎస్‌టిఎఫ్‌ఐ జాతీయ మహాసభలను విజయవంతం చేయండి



బోనకల్, ప్రభాతవార్త:

స్కూల్ టీచర్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఎస్ టి ఎఫ్ ఐ జాతీయ మహాసభల సందర్భంగా శుక్రవారం నాడు మండల కేంద్రంలో టీఎస్ యుటిఎఫ్ బోనకల్ మండల శాఖ ఆధ్వర్యంలో ఎస్ టి ఎఫ్ ఐ జెండాను టీఎస్ యుటిఎఫ్ జిల్లా నాయకులు సద్దా బాబు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి గుగులోతు . రామకృష్ణ మాట్లాడుతూ ఈ నెల 8 ,9 ,10 తేదీలలో కలకత్తాలో ఎస్ టి ఎఫ్ ఐ జాతీయ మహాసభలు జరుగనున్నాయని ఈ మహాసభలలో అందరికీ సమానత్వ , నాణ్యమైన విద్య కోరుతూ వివిధ రాష్ట్రాల ప్రతినిధులు చర్చించునున్నట్లు తెలియజేశారు. కేంద్ర ప్రభుతవం ప్రవేశపెట్టిన నూతన విద్యా విధానంలో అనేక మార్పులు చేయవలసి ఉన్నదని, సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని, జీఎస్టీ భారం ఉద్యోగులు పై పడకుండా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, నూతన ఇన్కమ్ టాక్స్ విధానం వల్ల ఇన్కమ్ టాక్స్ చెల్లించిన ఉపాధ్యాయులే వ్యక్తిగత సేవింగ్స్ పై మరల ఇన్కమ్ టాక్స్ చెల్లించవలసి వస్తుందని ఇన్కమ్ టాక్స్ విధానంలో మార్పులు చేయాలని డిమాండ్ చేశారు. విద్యా ప్రైవేట్ కరణ, కాషాయికరణ విధానాలను విడనాడాలని హితవుపలికారు. జిడిపిలో విద్యారంగానికి అత్యధిక కేటాయింపులు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ జిల్లా నాయకులు సద్దా బాబు మండల అధ్యక్షులు చిన్న రంగారావు మండల ఉపాధ్యక్షులు పి. గోపాల్ రావు ,కె.నిర్మల, సోషల్ మీడియా కన్వీనర్ నరేంద్ర సింహ, మండల కార్యదర్శులు సిహెచ్ కోటేశ్వరరావు, ఎన్ వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు కే .వెంకటేశ్వర్లు ఆర్ .శ్రీను భాషా బ్రహ్మం, శశికళ, బానోత్ రమేష్, వెంకటలక్ష్మి, హరికృష్ణ విజయలక్ష్మి, సరస్వతి, పి, రాణి, సురేష్, దుర్గాప్రసాద్, ప్రకాష్ రావు రిటైర్డ్ ఉపాధ్యాయులు పివి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# చదువుల సరస్వతికి ఆర్థిక చేయూత

## - తుపాకుల యలగొండ స్వామి



ముదిగొండ ప్రభాతవార్త:

ముదిగొండ మండలంలోని వల్లభి గ్రామానికి చెందిన దరిపల్లి పుల్లయ్య జానకి దంపతుల కుమార్తై అనూష ఎంసెట్లో 40 వ ర్యాంకుతో ఏఐఎల్ లో బీటెక్ మొదటి సంవత్సరం చదివేందుకు సీటు వచ్చిన ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నట్లు సమాచారం తెలుసుకున్న ముదిగొండ సొసైటీ చైర్మన్ తుపాకుల యలగొండ స్వామి. అనూష ను తమ తల్లిని పిలిచి 22 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసి తన సహృదయాన్ని చాటుకున్నారు. చదువులో ముందంజలో ఉండి ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న తమ కూతురుకు ఆర్థిక సహాయం అందజేసిన విద్యార్థి మనుష తల్లి జానకి తుపాకుల యలగొండ స్వామి చేసిన సహాయాన్ని తలుచుకొని తమ కు రుణపడి ఉంటామని కన్నీటితో కృతజ్ఞతలు తెలిపింది.




# ఎర్రుపాలెంలో శాతవాహన ఎక్ప్రెస్ నిలుపుదల కోరుతూ డిఆర్‌ఎంకి వినతి పత్రం

ప్రభాతవార్త ఎర్రుపాలెం, ఆగస్టు 1:



ఎర్రుపాలెం రైల్వే స్టేషన్ లో శాతవాహన ఎక్ప్రెస్ రైలు నిలుపుదల చేయాలని కోరుతూ రైల్వే ప్రయాణికుల సంఘం అధ్యక్షుడు వాసిరెడ్డి హనుమంతరావు ఆధ్వర్యంలో మండల అఖిలపక్ష రాజకీయ పార్టీల నాయకులు శుక్రవారం స్టేషన్ సందర్శనకు వచ్చిన డి ఆర్ ఎం ఆర్ గోపాలకృష్ణన్ కు వినతి పత్రం అందించారు.దశాబ్దాలుగా శాతవాహన ఎర్రుపాలెం లో నిలుపుదల చేయాలని కోరుతూ స్థానికులు ఎన్నోసార్లు రైల్వే ఉన్నతాధికారులకు విన్నవించారని స్టేషన్స్ టు ప్రక్కల ఆంధ్ర తెలంగాణ రాష్ట్రాలకు చెందిన 40 గ్రామాల ప్రజలు ఈ స్టేషన్ నుండి నిత్యం రైలు ప్రయాణాలు సాగిస్తుంటారు.అంతే కాకుండా తెలంగాణ తిరుపతిగా ప్రసిద్ధిగాంచిన జమలాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం శాతవాహనరాయులను ఎర్రుపాలెంలో నిలపాలని మండల అఖిలపక్ష నాయకులు కోరుతూ వినతిపత్రం అందించారు. అఖిలపక్ష నాయకులు మండల నేపథ్యం గురించి చుట్టుపక్కల గ్రామాల ప్రజల రైలు ప్రయాణ అవసరాల గురించి డివిజనల్ రైల్వే మేనేజర్ ఆర్ గోపాల్ కృష్ణన్ కు వివరించగా ఆయన దీనిపై స్పందించారు. ఈ కార్యక్రమంలో ప్రయాణికుల సంఘం అధ్యక్షుడు వాసిరెడ్డి హనుమంతరావు,కొప్పు పరమేశ్వరరావు,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి, మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు,ఐలూరి వెంకటేశ్వర రెడ్డి,వేజెండ్ల సాయికుమార్,అను మోలు వెంకట కృష్ణారావు,మల్లెల లక్ష్మణరావు కడియం శ్రీనివాసరావు, కంచర్ల వెంకట నరసయ్య షేక్ ఇస్మాయిల్ రాజీవ్ గాంధీ,ఇస్మాయిల్,జానీ భాష, బిజెపి నాయకులు నూతక్కి నరసింహారావు మొక్కపాటి శ్రీనివాసరావు, దేవరకొండ కోటేశ్వరరావు పువ్వాళ దుర్గాప్రసాద్ చంద్రమోళి సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు దివ్వెల వీరయ్య, నాగులవంచ వెంక్రటామయ్య అఖిలపక్ష రాజకీయ నాయకులు ఎర్రుపాలెం గ్రామస్తులు పాల్గొన్నారు.

## - స్వామివారి ఆలయం తరఫున వినతి పత్రం

ఎర్రుపాలెం రైల్వే స్టేషన్ సందర్శనకు శుక్రవారం వచ్చిన డిఆర్ఎం ఆర్ గోపాలకృష్ణన్ కు జమలాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయ సిబ్బంది అర్చకులు ఎర్రుపాలెం స్టేషన్ కు వచ్చి ఎర్రుపాలెం లో శాతవాహన ఎక్ప్రెస్ నిలుపుదల చేయాలని ఆలయం తరఫున వినతి పత్రం అందించారు. జమలాపురం వెంకటేశ్వర స్వామి వారి ఆలయ చరిత్రను,ప్రాచుర్యాన్ని, ఆలయానికి సుదూర ప్రాంతాల నుండి భక్తులు వచ్చే విధానాన్ని గురించి డిఆర్ఎం కు వివరించి ప్రత్యేక అర్చనలు చేసి ఆశీర్వచనం అందజేశారు. స్వామివారి శేష వస్త్రములను ప్రసాదములను అందించి శ్రీవారి ఆలయానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం ఏర్రుపాలెం రైల్వే స్టేషన్ లో శాతవాహన నిలుపుదల చేయించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కృష్ణ ప్రసాద్,మస్తాన్,అర్చకులు మురళీమోహన్ శర్మ సాయి అభిలాష్ శర్మ తదితరులు పాల్గొన్నారు.



# ప్రయాణం ఇలా! ..ప్రమాదాలు జరగవంటే ఎలా..?

- ప్రమాదమని తెలిసినా తప్పని ప్రయాణం
- చైతన్యపరిచే కార్యక్రమాలు మరిచిన పోలీస్ శాఖ
- పోలీసులపై విన్నవిస్తున్న విమర్శలు

**ప్రమాదకరమని తెలిసినప్రయాణం మాత్రం తప్పనిసరిగా చేయాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. ప్రతినిత్యం ఏదో ఒకచోట యాక్సిడెంట్లు జరిగి ప్రాణాలు పోతున్న అయ్యో పాపం అంటూనే చాలామంది ఈ ప్రయాణం చేస్తూనే ఉన్నారు.**

కరకగూడెం,ప్రభాతవార్త:

మండలంలోని ప్రధాన రహదారిపై నిత్యం ఎన్నోప్రమాదాలు జరుగుతున్నా కొంత మందిలో ఇంకా మార్పు రావడం లేదు. రహదారులపై ప్రయాణించేటప్పుడు భద్రతమరిచి ప్రయాణిస్తూ రోడ్డు



ప్రమాదాలకులోనై ప్రాణాలు వదిలేస్తున్నారు. ప్రధాన రహదారులతోపాటు వివిధ గ్రామాలకు, పల్లెలకు, తండాలకు వెళ్లే గ్రామీణ ప్రజలు ఆటోలలో, ట్రాక్టర్లలో పరిమితికి మించి ఎక్కి ప్రయాణం చేస్తూ తమ జీవితాలతో చేలగాటం ఆడుతున్న పరిస్థితి కరకగూడెం ప్రాంతంలో నిత్యం కనపడుతుంది. ప్రభుత్వఆర్టీసి బస్సులతోపాటు ప్రయాణీకులకు అందుబాటులో అనేక ఆటోలు ఉన్నా కొంత మంది వస్తు రవాణాకు ఉపయోగించే ట్రాలీలు, ట్రాక్టర్లపై సర్కస్ ఫీట్లు చేస్తూ ఇంటికీ, మార్కెట్, లేదా ఇతర ప్రాంతాలకు తొందరగా వెళ్లాలనే ఆలోచనతో చేస్తున్న ప్రయాణాలు వారి ప్రాణాలకు ముప్పు తెస్తున్నా కొంత మందికి చలనం లేకుండా పోతుంది. గతంలో అనేకసార్లు ట్రాక్టర్లు ఆటోలు ఇతర వాహనాల రోడ్డు ప్రమాదం జరిగిన సందర్భాలు ఉన్నాయి. అలాగే ప్రజా రవాణాకు సంబంధం లేని కూడ కారణం. గ్రామీణ ప్రజలను ట్రాక్టర్లు, గూడ్స్ వాహనాల ప్రయాణ విషయంలో చైతన్యపరిచే కార్యక్రమాలను రవాణ శాఖ,పోలీస్ శాఖ అధికారులు విఫలమయ్యారని విమర్శలు వినవస్తున్నాయి. గ్రామీణ ప్రాంతాల కూలీలు, పారిశ్రామిక పనులు, పత్తి, మిర్చి, వ్యవసాయ నాట్ల కోసం ప్రయాణించేటపుడు ఇలాంటి వాహనాలలో తరలిస్తూ రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నా సంఘటనలు ఎన్నో ఉన్నాయి. ముఖ్యంగా మండలం లోని చుట్టుపక్కల గ్రామాల నుంచి తమ తమ అవసర పనులకు వేరే ప్రాంతాలకు ఆర్టీసీ బస్సు సౌకర్యం లేకపోవడంతో అనేకమంది ఆటోల ద్వారానే ప్రయాణిస్తున్నారు.అయితే ఈ ప్రైవేట్ వ్యక్తులు నడిపే ఆటోలు సరైన కండిషన్ తోపాటు డ్రైవర్లకు లైసెన్స్ లు లేకపోవడం గమనార్హం.ఒక ఆటోలో నలుగురు మాత్రమే ప్రయాణించాల్సి ఉండగా ఒక్కొక్క దాంట్లో 10 నుంచి 12 మంది కూలీలు మరియు ప్రయాణీకులను తరలిస్తూ రోడ్డు ప్రమాదాలు జరగడానికి కారణమవుతున్నారని విమర్శలున్నాయి.ఈ



విషయంలో కొంత మంది యూనియన్లుగా ఏర్పడి సంబంధిత అధికారులకు అవసరం వచ్చినప్పుడు ఆటోలు పంపించడం , అధికారులు కూడా ఆలోచించకుండా వాళ్ళ స్వంత అవసరాలకు వాడుకోవడంవల్లనే అలాంటి ఆటో డ్రైవర్లను చూసీ చూడనట్లుగా వదిలేస్తున్నారని వార్తలు వినపడుతున్నాయి. రోడ్డుప్రమాదాలు జరగకుండా ప్రయాణీకులను చేరవేసే ప్రైవేట్ వాహనాలను అధికారులు సరైన దృవపత్రాలు ఉన్నాయా లేవా చూడాలని, అలాగే లైసెన్స్ లేని డ్రైవర్లు వాహనాలను నడపకుండా చూడాలని,కేవలం ట్రాఫిక్ నిబంధనలే కాకుండా చర్యలు తీసుకొని రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేయాలని పలువురు కోరుతున్నారు.

# సమస్యల నిలయం ఈ పాఠశాల..

- దుర్గంధంలోనే విద్యార్థులు చదువులు

దమ్మపేట రూరల్ ఆగస్టు 1 ప్రభాతవార్త :

నూతన విద్యా సంవత్సరం ప్రారంభమైన మండల పరిధిలోని మల్లారం మండల పరిషత్ పాఠశాల సమస్యల పరిష్కారానికి నోచుకోలేదు. 37 మంది విద్యార్థులు ఉన్న ఈ పాఠశాల తెలంగాణ ప్రభుత్వ హాయంలో అమ్మ ఆదర్శ పాఠశాల గా ఎంపికైన మరమ్మతులు తూతూ మంత్రంగా చేసి చేతులు దులుపుకున్నారు.ఈ పాఠశాలలో కనీస వసతులు వంట షెడ్డు, పిల్లలు ఆడుకోవడానికి, ఆటస్థలం, మూత్రశాలలు కానీ లేవు. ఉంటే తరగతి గదిలో ఉండాలి లేదా రోడ్డుపై నిలబడాలి ఇది పాఠశాల పరిస్థితి. కనీసం ద్విచక్ర వాహనాలు పెట్టుకునే స్థలం లేదు. గ్రామం నడిబొడ్డున పాఠశాల ఉండటంతో ఇరు ప్రక్కల వ్యవసాయ, రైతులు తమ అవసరాలకు పశువులు,మేకలను పెంచుకోవడం అనేది సహజం. కానీ ఆహ్లాదకర వాతావరణంలో ఏకాగ్రతతో చదువుకోవాల్సి న విద్యార్థులు పాఠశాలకు ఇరువైపులా పశువుల షెడ్లు,మేకల షెడ్డు,లతో అపరిశుభ్రంగా మారింది.పశువులు మేకల షెడ్లు ఉండటంతో వాటి నుంచి దుర్గంధం వెదజల్లుతుంది. వస్తున్న దుర్వాసన వలన విద్యార్థులకు, ఉపాధ్యాయులుకు ఇబ్బందులు తప్పడం లేదు. వర్షాకాలంలో మరి ఎక్కువగా ఉంటుంది. దగ్గరికెళ్ళి చూసేంతవరకు కూడా ఇక్కడ



పాఠశాల ఉందని ఎవరికి తెలియదు. దుర్గంధం వలన ఉపాధ్యాయులు, విద్యార్థులు అనారోగ్య బారిన పడే అవకాశాలు ఉన్నాయి. ఇప్పటికైనా ఈ పాఠశాలను విశాలమైన ప్రదేశంలోకి మార్చి పాఠశాలలోని సమస్యలను తీర్చవలసిందిగా గ్రామ ప్రజలు కోరుతున్నారు.





# అంతా నా ఇష్టమే..?

- ఇష్టమైతే వస్తారు.. కష్టమైతే బడికి తాళ్ళం వెయ్యాల్సిందేనా..?
- ఇష్టారాజ్యంగ వ్యవహరిస్తున్న బడిపంతుళ్లు..?
- నిరుపేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేదెట్లా...!
- చిన్నమునగాల ప్రాథమిక పాఠశాలలో ఇష్టారీతిగా వ్యవహరిస్తున్న ఉపాధ్యాయులు..?

కొణిజర్ల ఆగస్టు 01 ప్రభాతవార్త :

మెరుగైన సమాజ నిర్మాణానికి విద్యే మూలం. కాగా అట్టి విద్యార్థులకు ఉన్నత విద్యను బోధించి, అత్యున్నత శిఖరాలకు చేర్చాలంటే ప్రధాన తొలిమెట్టు, ముఖ్య భూమిక పోషించే గురుతర బాధ్యత ఉపాధ్యాయులదే కీలకం. అందుకు చాలా వరకు ఉపాధ్యాయులు విద్యార్థులకు తమ శక్తివంచన లేకుండా విద్యను బోధించి విద్యార్థుల దిక్సూచికి మూల స్తంభాలుగా నిలవడం నేటికీ చిరస్మరణీయం.కానీ కొందరు ఉపాధ్యాయులు మాత్రం విద్యార్థులకు బోధించాలంటే యమ కష్టంగా మారినట్లు వ్యవహరించడం బాధాకరమే కాక, పాఠశాలను సమయపాలన పాటించకుండా ఇస్టారీతిగా నడపడం, అంతా నా ఇష్టమే, ఇష్టమైతే వస్తాం కష్టమైతే బడికి తాళం వేసి వెళతాం అన్నట్లు చిన్నమునగాల ప్రభుత్వ ప్రాథమిక ఎస్సి పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు వ్యవహరించడం కొసమెరుపు. వివరాల్లోకెళ్తే కొనిజర్ల మండల పరిధిలో గల చిన్నమునగాల గ్రామ హరిజనవాడలో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల రోజుటలో భాగంగా గురువారం ఉదయం 9 గంటల సమయానికే స్థానిక ఉపాధ్యాయులతో పాఠశాల తెరుచుకొని ప్రారంభం కాగా, సాయంత్రం 3:30 నిమిషాలకే విద్యార్థులను ఇంటికి




వదిలి,బడికి తాళం వేయడం గమనార్హం. కొందరు విద్యార్థుల తల్లిదండ్రులు ఇదేం దౌర్భాగ్యం అసలే చెప్పే చదువులు అంతంత మాత్రమే అయినా సమయానికి ముందే బడికి తాళం వేయడమేంటి, అంతా వారి ఇష్టారాజ్యమేనా , ఇష్టమైతేనే వస్తారా, కష్టమైతే మధ్యలోనే వెళ్తారా ఇలా అయితే నిరుపేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేది ఎట్లా అని విద్యార్థుల తల్లిదండ్రులు విమర్శిస్తూ వాపోతున్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని ప్రభుత్వం ఉపాధ్యాయులకు లక్షల్లో జీతాలు ఇస్తున్నా. పాఠాలు చెప్పడం కొందరికి కష్టమైపోయిందని , అది మరీ దళితవాడల్లో పిల్లలకు చెప్పడం మరీ కష్టంగా మారిందని విమర్శ, ఆ పాఠశాలలో 4వ తరగతి చదువుతున్న విద్యార్థులకు కూడా వారి వారి పూర్తి పేరు కూడా రాయడం రాదాని బాధను వ్యక్తపరుస్తున్నారు. ఇలా పాఠశాలకు సమయపాలన లేకుండా, గతంలో కూడా ఇలానే వస్తూ వ్యవహరించిన సందర్భాలు అనేకం ఉన్నాయని విద్యార్థులు తల్లిదండ్రులు వాపోతున్నారు. వాస్తవానికి పాఠశాల ప్రారంభ సమయం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల 15 నిమిషాల వరకు నడపవలసిన బాధ్యత ఉన్నది.కానీ అట్టి బాధ్యతను సంబంధిత ఉపాధ్యాయులు మరవడం బాధాకరం. కాగా ఇట్టి విషయమై సంబంధిత అధికారులు దృష్టి సారించి ఉపాధ్యాయులు సమయపాలన పాటించి, విద్యార్థులకు ఉన్నత విద్య బోధను అందించేలా తగిన చర్యలు తీసుకొవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు .

**- చర్యలు తప్పవు: ఎంఈఓ అబ్రహం**

ఇట్టి విషయమై సంబంధిత ఎంఈఓ అబ్రహంని వార్త ప్రతినిధి వివరణ కోరగా జరిగిన సంఘటనపై విచారణ జరిపి చర్యలు తీసుకుంటానని, ఉపాధ్యాయులు ఎవరైనా సరే వారి వారి ఉద్యోగ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించి విద్యార్థులకు ఉన్నత విద్యను అందించాలని, లేని యెడల చర్యలు తప్పవని తెలిపారు.

# తెలంగాణ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన ఫీల్డ్ అసిస్టెంట్లు





**రఘునాధపాలెం ఆగస్టు 1 ప్రభాతవార్త:**

ప్రజాపాలన ప్రజల ప్రభుత్వం లో ప్రజలతో మమేకమైన ఉ పాధి హామీ పథకంలో పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్ల జీవితాలలో ఈ ప్రభుత్వం వెలుగులు నింపుతున్నందున గౌరవ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు అనుముల రేవంత్ రెడ్డి గారికి, గౌరవఉప ముఖ్యమంత్రివర్యులు బట్టి విక్రమార్క గారికి గౌరవ పంచాయతీరాజ్ శాఖ మాత్యులు ధనసరి సీతక్క గారికి మరియు తెలంగాణ రాష్ట్ర క్యాబినెట్ మినిస్టర్లకు ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఐ ఎన్ టి సి రాష్ట్ర నాయకులు చల్ల వెంకటేశ్వర్లు రఘునాధపాలెం ఫీల్డ్ అసిస్టెంట్లు సంఘ అధ్యక్షులు బరిగల కోటేశ్వరరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం తెచ్చిన సర్కిల్ నెంబర్ 4779ను పూర్తిగా రద్దు చేయుట, ఫీల్డ్ అసిస్టెంట్లకు హెల్త్ కార్డులు మంజూరు చేయుట , విధి నిర్వహణలో చనిపోయిన ఫీల్డ్ అసిస్టెంట్లకు పది లక్షల ఎక్స్ కేసియా ఇచ్చుట, ఫీల్డ్ అసిస్టెంట్లు హాజరు నమోదు చేయుట కొరకు కొత్త సెల్ ఫోన్ లేదా ట్యాబ్లు ఇచ్చు టఫీల్డ్ అసిస్టెంట్లకు జీతాలు పెంచుట మరియు ఫిక్స్ టెన్యూర్ ఎంప్లాయ్ గా చేసి పే స్కేలు వర్తింప చేయుట వంటి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం అయ్యే విధంగా చూసిన డాక్టర్ జి సంజీవరెడ్డి ,విగిగేది జాతీయ అధ్యక్షులు మరియు ఆర్డీ చంద్రశేఖర్ ఎర్రగాన్ నాగన్న గౌడ్ ప్రత్యేకమైన కృతజ్ఞతలు వారి తెలిపారు.

# ఖిల్లా రోప్ వేతో పర్యాటక అభివృద్ధి

**- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**- కలెక్టరేట్‌లోని తన ఛాంబర్ లో ఖమ్మం ఖిల్లా రోప్ వే ప్రాజెక్టు**

**భూ నిర్వాసితులకు పట్టాలు పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్**



**ఖమ్మం, ఆగస్ట్ 01, ప్రభాతవార్త :**

ఖమ్మం ఖిల్లా కు రోప్ వే నిర్మించడంతో పర్యాటకంగా జిల్లా అభివృద్ధి చెందుతుందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో ఖమ్మం ఖిల్లా రోప్ వే ప్రాజెక్టు భూ నిర్వాసితులకు శుక్రవారం పట్టాలు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ.. ఖమ్మం ఖిల్లా కు రోప్ వే ఏర్పాటు చేయడం ద్వారా జిల్లా పర్యాటకంగా అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఖిల్లా రోప్ వే ప్రాజెక్టు వల్ల భూములు కోల్పోతున్న నిర్వాసితులకు బల్లేపల్లి వద్ద మంచి విలువైన భూమి పట్టాలను పరిహారంగా అందిస్తున్నామని అన్నారు. ఖమ్మం జిల్లా అభివృద్ధికి చేపట్టే కార్యక్రమాలకు ప్రజలు సహకరించాలని కలెక్టర్ కోరారు. ఈ సందర్భంగా ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ సైదులు, అధికారులు, తదితరులు ఉన్నారు.

# కామేపల్లి రైతు వేదికలో సాగు న్యాయ యాత్ర సదస్సు

**- రైతులు పాల్గొని అవగాహనను పెంపొందించుకోవాలి**

**- సదస్సును విజయవంతం చేయాలి**

**- కామేపల్లి ఏవో బి.తారా దేవి**



**కామేపల్లి,ఆగష్టు 1 ప్రభాతవార్త:**

భూ భారతి చట్టం రూపకర్త ఎం.సునీల్ కుమార్,తెలంగా ణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ సభ్యులు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం ఉదయం 10 గంటలకు కామే పల్లి రైతు వేదికలో నిర్వహిస్తు న్న సాగు న్యాయ యాత్ర సద స్సు లో రైతులు విరివిగా పాల్గొని విజయవంతం చేయా లని మండల వ్యవసాయ అధి కారి బి.తారా దేవి శుక్రవారం కోరారు. రైతు హక్కుల కోసం చట్టాలను రైతులకు చుట్టంగా చేయడమే లక్ష్యంగా రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు, భూభారతి చట్టం రూపకర్త ఎం.సునీల్ కుమార్, రైతు కమిషన్ సభ్యులు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి నేతృత్వంలో, లీప్ సంస్థ ఆధ్వర్యంలో సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా రైతుల సమస్యలను అడిగి తెలుసుకుని వాటికి పరిష్కార మార్గాలు తెలుపుతారని తెలిపారు. రైతులు, అధికారులు, మండల ప్రజలు పాల్గొని ఈ సదస్సును విజయవంతం చేయాలని ఆమె కోరారు. తొలుత పాత లింగాల కామేపల్లి లో క్షేత్రస్థాయిలో పంటలను వారు పరిశీలించి రైతులకు పలు సలహాలు సూచనలు కూడా చేస్తారని ఏవో తారా దేవి తెలిపారు.

# డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళు కోసం గిరిజన మహిళల నిరీక్షణలు

**- ఎమ్మెల్యేకు పలుమార్లు విజ్ఞప్తి చేసుకున్నమన్న మహిళలు**

**- పేదలకు న్యాయం చేయండి**

**అన్నపురెడ్డిపల్లి, ఆగస్టు 01(ప్రభాతవార్త):**

నివాస గృహాలు లేని నిరుపేద గిరిజనకుటుంబాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి. డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళకు లబ్ధిదారులుగా మహిళలను ఎంపిక చేసిందనే విషయం పాఠకులకు విధితమే.కాని సోంత గృహ యోగం తమకు దక్కలేదని. గిరిజన మహిళలు స్పష్టం చేశారు. అన్నపురెడ్డిపల్లి మండలం పెంట్లం గ్రామపంచాయతీ భాస్కరపురం గ్రామంలో పది డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళను ప్రభుత్వం గతంలో మంజూరు చేసింది. రెండు పడక గదులు ఇళ్ళు నిర్మాణాల్లో కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో కొంత ఆలస్యం చోటుచేసుకుందని. గిరిజనకుటుంబాల మహిళల లబ్ధిదారులకు కేటాయించినప్పటికీ. ప్రస్తుతానికి నిర్మాణాలు పూర్తియైన ఇళ్ళను తమకు ఈనాటికీ ఇవ్వలేదని వాపోయారు. అశ్వారావుపేట నియోజకవర్గం ఎమ్మెల్యే జారే ఆదినారాయణకు తమ విజ్ఞప్తిని ఎన్నో సార్లు మోరపెట్టుకున్న న్యాయం జరగలేదని. ప్రజా నాయకుడుకే పట్టింపు లేకపోతే మా గోడు ఆలకించేదెవ్వరని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాపాలనలో గిరిజన మహిళలు ఇళ్ళు సమస్యపై దృష్టి సారించి. సత్వరమే పరిష్కరించి న్యాయం చేయాలని కోరారు.






# మక్బుల్, వనం కుటుంబాలకు మాజీ ఎంపీ నామ పరామర్శ...

**ఖమ్మం ప్రభాతవార్త:**



ఖమ్మం కార్పొరేషన్ బీఆర్ఎస్ మున్సిపల్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ షేక్ మక్బుల్ మాతృమూర్తి ఇటీవల మృతి చెందిన విషయం విధితమే కాగా ఖమ్మం కార్పొరేషన్‌లోని ముస్తఫా నగర్ నందు వారి నివాసానికి బీఆర్ఎస్ పార్టీ మాజీ లోకసభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు శుక్రవారం నాడు వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. నామ వెంట బిఆర్ఎస్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కర్నాటి కృష్ణ, బిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు ఇలియాజ్, కార్యదర్శి సలీం, శేషు, కరిముల్లా, జమల్, లాలా, జబ్బర్, రియాకత్ అలీ, ఇస్మాయిల్, నెమలి కిషోర్ ఉన్నారు. అనంతరం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ (గిగేజూరి,రిగే) ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు , మన తెలంగాణ దినపత్రిక ఖమ్మం జిల్లా బ్యూరో చీఫ్ వనం వెంకటేశ్వర్లు గారి మాతృమూర్తి వనం లక్ష్మమ్మ ఇటీవల మృతిచెందిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఖమ్మం నగరంలోని బస్ డిపో రోడ్డులో ఉన్న వనం వెంకటేశ్వర్లు నివాసానికి నామ నాగేశ్వరరావు వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించారు. ముందుగా లక్ష్మమ్మ చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించారు. అనంతరం వనం కుటుంబ సభ్యులతో మాట్లాడి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్బంగా జర్నలిస్ట్ యూనియన్ నాయకులు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామనారాయణ, జాతీయ కౌన్సిల్ సభ్యులు వెంకట్రావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మాటేటి వేణుగోపాల్, మురారి, జిల్లా అధ్యక్షులు ఏనుగు వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి మైసా పాపారావు, జిల్లా ఉపాధ్యక్షులు మోహినుద్దీన్, జిల్లా సహాయ కార్యదర్శి సత్యనారాయణ, నగర అధ్యక్షులు శ్రీనివాస్, కోశాధికారి వేణు, ఎలక్ట్రానిక్ మీడియా ఉపాధ్యక్షులు కనకం సైదులు, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పురుషోత్తం, కోశాధికారి కళ్యాణ్, ఎలక్ట్రానిక్ మీడియా మహేందర్, ప్రింట్ మీడియా మేడి రమేష్, నాగేశ్వరరావు, పయనీర్ ఎలక్ట్రానిక్ బుర్రి శ్రీనివాస్, ఫోటోగ్రాఫర్ అశోక్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో బిఆర్ఎస్ నాయకులు కనకమేడల సత్యనారాయణ, మోరంపూడి ప్రసాద్ రావు, గొడ్డేటి మాధవరావు, మరికంటి రేణుబాబు, తన్నీరు రవి, వాకదాని కోటేశ్వరరావు, రేగళ్ల కృష్ణప్రసాద్, షారుక్, కంచర్ల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

**- బసవతారక లో జర్నలిస్టు హెల్త్ కార్డు పనిచేసేలా చూడాలని వినతి..**

హైదరాబాదులోని బసవతారక ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆసుపత్రిలో జర్నలిస్టు హెల్త్ కార్డులు పనిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆ హాస్పటల్ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావుకు టి యు డబ్ల్యు ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే రామనారాయణ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఏనుగు వెంకటేశ్వరరావు మైస పాపారావు, ఖమ్మం నగర కమిటీ అధ్యక్షులు చెరుకుపల్లి శ్రీనివాసరావు తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు ఈ సందర్భంగా నామా మాట్లాడుతూ జర్నలిస్టుల డిమాండ్ను బోర్డు మీటింగ్లో ప్రస్తావించి సానుకూల నిర్ణయం తీసుకునేందుకు కృషి చేస్తానన్నారు .

# ఈ నెల 20న ప్రజాభిప్రాయసేకరణ

**- మణుగూరు ఏరియా నేతాజీ స్టేడియంలో ఏర్పాట్లు**

**పరిశీలించిన జీఎం రామచందర్**

మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 01 ః

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలోని నేతాజీ సుభాష్‌చంద్రబోస్ స్టేడియం(ఓల్డ్‌స్టోర్స్)ను ఏరియా జీఎం దుర్గం రామచందర్ శుక్రవారం సందర్శించి పరిశీలించారు. ఈ నెల 20న మణుగూరుఓసీ విస్తరణపై ప్రజాభిప్రాయసేకరణ నిర్వహించనుండడంతో ఏర్పాట్ల కోసం ఏరియా అధికారులతో కలిసి స్టేడియంను పరిశీలించి అవసరమైన ఏర్పాట్లపై అధికారులతో చర్చించారు. ప్రజాభిప్రాయసేకరణకు వచ్చే ప్రజలు, అధికారులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా ఏర్పాట్లు చేయాలని



అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్వోటూ జీఎం బి.శ్రీనివాసచారి, డీజీఎం(పర్సనల్) సలగల రమేష్, ఏరియా ఇంజనీరు ఆర్.శ్రీనివాస్, డీజీఎం(సివిల్) శివప్రసాద్, డీవైఎస్ఈ(సివిల్) ప్రవీణ్, పర్యావరణ అధికారి శ్రీనివాసరావు, ఎస్ఈ శోభన్, ఐటీ మేనేజర్ సురేష్, సెక్యూరిటీ ఆఫీసర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మణుగూరులో పర్యటించిన ట్రైనీ కలెక్టర్ సౌరబ్‌శర్మ

మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 01 ః





మణుగూరు మండలంలో ట్రైనీ కలెక్టర్ సౌరబ్‌శర్మ శుక్రవారం పర్యటించారు. ఈ ఫీల్డ్ పర్యటనలో భాగంగా ఆయన ముత్యాలమ్మనగర్, గుట్టమల్లారం, కట్టుమల్లారం, తిర్లాపురం గ్రామపంచాయతీల్లో ప్లాంటేషన్లను, పౌల్ట్రీ ఫాం, అంగన్వాడీల్లో మరుగుదొడ్ల సౌకర్యాలు, పశువులషెడ్లు, ఓటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్, హెల్త్‌సబ్‌సెంటర్లను, కమ్యూనిటీ సోప్‌పిట్‌లను, అంగన్వాడీ రికార్డులు, రిజిస్టర్లు, ఫోటో డాక్యుమెంటేషన్లను పరిశీలించారు. అనంతరం మండల అధికారులు, పంచాయతీ సెక్రెటరీలు, స్పెషల్‌ఆఫీసర్లు, ఎన్ఆర్ఈజీఎస్ కూలీలు, స్వయం సహాయబృందాల సభ్యులు, స్కూల్స్, అంగన్వాడీ కేంద్రాల సిబ్బందితో ప్రత్యేకంగా మాట్లాడి అవసరమైన అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు ఎంపీడీవో టి.శ్రీనివాసరావు, తహశీల్దార్ అద్దంకి నరేష్, ఎంపీవో వెంకటేశ్వర్లు, ఎంఈవో స్వర్ణజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

**- బీటీపీఎస్ సందర్శన**

మణుగూరు మండలంలో భద్రాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రం(బీటీపీఎస్)ను ట్రైనీ కలెక్టర్ సౌరబ్‌శర్మ శుక్రవారం సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ట్రైనీ కలెక్టర్‌కు బీటీపీఎస్ సీఈ బిచ్చన్న, ఎస్ఈ రాంప్రసాద్‌లు స్వాగతం పలికి పూలమొక్కను అందజేశారు. ఈ కార్యక్రమంలో మణుగూరు తహశీల్దార్ నరేష్, ఎంపీడీవో టి.శ్రీనివాసరావు, ఎంపీవో వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి విపత్తులపై అవగాహన ఉండాలి

**- తహసిల్దార్ గొంది గోపాల కృష్ణ**

పినపాక, ప్రభాతవార్త, ఆగస్టు 1:

వర్షాకాలం నేపథ్యంలో గోదావరి,వాగుల పరిసరాలలో ఎదురయ్యే ప్రకృతి విపత్తులపై స్థానిక ప్రజలు అవగాహన కలిగి ఉండాలని మండల తహసిల్దార్ గొంది గోపాల కృష్ణ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన ఎన్డీఆర్ఎఫ్ బృందం సభ్యులతో కలిసి టి కొత్తగూడెం గ్రామంలో శుక్రవారం స్థానిక ప్రజలకు అవగాహన కల్పించారు.వర్షాలు భారీగా కురిసి వరదలు సంభవించిన సమయంలో తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తల గురించి తెలియజేశారు.వరదల నుంచి బయటపడే విధానాన్ని ప్రయోగా త్మకంగా



వివరించారు. అదేవిధంగా అగ్నిప్రమాదాలు సంభవించిన సమయంలో సైతం ఎలాంటి జాగ్రత్తలు పాటించాలో తెలిపారు. కార్యక్రమంలో ఆర్ ఐ రమేష్,రెవెన్యూ సిబ్బంది,ఎన్డీఆర్ఎఫ్ బృందం సభ్యులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**- సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్**

కరకగూడెం, ప్రభాతవార్త:





మండలంలోని తాటిగూడెం, చొప్పాలా గ్రామపంచాయతీలలో పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వ ప్రతి పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు అండగా ఉంటూ మంజూరు చేసి నిర్మిస్తున్నటువంటి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి పేదవాడి సొంత ఇంటి కలను నెరవేర్చింది కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం అన్నారు.ఇందిరమ్మ రాజ్యంలో, సోనియమ్మ దీవెనలతో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఇక్కడ పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ప్రతి పేద బడుగు బలహీన వర్గాల ప్రజల కలలు నెరవేరుతున్నాయని అన్నారు. లబ్ధిదారులు ఆలస్యం చేయకుండా ఇంటి నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, మహిళలు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో ఎమ్మెల్యే పాయం పర్యటన

పినపాక, ప్రభాతవార్త, ఆగస్టు 1:

నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు నేడు మండలంలో పర్యటించనున్నారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రామనాథం తెలిపారు.పర్యటన లో భాగంగా శనివారం మధ్యాహ్నం 2 గంటలకు మండల పరిధిలోని ఇ బయ్యారం క్రాస్ రోడ్ లో గల జీవిఆర్ ఫంక్షన్ హాల్ లో నూతన రేషన్ కార్డులను లబ్దిదారులకు అందజేయడం జరుగుతుందని, అనంతరం సిఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేస్తారని తెలియజేశారు. కార్యక్రమానికి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హాజరయ్యి విజయవంతం చేయాలని ఆయన కోరారు.




# మణుగూరు-ఏటూరునాగారం రోడ్డుకు మరమ్మత్తులు

మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 01 ః



మణుగూరు మండలంలోని మణుగూరు-ఏటూరునాగారం ప్రధానరహదారిపై ఇటీవల కురిసిన వర్షాలకు బీటీరోడ్డు పూర్తిగా దెబ్బతిని పెద్దపెద్ద గుంతలు ఏర్పడి ప్రమాదకరంగా మారడంతో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు చొరవతో ఆర్అండ్‌బీ అధికారులు శుక్రవారం రోడ్డు మరమ్మత్తులు ప్రారంభించారు. ఈ పనులను మండల కాంగ్రెస్‌పార్టీ నాయకులు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మణుగూరు-ఏటూరునాగారం ప్రధానరహదారి పూర్తిగా దెబ్బతినడంతోపాటు గుంతలు ఏర్పడడంతో ప్రయాణానికి ఇబ్బందిగా మారడంతో ఎమ్మెల్యే పాయం ఆర్అండ్‌బీ అధికారులతో మాట్లాడి వెంటనే మరమ్మత్తులు చేయాలని సూచించారని తక్షణమే అధికారులు మరమ్మత్తులు చేపట్టారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్, శివసైదులు, తరుణ్‌రెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, తూపుడి శ్రీను, రహీంపాషా, రామకృష్ణ, గోవింద్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 5న జిల్లా కేంద్రాల్లో జరిగే ధర్నాలను జయప్రదం చేయాలి

**- మణుగూరు మండల యూటీఎఫ్ అధ్యక్ష, కార్యదర్శులు**



మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 01 ః ఈ నెల 5న జిల్లా కేంద్రాల్లో యూఎస్‌పీసీ ఆధ్వర్యంలో జరగనున్న ధర్నాలను జయప్రదం చేయాలని మణుగూరు మండల యూటీఎఫ్ అధ్యక్ష, కార్యదర్శులు బి.ఐలయ్య, ఎస్కే మీరాహుస్సేన్‌లు కోరారు. శుక్రవారం మణుగూరులో జరిగిన యూటీఎఫ్ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. ఈ నెల 5న జరిగే ధర్నాల్లో టీచర్లు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలన్నారు. తొలుత ప్రచార కరపత్రాలను విడుదల చేశారు. ఈ సమావేశంలో తోట విజయలక్ష్మి, పూనెం నాగేశ్వరరావు, నర్సింగరావు, ఇందిరా తదితరులు పాల్గొన్నారు.

# టీబీ ముక్త్ భారత్ అభియాన్ క్యాంప్

మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 01 ః



మణుగూరు టీయా పరిధిలోని పైలెట్‌కాలనీ గ్రామంలో శుక్రవారం టీబీ ముక్త్ భారత్ అభియాన్ క్యాంప్ నిర్వహించారు. ఈ క్యాంపులో 48మందికి ఎక్స్ రేలు తీసి వైద్యపరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ వెంకటేశ్వర్లు, రాంప్రసాద్, కుమారి, ప్రేమ్, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# 150 మునగ మొక్కలు నాటిన వైద్య సిబ్బంది

**- ఏరియా ఆసుపత్రిలో వనమహోత్సవంలో ఎమ్మెల్యే**

ఇల్లందుటౌన్, ఆగస్ట్ 1, ప్రభాతవార్త:





మునగ చెట్టుకున్న విశిష్టత, ఆరోగ్యానికి సంబంధించిన ఉపయోగాలు, ఔషధ గుణాలు గురించి జిల్లా కలెక్టర్ స్ఫూర్తి తో ఇల్లందు ఏరియా ఆసుపత్రిలో శుక్రవారం వైద్య సిబ్బంది 150 మునగ మొక్కలు నాటారు. మునగతో పాటు ఆసుపత్రిలో ఖాళీ ప్రదేశంలో ఉసరి, దానిమ్మ, నిమ్మ మొక్కలను సైతం నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోరం కనకయ్య, డీసీహెచ్ఎస్ డాక్టర్. రవిబాబు లు మాట్లాడుతూ మునగలో ఎన్నో మంచి ఔషధ గుణాలు ఉన్నాయని, రోగనిరోధక శక్తిని పెంచుతుందన్నారు. గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుందని, రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తుందని, ఎముకల ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుందని తెలిపారు. బరువు తగ్గడానికి సహాయపడుతుందని, చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుందని, జుట్టు పెరుగుదలకు దోహదపడుతుందని పేర్కొన్నారు. అనంతరం అదనపు ఆపరేషన్ థియేటర్ ను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు వైద్యశాల సూపరిండెంట్ డాక్టర్. హర్షవర్ధన్, ఆర్ఎంఓ డాక్టర్. రామ్ నివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జానీ, వైద్య సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# 62తో ఇల్లందు బొగ్గు ఉత్పత్తిలో వెనకంజ

ఇల్లందు అర్బన్ ఆగస్టు 1, ప్రభాతవార్త :



ఎన్నడు లేని విధంగా ఇల్లందు ఏరియాకు నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యసాధనలో చాలా వెనుకబడింది. జులై 2025 ఏరియా బొగ్గు ఉత్పత్తి లక్ష్యం 2.13 లక్షల టన్నుల కాగా కేవలం 1.33 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తితో వెనకంజలో ఉన్నట్లు శుక్రవారం జీఎం కార్యాలయం నుండి జీఎం కృష్ణయ్య విడుదల చేసిన రక్తంలో పేర్కొన్నారు ఉత్పత్తి అయిన ఈ బొగ్గును 0.11 లక్షల టన్నుల బొగ్గును రైల్వే మార్గం ద్వారా, 0.58 లక్షల టన్నులు రోడ్డు మార్గం ద్వారా, ఆర్.సి.హెచ్.పి ద్వారా 0.42, ఇల్లందు ఏరియా లో మొత్తం 1.10 లక్షల టన్నుల బొగ్గు బట్వాడా చేయడం జరిగింది. జూలై నెలలో 3 రేకుల ద్వారా బొగ్గు రవాణా చేసామని తెలిపారు. అదేవిధంగా ఇల్లందు ఏరియాకు కేటాయించిన వార్షిక బొగ్గు లక్ష్యం 10.48 లక్షల టన్నులకు గాను 8.85 లక్షల టన్నులు బొగ్గు ఉత్పత్తి చేసి 84 ఉన్నాము. రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తికి కృషి చేసిన సంబంధిత అధికారులు, సూపర్వైజర్స్, యూనియన్ నాయకులకు, ఉద్యోగులకు జి.యం ప్రత్యేకం అభినందనలు తెలిపారు.

# ఎస్సీ వర్గీకరణ తీర్పుకు వ్యతిరేకంగా మాలల నిరసన

ఇల్లందు, అర్బన్, ఆగస్టు 1, ప్రభాతవార్త :



ఎస్సీ వర్గీకరణ చేస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుని మాలలు మాల మహానాడు సంఘం వ్యతిరేకిస్తుందని ఎందుకు నిరసనగా నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేస్తున్నట్లు వేమూరి సాల్మన్ రాజ్ తెలిపారు. జాతీయ కమిటీ పిలుపుమేరకు శుక్రవారం మాల సంఘ నాయకులు మాలలు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేసి కొత్త బస్టాండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ పిలుపు మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జాతీయ మాల మహానాడు అధ్యక్షులు తోటమల్ల రమణమూర్తి ఆదేశానుసారంగా వర్గీకరణ విద్రోహ దినం కార్యక్రమంలో భాగంగా నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమం చేపట్టి, అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ అనేది రాజ్యాంగ విరుద్ధమని పార్లమెంట్లో ఆమోదించాల్సిన వర్గీకరణ బిల్లును, గౌరవ సుప్రీంకోర్టు ద్వారా ఇచ్చిన నటువంటి తీర్పుని మాలలు పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని ఏకపక్ష రోస్టర్ విధానంలో మాలలకు తీరని అన్యాయం జరుగుతుందని, వెంటనే రోస్టర్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ మాలమహానాడు ఉపాధ్యక్షులు మలిపెద్ది కమలాకర్ సెక్రెటరీ అబ్బూరి సునీల్ కుమార్, జాయింట్ సెక్రెటరీ చనుమల రామకృష్ణ, కమిటీ సభ్యులు మారెల్లి శ్యాం కుమార్, పదముత్తం సంతోష్, వీరభద్ర, ప్రవీణ్, మేడిపల్లి బాబురావు, దైద శంకర్, బియ్యాని ప్రభుదాస్, జాగేటి ఇమ్మానియేల్, మైపా బాలరాజు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో ఆపరేషన్ ముస్కాన్-9వ విడుతలో 54 మంది బాల కార్మికులకు విముక్తి

**- జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**

కొత్తగూడెం క్రైమ్ ఆగస్టు 1 ప్రభాతవార్త:



బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడంలో భాగంగా కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆపరేషన్ ముస్కాన్ శ్రీ। విడుతలో జిల్లా వ్యాప్తంగా 54 మంది బాలలను గుర్తించి వారి తల్లిదండ్రుల వద్దకు చేర్చడానికి జిల్లా వ్యాప్తంగా ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాన్ని అన్ని శాఖల సమన్వయంతో విజయవంతంగా నిర్వహించడం జరిగిందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఈ రోజు ఒక ప్రకటనను విడుదల చేశారు.ఆపరేషన్ ముస్కాన్ శ్రీ। విజయవంతం కోసం జిల్లాలో 05 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు.ఇందులో భాగంగా జూలై 1 నుండి 31 వరకు నెల రోజుల పాటు ఆపరేషన్ ముస్కాన్ శ్రీ। కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా నిర్వహించడం జరిగింది.ఇందులో 54 మంది బాలకార్మికులను గుర్తించడమైనదని తెలిపారు.ఇందులో 44 మంది మగ పిల్లలు,10 మంది బాలికలు ఉన్నారని తెలిపారు.ఈ 53 మందిని వారి తల్లిదండ్రులకు, ఒకరిని హోమ్ కి అప్పగించడం జరిగిందని తెలిపారు.జిల్లా వ్యాప్తంగా చిన్న పిల్లలను పనిలో పెట్టుకున్న 39 మంది వ్యక్తులపై కేసులు నమోదు చేయడం జరిగిందని,13 మందికి నోటీసులు ఇవ్వడం జరిగిందని తెలిపారు.బాలల హక్కులను కాపాడాల్సిన బాధ్యత మనందరిపైన ఉన్నదని, బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా కృషి చేయాలని కోరారు.అలాగే ఎవరైనా బాలలను పనిలో పెట్టుకున్నట్లు తెలిస్తే వెంటనే డయల్ 100/112 కి ఫోన్ చేసి పోలీసు వారికి సమాచారం అందించాలని తెలిపారు.ఆపరేషన్ ముస్కాన్ శ్రీ। లో భాగంగా బాలకార్మికులను వారి తల్లిదండ్రులకు అప్పగించిన ప్రత్యేక బృందాల సభ్యులను ఈ సందర్భంగా ఎస్పీ గారు అభినందించారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

# గిరిజన రైతులపై సింగరేణి అధికారుల జులుం

**- అధికారులపై చర్యలు తీసుకోవాలని అఖిలపక్ష**

ఇల్లందుటౌన్, ఆగస్ట్ 1, ప్రభాతవార్త:



మండలంలోని పూసపల్లి సమీపంలో తాత ముత్తాతల నుండి సాగు చేసుకుంటున్న భూమిని సింగరేణి అధికారులు తమ భూమి అంటూ గిరిజన రైతులను దౌర్జన్యంగా వారి వాహనాల్లో దొంగల్లాగా లాక్కెళ్ళటం పట్ల అఖిలపక్ష నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం 21 ఫిట్ ఏరియాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అఖిల పక్ష నాయకులు ఎస్ఏ నభి, మాజీ ఎంపీటీసీ పూనెం సురేందర్, వడ్ల శ్రీను, భాస్కర్, తాండ్ర లక్ష్మీనారాయణ, క్లింట్ రొచ్, రాజు, ఎట్టి హరికృష్ణ లు మాట్లాడుతూ ఓసి పేరిట 21 ఏరియా ప్రాంతాన్ని స్మశాన వాటిక మార్చేందుకు సింగరేణి యాజమాన్యం పెద్ద ఎత్తున చర్యలు చేపట్టిందని ఆరోపించారు. దశాబ్దాలుగా ఈ ప్రాంతాల్లో నివాసముంటున్న తమను ఖాళీ చేయించేందుకు కుట్ర పొందడంతో పాటు ఎలాంటి సదుపాయాలు కల్పించకుండా ఇక్కడి నుండి తరలించేందుకు సింగరేణి యాజమాన్యం ప్రయత్నిస్తుందని విమర్శించారు. రెండు రోజుల క్రితం ఈ ప్రాంత గిరిజన రైతులు పొలంలో వ్యవసాయ పనులు చేస్తున్న క్రమంలో సింగరేణి అధికారులు వారి వాహనంలో వచ్చి ఆ రైతులను దౌర్జన్యంగా వాహనం లెక్కించుకొని వారి కార్యాలయానికి తీసుకువెళ్లి అక్కడి నుండి తహసిల్దార్ కార్యాలయానికి తరలించారని తెలిపారు. ఓసి కోసం సేకరించిన భూమిలో ఏడుగురు రైతులకు నోటీసులు ఇచ్చారని, ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా శంకర్ ను దౌర్జన్యంగా సింగరేణి అధికారులు అదుపులోకి తీసుకొని ఇబ్బందులకు గురి చేస్తూ బెదిరింపులకు పాల్పడుతూ కులం పేరుతో దూషించారని ఆరోపించారు. వాస్తవానికి వీరందరి దగ్గర రెవెన్యూ అధికారులు ఇచ్చినటువంటి పట్టాదారు పాస్ పుస్తకాలు ఉన్నాయని వీటికి రైతుబంధు సైతం వస్తుందని అయినప్పటికీ సింగరేణి అధికారులు ఈ భూమి తమదంటూ దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని తక్షణమే, రెవెన్యూ అధికారులు జోక్యం చేసుకొని మాకు న్యాయం చేయడంతో పాటు సింగరేణి అధికారులపై పోలీసులు వేధింపులు అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బాధిత రైతు కుటుంబ సభ్యులతో పాటు ఓసి ప్రభావిత ప్రాంత ప్రజలు, అఖిలపక్ష నాయకులు పాల్గొన్నారు.

# ఇంటి పరిసరాలలో వర్షపు నీటిని నిల్వ ఉంచవద్దు

ఇల్లందుటౌన్, ఆగస్టు 1, ప్రభాతవార్త:

ఇంటి పరిసరాలలో వర్షపు నీటిని నిల్వ ఉంచవద్దని మున్సిపల్ కమిషనర్ చింత శ్రీకాంత్ సూచించారు. వందరోజుల ప్రణాళిక, ఫ్రైడే డ్రై డే కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మున్సిపల్ పరిధిలోని 19వ వార్డు దాసరిగడ్డ ఏరియాలో దోమల నివారణకు స్ప్రేయింగ్ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఇంటి చుట్టూ వర్షపు నీరు నిల్వ ఉండడం వల్ల దోమల సంచారం పెరిగి జ్వరాలు వచ్చే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ లాల్య, జవాన్ ప్రకాష్, మహిళా సంఘాల సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.



## మొక్కల సంరక్షణ అందరి బాధ్యత: ఎమ్మెల్యే జారె

దమ్మపేట, ఆగస్టు 1 ప్రభాతవార్త:





పచ్చని మొక్కల సంరక్షన అందరి బాధ్యత అని అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని గండుగులపల్లిలో ప్రొహిబిషన్ ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వనమహోత్సవంలో ఎమ్మెల్యే జారె పాల్గొని అధికారులు, కాంగ్రెస్ నాయకులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారె మాట్లాడుతూ ప్రతి ఇంటి ముందు ఒక మొక్క నాటి సంరక్షించి పెద్ద చెట్టుగా పెంచితే పచ్చదనం పెరుగుతుందన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటడం ప్రతి పౌరుడి బాధ్యతగా భావించాలన్నారు. భవిష్యత్ తరాలకు శుభ్రమైన వాతావరణం అందించాలని, వాతావరణ మార్పులు ఎదుర్కొనాలంటే ప్రకృతిని సంరక్షించాల్సి న అవసరం మనందరి మీద ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ, అటవీ శాఖ, వివిధ శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు కాంగ్రెస్ శ్రేణులతో ఎమ్మెల్యే సమావేశం

**- రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలపై సమీక్ష**

దమ్మపేట, ఆగస్టు 1 ప్రభాతవార్త:



రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ కాంగ్రెస్ శ్రేణులతో నేడు అనగా శనివారం ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించనున్నారు. మండలంలోని గండుగులపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఉదయం 10గంటలకు జరిగే ఈ సమావేశానికి నియోజకవర్గ, మండల, గ్రామ స్థాయి సోషల్ మీడియా ఇంచార్జిలతో, మండలాల అధ్యక్షులు, యూత్ అధ్యక్షులు, మహిళ అధ్యక్షులతో స్థానిక సమరంపై చర్చించి దిశా నిర్దేశం చేయనున్నారని కావున సంబంధిత బాధ్యులు తప్పకుండా హాజరు కావాలని కోరారు.

## డ్రైనేజ్‌లోనే చేపల వ్యర్థాలు

దమ్మపేట రూరల్ ఆగస్టు 1 ప్రభాతవార్త :



వారాంతపు రోజులలో మాంసము,చేపల వ్యాపారాలు నిర్వహించి వాటి వ్యర్థాలను బస్టాండ్ ఎదురుగా ప్రధాన రహదారికి ఆనుకొని ఉన్న డ్రైనేజీలో వేస్తున్నారు. మేక చర్మాన్ని గాయత్రి గుడి సమీపంలో వేయగా, చేపల అమ్మకాలను ప్రధాన రహదారిపై నిర్వహించడమే కాకుండా వ్యర్థాలను దూరంగా పడవేయకుండా యజమానులు తమ పని ముగిసిన వెంటనే వాడి వ్యర్థాలను డ్రైనేజీలో పడవేస్తున్నారు. డ్రైనేజీలో వ్యర్థాలు పడవేయడంతో చుట్టుపక్కల వ్యాపార నిర్వహించేవారు దుర్వాసనను భరించలేక ఇబ్బందులకు గురవుతున్నారు.డ్రైనేజీ లో ఇటువంటి వ్యర్థాలు వేయడం వలన దోమల పెరిగి విష జ్వరాలు వచ్చే అవకాశాలు ఉన్నాయి. పంచాయతీ వారు స్పందించి మాంసము, చేపల, మార్కెట్లను రోడ్డుపై కాకుండా దూరంగా ఏర్పాటు చేయాలని వ్యర్థాలను డ్రైనేజీలో వేసే వారిపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.



**- చర్యలు చేపడతాము...**

ప్రధాన రహదారిపై వ్యాపారాలు నిర్వహిస్తూ వాటి వ్యర్థాలను డ్రైనేజీలో వేసి ప్రజలను ఇబ్బందులు గురిచేస్తున్న వారిపై ఫిర్యాదులు అందాయి వారిని గతంలోనే హెచ్చరించాము. చర్యలు తీసుకుంటామని వారికి భారీగా జరిమానా విధిస్తామన్నారు. అలాగే మాంసము ,చేపల అమ్మకాలను రోడ్లపై తొలగిస్తామని పంచాయతీ కార్యదర్శి సంజీవరెడ్డి తెలిపారు.

## ఆటో కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలి

**- ఆటో యూనియన్ అధ్యక్షుడు రమేష్**

దమ్మపేట రూరల్ ఆగస్టు 1 ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆటో కార్మికులను ఆదుకోవాలని ఆటో వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు సుంకు రమేష్ అన్నారు. గురువారం ఆటో కార్మికుల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం వల్ల ఆటో కార్మికులు జీవన ఉపాధి కోల్పోయారని తక్షణమే ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఆటో కార్మికులకు సంవత్సరానికి రూ : 12 వేల ఇస్తానని ఇచ్చిన హామీని వెంటనే ప్రభుత్వం అమలు చేయాలన్నారు. ఆటో కార్మికులకు అన్ని సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని కోరారు. కార్యక్రమంలో గట్ల కుమారస్వామి, రామకృష్ణ, హరి, మోలాలి, మండల పరిధిలోని ఆటో కార్మికులు పాల్గొన్నారు.

## మంత్రి తుమ్మల వ్యవసాయ క్షేత్రాన్ని పరిశీలించిన ఆర్టీఐ కమిషనర్

దమ్మపేట రూరల్ ఆగస్టు 1 ప్రభాతవార్త :



ఆర్టిఐ ప్రధాన కమిషనర్ అయోధ్య రెడ్డి దమ్మపేట మండలం గంగులపల్లిలోని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పామాయిల్ తోటను శుక్రవారం పరిశీలించారు.అంతర్ పంటలు వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా అయోధ్య రెడ్డి మాట్లాడుతూ వ్యవసాయం పై తనకు మక్కువ ఉందని రాష్ట్రంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ను మనమందరం ఆదర్శంగా తీసుకోవాలన్నారు.ముందుగా ఆయనకు దమ్మపేట తహసిల్దార్ భగవాన్ రెడ్డి ఆయనకి పూల మొక్కను అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు యర్ర వసంతరావు, కాసాని నాగప్రసాద్,అచ్యుతరావు, మంగేశ్వరరావు,తదితరులు పాల్గొన్నారు.

## స్వల్పంగా పెరిగిన టన్ను పామాయిల్ గెలల ధర

**అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 1 ప్రభాతవార్త:** జూలై నెలకు గాను టన్ను పామాయిల్ గెలల ధర స్వల్పంగా పెరిగింది. తెలంగాణ రాష్ట్ర ఆయిల్‌ఫెడ్ అధికారులు జూలై నెలకు గాను టన్ను పామాయిల్ ధర రూ.18,052లు నిర్ణయిస్తూ శుక్రవారం ధరను ప్రకటించారు. గత నెలలో టన్ను ఒక్కంటికి పామాయిల్ ధర రూ.17,463లు ఉండగా ప్రస్తుతం రూ.589లు పెరిగి రూ.18,052లుగా నిర్ణయించారు.

# అశ్వారావుపేట వార్త

## ఎఐయుకెస్ ఆధ్వర్యంలో ధర్నా

**- యూరియా, డిఏపి కొరత లేకుండా చూడాలని వినతి**

అశ్వారావుపేట టౌన్, ఆగస్టు 1 ప్రభాతవార్త:




ఖరీఫ్ సీజన్‌లో యూరియా, డిఏపి కొరత లేకుండా చూడాలని కోరుతూ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా అశ్వారావుపేటలో తహశీల్దార్, వ్యవసాయ శాఖ కార్యాలయాల ముందు ఎఐయుకెస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి వినతిపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా పాల్వంచ డివిజన్ కార్యదర్శి గోకినెపల్లి ప్రభాకర్, మండల కార్యదర్శి గొంది లక్ష్మణ్ లు మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ ప్రారంభమైన నుంచి తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రివర్యులు, ఇతరా మంత్రులు అధికారులు యూరియా, డిఏపి ఎలాంటి కొరత లేదని అవసరమున్నంత రైతులకు సరఫరా చేస్తామని ప్రకటన మీద ప్రకటన చేస్తున్నారని కాని వాస్తవానిక దీనికి భిన్నంగా ఉందన్నారు. సహకార సంఘాల, డిసిఏ కేంద్రాల వద్ద పాసుబుక్కులు చేత పట్టుకొని రైతులు తెల్లవారుజామునే లైన్ కడుతున్నారని, కిలోమీటర్ల దూరంలో గంటల తరబడి లైన్లో ఉన్నా, తీరా అధికారి వద్దకు వెళ్లగానే ఎకరానికి ఒక బస్తా లేదా రెండు బస్తాలు ఇస్తున్నారని దీంతో రైతులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం ఎకరాకి నాలుగు బస్తాలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. మరో వైపు డబుల్ ఇంజన్ సర్కార్ కాదు కాబట్టి కేంద్ర ప్రభుత్వం మన రాష్ట్రానికి ఇవ్వవలసిన యూరియా కోట ఇవ్వడానికి అనేక ఇబ్బందులు గురిచేస్తుందని, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయానా నడ్డా వద్దకు వెళ్లి విజ్ఞప్తి చేసిన ప్రయోజనం లేదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం మనకు రావాల్సి న యూరియా కోట సాధించడానికి తెలంగాణ రాష్ట్రంలో రైతు సంఘాలు కలిసి ఐక్య ఆందోళన చేయాల్సి న అవసరం ఉందని వారు విజ్ఞప్తి చేశారు. అలాగే అరకొర అయినా రుణమాఫీలు వెంటనే రైతులకు ఇవ్వాలని రైతు భరోసా అందని రైతులకు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వాసం బుచ్చిరాజు, బాడిస లక్ష్మణ్, కంగాల వెంకటేష్, కంగాల కన్నయ్య, పండ ముత్యాలు, రాజులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కమీషనర్‌ను

**- మర్యాదపూర్వకంగా కలిసిన సిపిఐ నాయకులు**

అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 1 ప్రభాతవార్త:

అశ్వారావుపేట మున్సిపాలిటీ కమీషనర్ నాగరాజును సిపిఐ నాయకులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి కమీషనర్‌ను శాలువాతో సత్కరించారు. ఈ క్రమంలో నూతన కమిషనర్ తో ప్రస్తుత అశ్వారావుపేట మున్సిపాలిటీ స్థితిగతులను వివరించడం జరిగింది. అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలో అవసరమైన సదుపాయాల కల్పన గురించి వారికి వివరించారు. అన్ని వర్గాల వారికి న్యాయం జరిగేలా సమతుల్యంగా పనిచేయాలని కోరుతూ నూతన కమిషనర్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ అశ్వారావుపేట నియోజకవర్గ కార్యదర్శి సయ్యద్ సలీం, సిపిఐ జిల్లా నాయకులు గన్నిన రామకృష్ణ, అశ్వారావుపేట పట్టణ కార్యదర్శి నూకవరపు విజయకాంత్, సిపిఐ నాయకులు సయ్యద్ రజ్వీ, మహిళా సంఘం నాయకులు చీపుర్ల సత్యవతి, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు సూర్య కుమారి, రసూల్ తదితరులు పాల్గొన్నారు.



## పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం పదిలం: డాక్టర్ రాధాకృష్ణ




**కొణిజర్ల ఆగస్టు 01 ప్రభాతవార్త :**

ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించుకోవాలంటే ప్రతివక్కరూ అవగాహన, బాధ్యతతో పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకొని ఆరోగ్యాన్ని పదిలంగా ఉంచుకోవాలని స్థానిక పెద్దగోపతి ప్రాథమిక వైద్యాశాల వైద్యులు రాధాకృష్ణ అన్నారు. శుక్రవారం మండల పరిధిలో చిన్నమునగాల గ్రామంలో ఫ్రైడే డ్రైడే కార్యక్రమంలో భాగంగా రావేళ్ళనాగర్ కాలనీలో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసి, ఇంటింటికి ఫీవర్ సర్వే చేసి, నలభై మందికి పరీక్షలు చేసి అనంతరం కొందరికి మందులు, ఇతర వ్యాధి లక్షణాలు ఉన్నవారికి రక్త నమూనాలు సేకరించి టెస్టుకి పంపడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా వైద్యులు రాధాకృష్ణ మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని,ప్రతిఒక్కరూ కనీస అవగాహనతో విధిగా పరిశుభ్రతా నియమాలు పాటించాలని కోరినారు. ప్రస్తుతం వర్షాకాలం ప్రభావంతో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, మీమీ నివాస పరిసరాలలో పాడైన, వాడి పడేసిన వస్తువులు అనగా రిఫ్రిజిరేటర్, గాబులు, కాళీ డబ్బాలు, కొబ్బరి బొండాలు తదితర వాటిల్లో నీరు నిలబడి దోమలతో పాటు, తదితర కీటకాలు వృద్ధి చెంది, మనుషులపై స్వైరవిహారం చేస్తే, మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్, తదితర రోగాలు ప్రబలి ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉందని తెలిపారు. కావున అటువంటి వాడి పడేసిన వస్తువుల్ని కాల్చడం లేదా నీళ్లు నిల్వ ఉండకుండా అవగాహనతో తగు జాగ్రత్తలు పాటించి వ్యాధుల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకొని మెరుగైన ఆరోగ్యాన్ని పదిలం చేసుకొని, ఆరోగ్యవంతమైన సమాజనిర్మాణంలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించినారు. ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామ పంచాయతీ సెక్రటరీ చిట్టెమ్మ, పిహెచ్ఎన్ జమున, హెచ్ఈఓ నాగేశ్వరరావు, ఏఎన్ఎం రమాదేవి, ఎంఎల్‌హెచ్‌పి భవాని, ఆశా వర్కర్లు పాపగంటి కస్తూరి, బంక రాంబాయి,రోగులు, తదితరులు ఉన్నారు.

## నానో యూరియా డిఏపి వాడకంతో పర్యావరణానికి మేలు

### - క్షేత్రస్థాయిలో రైతులకు అవగాహన కల్పించిన ఏఈఓ బానోత్ జగదీశ్వర్



**కామేపల్లి, ఆగస్టు 1 ప్రభాతవార్త:**

నానో యూరియా వాడ కంతో రైతులకు,పంటకు,నేల కు పర్యావరణానికి ఎంతో మేలని వ్యవసాయ విస్తరణ అధికారి బానోత్ జగదీశ్వర్ అన్నారు.కామేపల్లి మండలం నెమలిపురి గ్రామంలో క్షేత్రస్థా యిలో శుక్రవారం రైతులకు జగదీశ్వర్ అవగాహన కల్పించారు.500 ఎంఎల్ నానో యూరియా బాటిల్ ఒక బస్తా యూరియాకు సమానం అని, దీని వాడకం వల్ల మొక్కల పోషక వినియోగ సామర్థం అధికంగా ఉండి పర్యావర ణానికి ఎటువంటి హాని కలగదని ఇన్ని లాభాలు ఉన్న నానో యూరియా వినియోగం చి కాలానుగుణంగా వస్తున్న వ్యవసాయ పరిశోధన ఫలితా లను రైతులు పొందాలని వివరించారు.ఈ కార్యక్రమంలో రైతులు సపావట్ రాము, సపా వట్ రవి, గుగులోతు వీరన్న, భూక్య రాములు, గుగులోత్ నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## జేఎస్టీయూహెచ్ బంజారా విద్యార్థి సంఘం విశ్వవిద్యాలయ కన్వీనర్‌గా ధారావత్ సింహాద్రి నాయక్ నియామకం



**కామేపల్లి, ఆగస్టు 1 ప్రభాతవార్త:**

జేఎస్టీయూహెచ్ బంజారా విద్యార్థి సంఘం విశ్వవిద్యాలయ కన్వీనర్ గా ఖమ్మం జిల్లా కామేపల్లి మండలం గరిడేపల్లి గ్రామానికి చెందిన విద్యార్థి నాయకుడు ధారావత్ సింహాద్రి నాయక్ నియమితులయ్యారు.బంజారా విద్యార్థి సంఘం రాష్ట్ర చైర్మన్ ధారావత్ నరేందర్ నాయక్,వ్యవస్థాపక అధ్యక్షులు భూక్య రాజ్ కుమార్ నాయక్ అధ్యక్షతన శుక్రవారం నిర్వహించిన సమావేశంలో బంజారా విద్యార్థుల అందరి ఆమోదం తో యూనివర్సిటీ కమిటీ నీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బంజారా విద్యార్థి సంఘం గత 15 ఏళ్లుగా విశ్వవిద్యాలయం లో విద్యార్థుల ఎన్నో సమస్య ల పై పోరాటం చేసి విజయం సాధించింది.బంజారా విద్యార్థి సంఘం లో క్రియాశీలకంగా పనిచేసిన విశ్వవిద్యాలయ విద్యార్థి నాయకులు బీటెక్ తృతీయ సంవత్సరం చదు వుతున్న ధారావత్ సింహాద్రి నాయక్ ని బంజారా సంఘం విశ్వవిద్యాలయ కన్వీనర్ గా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.విశ్వవిద్యాలయం లో చదువుతున్న విద్యార్థుల సమ స్యల ను అధికారుల దృష్టి కి తీసుకెళ్లి సానుకూలంగా పరిష్కరిస్తానని సింహాద్రి నాయక్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు.బంజారా సంఘం యూనివర్సిటీ కన్వీనర్‌గా ఎంపిక చేసిన యూనివర్సిటీ రాష్ట్ర నాయకులకు ప్రత్యేక ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## అమ్మ పాలే బిడ్డకు అమృతం ఐసిడిఎస్ సూపర్ వైజర్ లలితమ్మ



**కామేపల్లి, ఆగస్టు 1 ప్రభాతవార్త:**

అమ్మ పాలే బిడ్డకు అమృతం అని ఐసిడిఎస్ సూపర్వైజర్ వి.లలితమ్మ అన్నారు.కామేపల్లి మండలం కొత్త లింగాల2 అంగన్వాడీ కేంద్రంలో ప్రపంచ తల్లిపా ల వారోత్సవాలను పురస్కరించుకొని ఐ సి డి ఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం అవగాహన కార్య క్రమం నిర్వహించారు.తల్లిపాల ప్రాధాన్యతను చాటుతూ ర్యాలీ గ్రామ పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా లలితమ్మ మాట్లాడుతూ పోత పాలు వద్దు.. అమ్మ పాలు ముద్దు అన్నారు.అనంతరం పిల్లల బరువు,ఎ త్తులను తూచి తల్లులకు పిల్లల పోషణ స్థితిని వివరించారు.7 నుండి 9 నెలల గర్భిణీలకు, బాలింతలకు, 7 నెలల నుండి 24 నెలల పిల్లల తల్లులకు ఆహార పద్ధతులపై అవగాహన కల్పించారు.ముర్రుపాలు కేవలం ఆరు నెలల వరకు తల్లిపాలు 7వ,నెల నుండి తల్లిపాలతో పాటుగా అనుబంధ పోషకాహారం ఇవ్వాలని కోరారు.తల్లుల గృహాలను కూడా సందర్శించి ఈ మేరకు అవగాహన కల్పించారు.ఈ కార్య క్రమంలో అంగన్వాడీ టీచర్ మంగ,త ల్లులు,గర్భిణీలు వైద్య సిబ్బం ది,ఆశా కార్యకర్తలు తదితరు లు పాల్గొన్నారు.

## సిపిఎం పోరాట ఫలితంగానే ప్రధాన రోడ్డు విస్తరణ పనులు ప్రారంభం



**కొత్తగూడెం టౌన్ ఆగస్టు 1 ప్రభాతవార్త:**

పట్టణంలో ఉన్న ప్రధాన రహదారి సెవెన్ హిల్స్ నుండి సింగరేణి ఆసుపత్రి వరకు ఉన్న పెండింగ్ లో ఉన్న రోడ్డు విస్తరణ పనులు ప్రారంభం చేయాలని సిపిఎం ఆధ్వర్యంలో ప్రజలతో సంతకాల సేకరణ, బస్టీల్లో ధర్నా నిర్వహించడం, చివరికి మున్సిపల్ కార్యాలయం వద్ద భారీ ధర్నా నిర్వహించడం జరిగిందన్నారు. ఫలితంగా రోడ్డు విస్తరణ పనులు సంబంధిత అధికారులు వేగవంతం చేశారని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు రమేష్ తెలిపారు.. రోడ్డు విస్తరణ పనులు ప్రారంభం కాకపోవడం వల ప్రజలు అనేక సమస్యలు పడ్డారని భూక్య రమేష్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల్ని రోడ్డు విస్తరణ పనులు ప్రారంభం చేసిన సంబంధిత అధికారులకు అభినందనలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం సీనియర్ నాయకులు ఎన్ఎస్ రాజు ,శాఖ కార్యదర్శి గుగులోత్ సక్రాం, గిరి, విజయమోహన్, అల్తాఫ్ తదితరులు పాల్గొన్నారు.




**కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు**

## తల్లిపాల వారోత్సవాలు

**తల్లాడ, ఆగస్టు 01, ప్రభాతవార్త :**



మండల పరిధిలోని బాలపేట అంగన్‌వాడీ సెంటర్ ఎస్సీ కాలనీలో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసిడిపిఓ మాట్లాడుతూ నవ్యశ్రీ తల్లిపాల ప్రాముఖ్యత గురించి తల్లిపాలలో ఉండే పోష్టిక విలువల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ కె. సత్యవతి, అంగన్‌వాడీ టీచర్స్ రుక్మిణి, వరలక్ష్మి, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

## కుర్నవల్లి సొసైటీకి ఏమైంది..?

### - కుర్నవల్లి సొసైటీ పర్సన్ ఇంఛార్జిగా శ్రీనివాస కుమార్



**తల్లాడ, ఆగస్టు 01, ప్రభాతవార్త :**

మండల పరిధిలోని కుర్నవల్లి సొసైటీ పర్సన్ ఇంఛార్జిగా జి. శ్రీనివాస కుమార్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఇటీవల కుర్నవల్లి సొసైటీపై తీవ్ర అవినీతి ఆరోపణలు రావడంతో 20 రోజుల క్రితం కోటి ఆరు లక్షల రూపాయలు అవినీతి జరిగిందని ఆరోపిస్తూ డిసిఓ సొసైటీ సీఈఓ ఒగ్గ నరసింహారెడ్డిని సస్పెండ్‌చేస్తూ పాలకవర్గంపై చర్యలు తీసుకోవాలని కమీషనర్‌కు లేఖ వ్రాయడంతో శుక్రవారం సొసైటీ పర్సన్ ఇంఛార్జిగా జి. శ్రీనివాస కుమార్ గా నియమించాలని డిసిఓకు ఆదేశాలు జారీచేయడంతో శ్రీనివాస్‌కుమార్‌ను డిపిఓ పర్సన్ ఇంఛార్జిగా నియమించగా బాధ్యతలు స్వీకరించారు. రెండు రోజుల్లో పాలకవర్గాన్ని రద్దు చేస్తూ గ్రామసభ నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిసింది. ఈ సందర్భంగా శ్రీనివాస కుమార్‌ను కాంగ్రెస్ నాయకులు అన్నెం కోటిరెడ్డి, అన్నెం వెంకటేశ్వరరెడ్డి కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఏది ఏమైనా నాలుగు నెలలనుండి కుర్నవల్లి సొసైటీ వివాదాలకు కేంద్ర బిందువు కావడంతో పాలకవర్గానికి గడువు ఉన్నా అవినీతి ఆరోపణలతో కమిటీ రద్దయ్యే పరిస్థితి ఏర్పడింది.

## కామేపల్లి ఏపిఎంగా మాదాసు వెంకట రామారావు



**కామేపల్లి, ఆగస్టు 1 ప్రభాతవార్త:**

కామేపల్లి ఏపీఎం గా మాదాసు వెంకట రామారావు శుక్రవారం స్థానిక కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు.బదిలీలలో భాగంగా ఏన్కూరు లో పనిచేస్తున్న వెంకట రామారావును కామేపల్లికి నియమించడంతో బాధ్యతలు స్వీకరించారు. ఆయన గతంలో కల్లూరు,చింతకాని,ఏన్కూర్ లో ఏపీఎం గా పనిచేసి స్వయం సహాయక సంఘం మహిళలకు సేవలు అందించారు.కామేపల్లి మం డలంలో సంఘాల బలోపేతానికి అన్ని అభివృద్ధి ప్రభుత్వ సంక్షేమ కార్యాక్రమాల అమలుకు కృషి చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలి పారు. నూతన ఏపీఎంను సీసీలు కటికోల వీరభద్రం, ఇనవనూరి ప్రసాద్, పెరుగు మల్లయ్య, పి.శ్రీను, సరోజినీ, కౌసల్య, వంశీ, ఎమ్మెస్ అధ్యక్షురాలు పుష్పగుచ్ఛం అందించి శుభా కాంక్షలు తెలిపారు.శాలువా కప్పి సత్కరించారు.

# పిల్లలకు మధ్యాహ్నభోజన ప్లేట్ల పంపిణీ



కల్లూరు, ఆగష్టు 01, ప్రభాతవార్త:

కల్లూరు మండలం పోచవరం గ్రామంలో సేవా కార్యక్రమం నిర్వహించారు. పోచారం గ్రామానికి చెందిన కంచి పోగు తిరుపతమ్మ ఇటీవల మరణించగా వారి జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు పోచవరం గ్రామంలో ఎంపీపీ ఎస్ స్కూల్లో చదువుతున్న పిల్లలకు మధ్యాహ్నభోజన ప్లేట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కల్లూరు మండలం మాజీ జడ్పిటిసి కట్ల అజయ్ కుమార్ , రాఘవరావు , తిరుపతమ్మ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# సత్తుపల్లి జెవిఆర్ఓసిలో బాయి బాట పట్టిన రజాక్



## - కార్మిక సమస్యలపై మేనేజర్‌తో చర్చించిన రజాక్

సత్తుపల్లి ఆగస్టు 1 ప్రభాతవార్త :

కొత్తగూడెం ఏరియా సత్తుపల్లి జె.వి.ఆర్ ఓపెన్ కాస్ట్ లో ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ ఆదేశాల మేరకు కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ శుక్రవారం బాయి బాట కార్యక్రమం నిర్వహించారు.జేవిఆర్ ఓపెన్ కాస్ట్ పిట్ సెక్రటరీ రామారావు ఆధ్వర్యంలో రజాక్ బాయి బాటనిర్వహించిజేవియర్ఓపెన్ కాస్ట్ ఉద్యోగులసమస్యల గురించి తెలుసుకొని , వాటి గురుంచి ప్రాజెక్టు మేనేజర్ బి రాజేశ్వరరావు ని కలిసిసమస్యల గురించి చర్చించినారు. తక్కువగా ఉన్న వివిధ డిపార్ట్మెంట్ ల మ్యాన్ పవర్ గురించి మేనేజర్ తో చర్చించినారు..హెమ్ స్పేర్ పార్ట్స్ తెప్పించి రిపేర్ చేయించాలని అలానే కొత్త హెమ్ మిషనరీ వచ్చేలా చూడాలని కోరినారు. ఉద్యోగస్తులు అందరికీ 75 ప్లేడే ఇవ్వాలని, స్థానిక పీవీఎన్ఆర్ సెంటెనరీ కాలనీ లో ఇంకామెరుగుపరచవలసిన మోలిక సదుపాయాల గురించి వివిధ సమస్యల గురించి రజాక్ మేనేజర్ తోచర్చించారు. మైనింగ్ స్టాప్ సమస్యలగురించి, కమ్యూనిటీ హాల్ త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు..వర్షాకాలంలో ఉత్పత్తి ఏ విధంగా తీస్తున్నారు అనే దాని గురించి, తదనంతరం క్యాంటీన్లో ఉద్యోగులతో మమేకమై భోజనం చేసి వారి సమస్యలనుతెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతి కుమార్ జాయింట్ సెక్రటరీ ఎర్ర భాస్కర నాగ ప్రకాష్ , సెంట్రల్ కౌన్సిల్ మెంబర్ సమ్మయ్య మల్లారు కొమరయ్య అసిస్టెంట్ పిట్ సెక్రటరీ కోటి , సురేష్ చంద్ర శేఖర్, దావూద్ రఫీ మెయిన్ కలవల శ్రీనివాస్ , కిష్టారం పిట్ సెక్రటరీ బాలాజీ మురళి కిషన్ రావు శ్రీనివాస్ రమేష్ విజయ్ గోపి మున్వర్ ఖాన్ లింగమూర్తి నాగేశ్వర రావు ఐఎన్టీయూసీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయండి..



## - ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు రామకృష్ణ

సత్తుపల్లి ఆగస్టు 1 ప్రభాతవార్త :

సత్తుపల్లిపట్టణంలోని పాత బస్టాండ్ అడ్డా వద్ద కార్మికుల సర్వసభ్య సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సమావేశానికి ఆటో వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు కొండా రాము అధ్యక్ష వహించగా ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు నిమ్మటూరి రామకృష్ణ పాల్గొని మాట్లాడుతూ ఆటో కార్మికులకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత ప్రయాణం సౌకర్యం కల్పించడం వల్ల ఆటో కార్మికులకు జీవన ఉపాధి దెబ్బతిన్నదని తక్షణమే ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆటో కార్మికులకు సంవత్సరానికి 12,000 రూపాయలు ఇస్తామని హామీ ఇచ్చిందని తక్షణమే ఆటో కార్మికులకు ప్రభుత్వ హామీని అమలు చేయాలని కోరారు. అలాగే ఆటో కార్మికులకు పట్టణాలలో ఆటో స్టాండ్ కొరకు స్థలం కేటాయించి సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఆటో విడివిభాగాలపైన పన్ను శాతం తగ్గించి ఆటో కార్మికులు ఆదుకోవాలని, ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డుఏర్పాటు చేసి సంక్షేమ పథకాల అమలు చేయాలని ఈ సందర్భంగా రామకృష్ణకోరారు. ఈ కార్యక్రమంలో కొంగర రాజారావు. షేక్ అకీమ్. కారుమంచి పాపారావు. సురేష్. నడ్డి రాంబాబు. రమేష్. ఆదినారాయణ. అసవత్ వెంకటేశ్వరరావు. పుల్లారావు. శ్రీనివాస్. సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# తల్లిపాల ప్రాధాన్యతపై అవగాహన కల్పించాలి



## - తల్లిపాల వార్షిత్సవాల పోస్టరు ఆవిష్కరించిన జిల్లా ట్రైని కలెక్టర్ సౌరభ్ శర్మ

కొత్తగూడెం ఆగస్టు 1 ప్రభాతవార్త:

తల్లిపాల ప్రాధాన్యతపై అవగాహన కల్పించాలని జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో తల్లిపాల.. వారోత్సవాలు 2025 గోడపత్రికలను ట్రైని కలెక్టర్ సౌరభ్ శర్మ ఆవిష్కరించారు . ఈ సందర్భంగా ట్రైని కలెక్టర్ సౌరభ్ శర్మ మాట్లాడుతూ: ఈనెల 1వ తేదీ నుండి 7వ తేదీ వరకు ప్రపంచవ్యాప్తంగా తల్లిపాల వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుంది అని, ఈ సందర్భంగా జిల్లాలోని 11 ప్రాజెక్టుల పరిధిలో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో తల్లిపాల ప్రాధాన్యతపై విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు, తల్లిపాలు ఎంతో శ్రేష్టమైనవని పుట్టిన ప్రతి బిడ్డకు మొదటి గంటలోపు తప్పనిసరిగా తల్లిపాలు పట్టాలని, అలాగే బిడ్డకు మొదటి ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలే బిడ్డకు సంపూర్ణ ఆహారం అని, దీనిని ప్రతి తల్లి పాటిస్తూ విస్తృతంగా ప్రచారం నిర్వహించే విధంగా కార్యచరణ రూపొందించుకోవాలని సూచించారు. మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే వారోత్సవాలలో జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రుల సిబ్బంది, ఆశాలు, స్వయం సహాయక సంఘాలు, ఎన్జీవోలు, డి ఆర్ డి ఏ, లైన్ డిపార్ట్మెంట్లు సిబ్బంది ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలన్నారు. వారం రోజుల షెడ్యూల్ను విడుదల చేయడం జరిగింది. తల్లిపాల వారోత్సవాలలో భాగంగా ఏ రోజు ఏం చేయనున్నారు దానికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. ఆగస్టు 1న ప్రతి అంగనవాడి కేంద్రం ఆధ్వర్యంలో హెల్త్ క్యాంపెయిన్ నిర్వహించనున్నారు. ఇందులో తల్లులకు తల్లిపాల ప్రాధాన్యతను వివరిస్తారు, రెండవ తేదీన ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో తల్లిపాల ప్రాధాన్యతను తల్లులకు, కుటుంబ సభ్యులకు అవగాహన కల్పిస్తారు, నాలుగో తేదీన అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించి అంగనవాడి టీచర్స్, ఆశా వర్కర్లు బ్రెస్ట్ ఫీడింగ్ పై అవగాహన కల్పిస్తారు. ఐదో తేదీన ఇంటింటికి వెళ్లి తల్లిపాల ప్రాధాన్యతపై ప్రచారం చేస్తారు, 6న చేతులను శుభ్రం చేసుకునే అంశంపై అవగాహన కల్పిస్తారు. ఏడోవ తేదిన స్వయం సహాయక సంఘాల సభ్యులు, మెప్మా, సెర్ఫ్ సభ్యులతో సమావేశం ఏర్పాటు చేసి, బ్రెస్ట్ ఫీడింగ్ పై విస్తృత అవగాహన కల్పిస్తారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి స్వర్ణలత లెనినా, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి జయలక్ష్మి, సిడిపిఓ లక్ష్మీ ప్రసన్న, పోషణ అభియాన్ జిల్లా కోఆర్డినేటర్ పి.సంపత్, సూపర్వైజర్ రమా దేవి పోషణ అభియాన్ జిల్లా ప్రాజెక్టు అసిస్టెంట్ బి. రాము, బ్లాక్ కోఆర్డినేటర్ సోనీ తదితరులు పాల్గొన్నారు.




# ఆగస్టు 7 వరకు తల్లిపాల వారోత్సవాలు

కల్లూరు, ఆగష్టు 01, ప్రభాతవార్త:



ఆగస్టు 7వ తేదీ వరకు తల్లిపాలు వారోత్సవాలు కల్లూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో నిర్వహిస్తున్నట్లు సిడిపిఓ నిర్మల జ్యోతి తెలిపారు. ఈ సందర్భంగా కల్లూరు, తల్లాడ ,పెనుబల్లి, మండల కార్యాలయాలు సెక్టార్ పరిధిలోని గ్రామపంచాయతీ కార్యాలయాలు లో సూపర్వైజర్లు అంగన్వాడి టీచర్లకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి అంగన్వాడీ కేంద్రాలలో తల్లిపాలు వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు సిడిపిఓ తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం మూడు మండలాలలో అవగాహన కార్యక్రమాలతో పాటు ప్రణాళిక కార్యక్రమాలను నిర్వహించినట్లు పేర్కొన్నారు .ఈ సందర్భంగా మాట్లాడుతూ కాన్పు అయినమొదటి కొద్ది రోజులు తల్లిపాలు చక్కగా పసుపు రంగులో ఉంటాయని దీనిని ముర్రుపాలు లేదా కొలెస్ట్రామ్ అంటారని ఇందులో ప్రోటీన్లు మరియు రోగాలను ఎదుర్కొనే శక్తిని పెంచే గుణం ఎక్కువగా ఉంటుందని వీటికి తోడుగా విటమిన్ ఏబీలతోపాటు తగినంత ఐరన్ కూడా ఉంటుందని ముర్రుపాలు బిడ్డకు సంజీవని వంటివని ఇవి ఇవి అమృతంతో సమానమని సిడిపిఓ పేర్కొంటున్నారు. ఈ కార్యక్రమాలలో ఈ వారం రోజులు పాటు ఏ సి డి పి ఓ రత్తమ్మ ,నవ్య శ్రీ లతోపాటు పర్యవేక్షకులు పాల్గొంటున్నారు. ఈ అవగాహన కార్యక్రమాలు బాలింతలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పిస్తున్నట్లు వారు వివరించారు.

# పులిగుండాల ఎకో టూరిజం లో స్థానిక గిరిజనులకు ఉపాధి అవకాశాలు కల్పించాలి

## - తెలంగాణ గిరిజన సమాఖ్య డిమాండ్

పెనుబల్లి, ఆగష్టు 01, ప్రభాతవార్త :



పెనుబల్లి మండలం లోని పర్యాటక ప్రాంతమైన పులి గుండాల ఎకో టూరిజం ప్రాజెక్టులో స్థానిక గిరిజనులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని తెలంగాణ గిరిజన సమాఖ్య ఖమ్మం జిల్లా అధ్యక్షులు సరి యం నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ సందర్భంగా ఆయన ఒక ప్రకటనలో తెలియజేస్తూ పెనుబల్లి మండల పరిధిలో దట్టమైన గుట్టల నడుమ నీటితో సుందరంగా కనిపించే పులిగుండాల ప్రాంతం ఎకో టూరిజం పేరుతో అభివృద్ధి పరచడం సంతోషకరమని ఇదే క్రమంలో పులిగుండాల నుండి పల్లేల బావి గుట్ట వరకు ఏకో టూరిజం ప్రాజెక్టులో భాగంగా అనేక పనులను అటవీ శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్నారని,దీంట్లో సరిహద్దు గ్రామాలు పూర్తిగా గిరిజన గ్రామాలు ఉన్నాయని ఇప్పటికే ఉన్న అటవీ హక్కుల చట్టం,గిరిజన చట్టాలు అనుసరించి స్థానిక గిరిజన యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. పులిగుండాల వద్ద కాటేజీల నిర్మాణాలు జరుగుతున్నాయని వాటి నిర్వహణ, క్యాంటీన్లు నిర్వహించుకోవడానికి చిన్న దుకాణాలు ఏర్పాటు చేసుకోవడానికి, వాహనాలకు డ్రైవర్లుగా, ఇంకా ఇతర పనులకు గిరిజనులకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన కోరారు. స్థానికంగా అనేక సంవత్సరాలుగా అడవిని ఆధారపడి వన సంరక్షణ సమితి పేరుతో వి ఎస్ ఎస్ కమిటీలు ఏర్పాటు చేశారని, వాటి ఆధ్వర్యంలో జామాయిల్ ప్లాంటేషన్లు వేశారని అవి కటింగ్ కు వచ్చి అనేక సంవత్సరాలు గడుస్తున్న ఇప్పటివరకు పర్మిషన్లు ఇవ్వడం లేదని తక్షణం వీఎస్ఎస్ ప్లాంటేషన్ల కటింగ్ కు అటవీశాఖ అనుమతులు ఇవ్వాలని నాగేశ్వరరావు డిమాండ్ చేశారు.దీనిపై త్వరలో ఉన్నతాధికారులను గిరిజన సమాఖ్య ఆధ్వర్యంలో కలిసి సమస్యలను వివరిస్తామని ఆయన తెలిపారు.




## పెన్షన్ పంపిణీలో ఇబ్బందులు రావొద్దు..

- వర్షపు నీరు నిల్వలేకుండా చూసుకోవాలి..
- ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలి
- ఫీవర్ సర్వే ఏరోజుకారోజు నిర్వహించాలి
- గైగొళ్లపల్లి సందర్శనలో అడిషనల్ కలెక్టర్ డాక్టర్ శ్రీజ

**కూసుమంచి, ఆగస్టు 1 (ప్రభాతవార్త) :**

పెన్షన్ పంపిణీలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తొద్దని అడిషనల్ కలెక్టర్ (స్థానికసంస్థల) డాక్టర్ శ్రీజ అన్నారు. శుక్రవారం చేయూత పెన్షన్ పంపిణీ కార్యక్రమ నిర్వహణ పర్యవేక్షించడంకోసం కూసుమంచి మండలంలోని గైగొళ్లపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ముందుగా గ్రామంలో అమలువుతున్న డ్రైడే కార్యక్రమం తీరుతెన్నులు పరిశీలించారు. వర్షపునీరు ఎక్కడా నిల్వఉండకుండా చూడాలని సూచించారు. పంచాయతీ అధికారులు, వైద్యారోగ్య సిబ్బందితో సమన్వయం చేసుకుని ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలన్నారు. సీజనల్ జ్వరాలు ప్రబలే అవకాశం ఉన్నందున మురుగునీరు నిల్వలేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన మెడికల్



క్యాంపును ఆమె సందర్శించి గ్రామంలో పారిశుధ్యం పకడ్బందీగా అమలు చేయాలని గ్రామకార్యదర్శి చంటికి సూచించారు. పారిశుధ్యం విషయంలో ఎక్కడ చిన్నలోటుపాట్లు ఉన్నా పరిస్థితి సీరియస్ గా ఉంటుందని సున్నితంగా హెచ్చరించారు. పెన్షన్ పంపిణీలో ఏమైనా టెక్నికల్ సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. పెన్షన్ పంపిణీ లో ప్రస్తుత పోస్టల్ విధానం ద్వారా కాకుండా నేరుగా లబ్ధిదారుని బ్యాంకు ఖాతాలో జమ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా అక్కడ ఉన్న పెన్షన్ లబ్ధిదారులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామచంద్రరావు, గైగొళ్లపల్లి, లాల్సింగ్ తండా, చంద్యా తండా పంచాయతీ కార్యదర్శులు, పోస్టల్ అధికారులు పాల్గొన్నారు.

## వర్షపు నీరు నిల్వలేకుండా చూసుకోవాలి..

- పాలేరులో శానిటేషన్ కార్యక్రమాలు
- పరిశీలించిన అడిషనల్ కలెక్టర్ డాక్టర్ శ్రీజ

**కూసుమంచి, ఆగస్టు 1 (ప్రభాతవార్త) :**





వర్షపునీరు నిల్వ లేకుండా చూసుకుని, అంటువ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఖమ్మం జిల్లా స్థానికసంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ అన్నారు. శుక్రవారం కూసుమంచి మండలంలోని పాలేరు పంచాయతీలో అమలవుతున్న శానిటేషన్ కార్యక్రమాలను ఆమె ప్రత్యక్షంగా పరిశీలించారు. గ్రామంలో ఎక్కడా మురుగు నిల్వ, వర్షపు నీరు నిల్వలేకుండా చూసుకోవాలని పంచాయతీ కార్యదర్శి హరీష్ కు సూచించారు. పంచాయతీ కార్యదర్శులపై ప్రత్యేక నిఘా ఉంచి, మండలవ్యాప్తంగా శానిటేషన్, ఫ్రైడే డ్రైడే అమలయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో రాంచందర్ రావును ఆదేశించారు. వర్షాకాలం కావున సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ఎప్పటికప్పుడు మురుగు నిల్వలు లేకుండా చూసుకోవాలని, బ్లీచింగ్, ఫాగింగ్, మురికికాల్వలలో కీమోఫాస్ పిచికారీ చేయించాలన్నారు. వైద్యారోగ్య సిబ్బందితో సమన్వయం చేసుకుని ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలన్నారు. ఆరోగ్య శాఖ అధికారులతో, ఆశాలతో ఎప్పటికప్పుడు ఫీవర్ సర్వే నిర్వహించాలని కోరారు. ఎక్కడ చిన్నలోపం జరిగినా సంబంధిత అధికారులపై తక్షణ చర్యలు ఉంటాయని అన్నారు. పంచాయతీ సిబ్బంది శానిటేషన్ విషయంలో రాజీ పడొద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామచంద్ర రావు, మండల వైద్యాధికారి సాయికుమార్, పాలేరు, పంచాయతీ కార్యదర్శి హరీష్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య రాజకీయ చైతన్య సదస్సును జయప్రదం చేయండి

- పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు రేగూరి హనుమంతరావు వెల్లడి

**నేలకొండపల్లి, ఆగస్టు 1 ప్రభాతవార్త :**



ఈనెల 3వ తేదీ ఉదయం 10 గంటలకు నేలకొండపల్లి లోని శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి కళ్యాణ మండపము నందు జరుగనున్న పాలేరు నియోజకవర్గ స్థాయి ఆర్యవైశ్య రాజకీయ చైతన్య సదస్సును జయప్రదం చేయాలని నేలకొండపల్లి పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు రేగూరి హనుమంతరావు వెల్లడించారు. శుక్రవారం నేలకొండపల్లి నందు స్థానిక విలేకరులతో రేగూరి హనుమంతరావు మాట్లాడుతూ ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు పసుమర్తి చందర్రావు, జిల్లా ఆర్యవైశ్య మహాసభ రాజకీయ విభాగం చైర్మన్, మధిర మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రంగా హనుమంతరావు, అతిథులుగా ఆర్యవైశ్య మహాసభ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, జిల్లా ఆర్యవైశ్య మహాసభ మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ రేగూరి వాసవి, సంఘం జిల్లా ఉపాధ్యక్షులు యర్ర నాగేశ్వరరావు, జిల్లా ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శులు వనమా కిరణ్ కుమార్ , గోళ్ల రాధాకృష్ణమూర్తి, జిల్లా ముఖ్య సమన్వయకర్త చారుగుండ్ల వెంకట లక్ష్మీనరసింహారావు, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ పాల్వాయి వెంకటేశ్వర్ రావు, నేలకొండపల్లి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు దోసపాటి చంద్రశేఖర్ ,సంఘం జిల్లా నాయకులు గరినే వెంకటేశ్వర్లు, శ్రీవాసవి కళ్యాణ మండపం అధ్యక్షులు మాటూరి సుబ్రమణ్యం హాజరవుతున్నట్లు ఆయన చెప్పారు. త్వరలో జరుగనున్న మున్సిపాలిటీ, గ్రామ పంచాయతీ, ఎంపిటిసి, జెడ్పిటీసి, కోపరేటివ్ సొసైటీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఏ రాజకీయ పార్టీ తరపు నుంచి అయినా పోటీ చేయదలచుకున్న ఆర్యవైశ్య అభ్యర్థులకు మద్దతు తెలియజేయుటకు ఈ సదస్సు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ సదస్సుకు ఆర్యవైశ్య సంఘం నాయకులు, ఆర్యవైశ్య సోదర, సోదరీమణులు, ఆర్యవైశ్య జర్నలిస్టులు తప్పని సరిగా హాజరై తగు సలహాలు, సూచనలు ఇవ్వవలసిందిగా ఆయన కోరారు.

## దండి సురేష్‌కు మహిళల సన్మానం

**ఏదులాపురం మున్సిపాలిటీ, ప్రభాతవార్త :**

సిపిఐ జిల్లా కార్యదర్శిగా నూతన బాధ్యతలు స్వీకరించిన దండి సురేష్‌ను వరంగల్ క్రాస్ రోడ్ లోని అయోధ్య నగర్ 4వ వీధి, వెంకట సాయి సుధా నగర్ 5వ వీధి మహిళలు తమ కాలనీలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బొకేలను అందజేసి శాలువాతో సత్కరించి మెమొంటోలను అందజేశారు. అనంతరం దండి సురేష్ మాట్లాడుతూ... మహిళలు ఇంత పెద్ద ఎత్తున హాజరై తనపై చూపిన అభిమానానికి ధన్యుడినన్నారు. మున్ముందు కూడా మహిళా మణుల సహాయ సహకారాలు సిపిఐ పార్టీకి ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సమితి సభ్యుడు దండి రంగారావు, ప్రముఖ



లాయర్ కత్తి శివకుమారి, మహిళలు జ్వాలా, రచన, రత్న ,జయశ్రీ ,రజిని, రాధిక, ఉపేంద్ర లక్షి ్మ, జూసెట్టి ఉమా, పిన్ని నాగమణి ,ఆకుల జానకి ,విద్యావతి, నాగలక్షి ్మ, స్వప్న, శిరీష రోజా ప్రశాంతి రామా విజయ, జానకి ,ఐరప్పన్ ,ఉమా, పిన్ని ,పద్మ, ఆకుల ప్రశాంతి తదితరులు

## విద్యార్థులకు టై, బెల్టులు అందజేత

**కూసుమంచి, ఆగస్టు 1 (ప్రభాతవార్త) :**

పాఠశాలలో విద్యార్థుల సంక్షేమం కోసం గ్రామస్తులు, దాతలు ముందుకు రావాలని ఎంఈవో రాయల వీరస్వామి అన్నారు. శుక్రవారం మండలంలోని లోక్యాతండా గ్రామం ప్రాథమిక పాఠశాలలో వడ్త్యా శోభన్ నాయక్ ఆర్థిక సాయంతో విద్యార్థులకు టై, బెల్ట్, గుర్తింపుకార్డులు, పాఠశాల సిబ్బందికి గుర్తిపుకార్డులు అందించారు. ఈ సందర్భంగా ఎంఈవో రాయల వీరస్వామి మాట్లాడుతూ విద్యార్థుల బంగారు భవిష్యత్తు పాఠశాలలో రూపుదిద్దుకుంటుందని, అందుకు సరిపడ వసతులు, సౌకర్యాలు ప్రభుత్వం కల్పించేదానితో పాటు, గ్రామస్తులు, పూర్వవిద్యార్థులు చేసే సహాయ సహకారాలు ఉపయోగపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ ఎం శ్రీనివాసరావు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## తిరుమలాయపాలెం నూతన ఏపీఎంగా కలకోటి సంపత్

**తిరుమలాయపాలెం, ఆగస్టు01(ప్రభాతవార్త):**

తిరుమలాయపాలెం మండల నూతన ఏపిఎంగా కలకోటి సంపత్ కుమార్ మహిళ సమాఖ్య కార్యాలయంలో శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు.ఇక్కడ విధులు నిర్వహించిన ఏపిఎం కొట్టే వెంకటేశ్వర్లు బదిలీల్లో భాగంగా బోనకల్ మండలానికి వెళ్లగా ఆయన స్థానంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలంలో విధులు నిర్వహిస్తున్న ఈయన ఇక్కడికి వచ్చారు.సుమారుగా ఐదు నెలలు ఏపీఎంగా విధులు నిర్వహించిన కొట్టే వెంకటేశ్వర్లు మహిళ సంఘాలను నిర్మాణాత్మకంగా బలోపేతం చేస్తూ వారి ఆర్థికాభివృద్ధికి తోడ్పడ్డారు.రైతులకి



మేలు జరిగేలా ధాన్యం కొనుగోలు కేంద్రాలను పారదర్శకంగా నిర్వహించారు. నూతన ఏపీఎం సంపత్ కుమార్ కి కార్యాలయం సిసిలు బండ్ల నాగేశ్వరావు, రవి, గద్దల బీష్మ, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టిఐ చట్టాన్ని కట్టుదిట్టంగా అమలు చేయాలి

**సమాజంలోని ప్రతి వ్యక్తికి సమాచారం తెలుసుకునే హక్కు ఉంది**

**ప్రజా సమాచార అధికారి ఆర్టిఐపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలి**

**సమాచార హక్కు చట్టం కమీషనర్ పీ.వీ.శ్రీనివాసరావు**

**కలెక్టరేట్ లో సమాచార హక్కు చట్టంపై అవగాహన**



**ఖమ్మం, ఆగస్టు 01, ప్రభాతవార్త:**
ఆర్టిఐ చట్టాన్ని కట్టుదిట్టంగా అమలు చేయాలని, సమాజంలోని ప్రతి వ్యక్తికి సమాచారం తెలుసుకునే హక్కు ఉందని సమాచార హక్కు చట్టం కమీషనర్ పీ.వీ. శ్రీనివాసరావు అన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో శుక్రవారం సమాచార హక్కు చట్టంపై పౌర సమాచార అధికారులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో సమాచార హక్కు చట్టం కమీషనర్ లు పీ.వీ. శ్రీనివాసరావు, భూపాల్, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్ దత్, అదనపు కలెక్టర్ తో కలిసి సమావేశం నిర్వహించారు. సమాచార హక్కు చట్టం కమీషనర్ పి.వి. శ్రీనివాస్ రావు మాట్లాడుతూ రెండు సంవత్సరాలకు పైగా ఆర్టిఐ కమీషన్ లేని కారణంగా 15 వేలకు పైగా కేసులు పెండింగ్ పడ్డాయని అన్నారు. ప్రస్తుతం పెండింగ్ కేసులు త్వరితగతిన పూర్తి చేయాలనే లక్ష్యంతో ఆర్టిఐ కమీషన్ చర్యలు తీసుకుంటుందని అన్నారు. ఆర్టిఐ చట్టం అమలులో నిరక్ష్యం వహిస్తే అనవసరపు అనుమానాలకు తావు ఉంటుందని అన్నారు. ఆర్టిఐ దరఖాస్తులను సకాలంలో డిస్పోజ్ చేయడం ద్వారా ప్రజలలో ఉన్న అనుమానాలు తీరి పోతాయని అన్నారు. ప్రపంచంలో భారత దేశం సమాచార హక్కు చట్టం అమలులో 8వ స్థానంలో ఉందని అన్నారు. మన దగ్గర ఉన్న సమాచారాన్ని నిబంధనల ప్రకారం అందించాలని అన్నారు. మన అధికారులు అనవసరంగా భయాందోళనలకు గురై సమాచారాన్ని దాచి పెట్టాల్సిన అవసరం లేదని అన్నారు. ఆర్టిఐ చట్టం అమలులో ప్రపంచంలో భారతదేశం మొదటి స్థానానికి చేరుకోవాలని మన దేశంలో తెలంగాణ రాష్ట్రం ప్రథమంగా సమాచార హక్కు చట్టం అమలు చేసే దిశగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. జిల్లాలో ఆర్టిఐ చట్టాన్ని అధికారులు కట్టుదిట్టంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ నేడు సమాచార హక్కు చట్టం కమీషనర్ లు ఖమ్మం జిల్లాలో పర్యటించి పెండింగ్ ఆర్టిఐ దరఖాస్తులపై సమీక్షించి, చట్టంపై అవగాహన కల్పించారని కలెక్టర్ తెలిపారు. ఆర్టిఐచట్టంపై అధికారులందరికి సమగ్రమైన అవగాహన కల్పించి పటిష్టంగా అమలు జరగాలని ఆర్టిఐ కమీషన్ లక్ష్యంగా పెట్టుకుందని కలెక్టర్ తెలిపారు. ప్రతి అధికారి తన హక్కులు, బాధ్యతలు చట్ట పరంగా పాటించాల్సిన మార్గదర్శకాలను తెలుసుకొని సమాచార హక్కు చట్టం పకడ్బందీగా అమలు చేయాలని కలెక్టర్ సూచించారు. ఆర్టిఐ చట్టాన్ని నిజమైన స్ఫూర్తితో పూర్తి స్థాయిలో అమలు చేయాలని అన్నారు. ఆర్టిఐ కమీషనర్లు అందించిన సూచనలు, సలహాలను ఖమ్మం జిల్లాలోని ప్రజా సమాచార అధికారులు తూచా తప్పకుండా పాటించాలని, చిన్న చిన్న కారణాల వల్ల సమాచారం ఇవ్వని కేసులను త్వరగా డిస్పోజ్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. సమాచార హక్కు చట్టం పకడ్బందీగా అమలు చేయడం ద్వారా పాలనలో పారదర్శకత ఉంటుందని కలెక్టర్ తెలిపారు. సమాచార హక్కు చట్టం కమీషనర్ భూపాల్ మాట్లాడుతూ. ఆర్టిఐ చట్టం ప్రజల్లోకి తీసుకుని వెళ్ళేందుకు ప్రభుత్వ అధికారులు, సిబ్బంది పని చేయాలని అన్నారు. సమాజంలోని ప్రతి వ్యక్తికి సమాచారం అడిగే హక్కు కల్పించిన వజ్రాయుధం ఆర్టిఐ చట్టం అని అన్నారు. ప్రతి ప్రజా సమాచార అధికారి ఆర్.టి.ఐ. చట్టంపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని అన్నారు. 2005లో భారత ప్రభుత్వం సమాచార హక్కు చట్టం మన దేశంలో తీసుకొని వచ్చిందని అన్నారు. ప్రజా సమాచార అధికారి తప్పుడు సమాచారం అందించినా, ఆలస్యం చేసినా ఆర్టిఐ చట్టం ప్రకారం ఆర్టిఐ కమీషన్ వారిపై చర్యలు తీసుకోవచ్చని ఆయన తెలిపారు. ఆర్టిఐ చట్టం నిబంధనలు తెలుసుకొని ప్రతి అధికారి పాటించాలని అన్నారు. అనంతరం ప్రజా సమాచార అధికారులకు ఆర్టిఐ చట్టం అమలులో ఉన్న సందేహాలను అడిగి నివృత్తి చేసారు. అనంతరం ఆర్టిఐ కమిషనర్లు వివిధ శాఖలలో ఉన్న పెండింగ్ కేసులపై శాఖ అధికారుల నుండి అప్పీలను స్వీకరించారు. ఈ సమావేశంలో ఖమ్మం మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, డి.ఎఫ్.ఓ. సిద్ధార్థ్ విక్రమ్ సింగ్, డిఆర్ఓ పద్మశ్రీ, జిల్లా అధికారులు, పౌర సమాచార అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మంలో రెండు హాస్పిటల్స్ మూసివేత

**నిర్లక్ష్యపు వైద్యం చేసినందుకు బ్రీత్ హాస్పటల్ మూసివేత**

**నకిలీ బిల్లులు సృష్టించిన మార్వెల్ హాస్పటల్ మూసివేత**







**ఖమ్మం ఆగస్టు 1, ప్రభాతవార్త**
ఖమ్మంలో రెండు ప్రైవేటు హాస్పిటల్స్ ను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ఆకస్మిక తనిఖీలు చేసి నిబంధనలు అతిక్రమించిన హాస్పిటల్స్ ను మూసి వేశారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలతో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. బి. కళావతి బాయి ఆధ్వర్యంలో ప్రోగ్రాం అధికారి డా. చందు నాయక్ సిబ్బంది కలిసి శుక్రవారం ఖమ్మంలోని పలు హాస్పటల్ పై ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు . ఖమ్మం నగరంలోని మయూరి సెంటర్ లో ఉన్న ఖీబ్రీత్ హాస్పటల్ ఖీ లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి హాస్పటల్ క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ ఆక్ట్ ప్రకారం ఆసుపత్రిని మూసివేశారు. ఈనెల23 న కే.శ్రీదేవి, 34 సంవత్సరాల వయసు కలిగిన తల్లాడ వాస్తవ్యురాలు, ఖమ్మం మయూరి సెంటర్ లోని ఖీబ్రీత్ హాస్పటల్ఖీలో అస్వస్థతతో చేరగా అక్కడి డాక్టర్, సిబ్బంది నిరక్ష్యం వల్ల ప్రాణాలు కోల్పోయిన సంధర్భంగా జిల్లా కలెక్టర్ వైద్య ఆరోగ్య శాఖాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి తీవ్రంగా మందలించారు. ఈ సందర్బంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి బి. కళావతి బాయి సిబ్బంది ఆసుపత్రిలోని డాక్టర్, సిబ్బంది సేవల తీరులో నిరక్ష్యాన్ని క్షుణ్ణంగా పరిశీలించి ఆసుపత్రిని మూసి వేసినట్లు డి ఎం అండ్ హెచ్ ఓ. కార్యాలయ అధికారులు తెలిపారు. హాస్పటల్లో వున్న పేషంట్లను జాగ్రత్తగా ప్రభుత్వ ప్రధానాసుపత్రికి తరలించారు. నిరక్ష్య వైద్యం చేయటం వల్ల ఒక ప్రాణం కోల్పోయిందని దీనికి గాను ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు బ్రీత్ హాస్పిటల్ ను తీసేశారు. నకిలీ బిల్లులు సృష్టించిన మార్వెల్ హాస్పటల్ మూసివేత ఖమ్మం వైరా రోడ్ లోని మార్వెల్స్ హాస్పిటల్లో గతంలో సుమారుగా 168 మంది పేషంట్లకు చికిత్స అందించినట్లుగా నకిలీ బిల్లులను సృష్టించి ముఖ్యమంత్రి సహాయనిధికి వైద్య ఖర్చుల నిమిత్తం సమర్పించారు. ఈ విషయంలో జిల్లా కలెక్టర్ ఆదేశాలతో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. బి. కళావతి బాయి ఆధ్వర్యంలో ప్రోగ్రాం అధికారి డా. చందు నాయక్ సిబ్బంది మార్వేల్ హాస్పటల్ లో పూర్తిస్థాయి తనిఖీలు నిర్వహించి తప్పుడు నకిలీ వైద్య బిల్లులు సమర్పించినట్లుగా తేలడంతో ఆసుపత్రిని మూసివేశారు. అక్కడ వున్న పేషంట్లను ప్రభుత్వ ప్రధానాసుపత్రికి తరలించారు. ఇందుకుగాను సమీప పోలీస్ స్టేషన్ లో మార్వేల్ డాక్టర్ పై కేసును నమోదు చేశామని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. బి. కళావతి బాయి తెలిపారు.



# లే ఔట్ అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

**లేఔట్ లో 10 మీటర్ల ఓవర్ బ్రిడ్జి నిర్మాణం పనుల డిజైన్ మ్యాప్ ఫైనల్ చేయాలి**

**మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణం, భూసేకరణ అంశాలపై సమీక్షించిన జిల్లా కలెక్టర్**

**ఖమ్మం బ్యూరో ఆగస్టు 01, ప్రభాతవార్త**



ఖమ్మం మున్నేరు అభివృద్ధి పనులతో పాటు అవసరమైన భూ సేకరణ త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. కలెక్టరేట్ క్యాంప్ కార్యాలయంలో మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణం పురోగతి అభివృద్ధి పనులు, భూ సేకరణ, భూ నిర్వాసితులకు ఇచ్చే లే ఔట్ పనులపై శుక్రవారం అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులకు సవసరమైన భూ సేకరణలో భూ నిర్వాసితులకు స్థలాలు ఇవ్వనున్న లే ఔట్ పనుల పురోగతిని, ప్రధాన రహదారి, 10 మీటర్ల ఓవర్ బ్రిడ్జి నిర్మాణ నమునా తదితర అంశాలను అధికారులు వివరించారు. మున్నేరు నది రిటైనింగ్ వాల్ వర్కింగ్ మ్యాప్ ను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ. మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణానికి ఖమ్మం రూరల్, అర్బన్ మండలాల్లో రైతులు అంగీకరించిన స్థలం, ప్రభుత్వ పట్టా భూముల్లో పనులు వేగవంతం చేయాలని అన్నారు. రైతుల పొలాలకు ప్రత్యామ్నాయంగా ప్లాట్ లను కేటాయిస్తున్నామని అన్నారు. రైతులకు అందించే లేఔట్ ప్లాట్ లలో అంతర్గత రోడ్లు, స్ట్రీట్ లైట్ , విద్యుత్ సరఫరా పనులు వేగవంతం చేయాలని అన్నారు. రైతులకు లేఔట్ లో జరిగే అభివృద్ధి పనులు చూపించి రిటైనింగ్ వాల్ నిర్మాణానికి భూములు స్వచ్ఛందంగా అప్పగించేలా కృషి చేయాలని అన్నారు. లేఔట్ లో 10 మీటర్ల బ్రిడ్జి నిర్మాణం పనులకు డిజైన్ ఫైనల్ చేయాలని అన్నారు. హైదరాబాద్ లోని ప్రైవేట్ లేఔట్ తరహాలో మన లేఔట్ అభివృద్ధి చేయాలని, ఈ పనులు ఎప్పుడు పూర్తి అవుతాయో స్పష్టమైన గడువు నిర్దేశించాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, నీటి పారుదల శాఖ డిప్యూటీ ఇఇ. రమేష్ రెడ్డి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.